ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 165 పేజీలు: 12 వెల: 8.00

రూ. 29వేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని

జమ్ము కాశ్మీర్‌లో మాజీ సిఎంల గృహ నిర్బంధం

5లో

## 2060 నాటికి ఆర్థిక శక్తిలో భారత్ నం.1

### 31 నాటికి రెండోస్థానంలోకి: ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ దేబబ్రత




**న్యూఢిల్లీ,జులై 13:** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా భారత్ 2031నాటికి మారుతున్నదని, 2060 నాటికి ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని ఆర్బీఐ డిప్యూటి గవర్నర్ దేబబ్రత పాత్ర పేర్కొన్నారు. ముస్సోరిలోని లాల్‌బహదూర్ నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో జరిగిన సదస్సులో ఆయన పాల్గొనిప్రసంగించారు. వచ్చే దశాబ్దకాలం నాటికి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కానున్నదనడం కాదని, 2031 నాటికే భారత్ ఆర్థికవ్యవస్థ మరింతగా పెరుగుతుందని అన్నారు. 2060 నాటికి భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగలదేశంగా వృద్ధిలోకి వస్తుందని పాత్రా అన్నారు. ఇప్పటికే దేశం 3.6 లక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారిందని ఆయన చెపుతూ అంటే భారత కరెన్సీలో 295.4 లక్షలకోట్ల ఎకానమితో ఉందన్నారు. అలాగే తలసరి ఆదాయం కూడా 2,076,030గా పెరిగిందని, డాలర్లలో పోలిస్తే 2500 డాలర్లుగా ఉందన్నారు. వచ్చే పదేళ్లలోనే భారత్ వృద్ధిరేటు 9.6శాతంగా నమోదుకాగలదని అంచనావేసారు.

భారత్ కొనుగోలు సామర్థ్యం ఒపెక్ అంచనాల ప్రకారం చూస్తే అమెరికానుసైతం 2048 నాటికి అధిగమిస్తుందని పాత్రా అన్నారు. ఆర్బీఐ ద్రవ్యోల్బణంకూడా 4.1శాతంగానే నమోదవుతుందని అంచనావేసిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 4.5శాతం ఉన్న ద్రవ్యోల్బణం 2025-26 నాటికి 4.1శాతానికి తగ్గుతుందని దీనివల్ల అధిక వృద్ధికి ఆస్కారం కలుగుతుందని డిప్యూటిగవర్నర్ పేర్కొన్నారు.

అలాగే బ్యాంకింగ్ వ్యవస్థలోని స్థూల నిరర్థక ఆస్తులు కూడా తగ్గాయన్నారు. మొత్తం ఆస్తుల్లో ఈ ఏడాది 2024 నాటికి 2.8శాతంగా ఉన్నాయనినికర ఎన్‌పిఎలు కూడా మొత్తం ఆస్తుల్లో కేవలం 0.6శాతం మాత్రమేనని అన్నారు. ఆర్బీఐ నిబంధనలకు అనుగుణంగానే దేశంలో ద్రవ్యనిల్వలున్నాయని ఆర్బీఐ డిప్యూటి గవర్నర్ దేబబ్రత పాత్ర వెల్లడించారు.

# సంపద సృష్టితోనే సంక్షేమం



శనివారం మంగళగిరి హారేకృష్ణ గోకుల క్షేత్రంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

## పేదరికంలేని సమాజం నా జీవిత లక్ష్యం

### ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థలుంటేనే ప్రజలకు స్వాంతన

### 'అక్షయపాత్ర'ద్వారా రాష్ట్రంలో మళ్లీ అన్నా క్యాంటిన్లు

### హారేకృష్ణ గోకుల క్షేత్రంలో సిఎం చంద్రబాబు

**మంగళగిరి,జూలై 13,ప్రభాతవార్త:** ధర్మాన్ని కాపాడటానికి విశ్వాసాన్ని కలిగించే ధార్మిక సంస్థలు ఉండటం అందరి అదృష్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు.ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపించేది కేవలం నమ్మకమేనని,మనకు తెలియని ఏకైక శక్తి దేవుడేనని అన్నారు.తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హారేకృష్ణ గోకుల క్షేత్రంలో శ్రీవేంకటేశ్వరసా ్వమి దేవాలయం అనంత శేషస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడుతూ... "ఏ కార్యక్రమాన్నైనా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హారేకృష్ణ మూవ్‌మెంట్ మనకు కలిగిస్తుంది. హారేకృష్ణ గోకుల్ కృష్ణ క్షేత్రాలు దేశంలో 20ఉన్నాయి.ప్రపంచంలో 5ఉన్నాయి,హారేకృష ్ణ మూవ్‌మెంట్‌తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలు చేస్తుంది.మధుపండిత్ దాస అనుకున్నది సాధిస్తారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడతారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటీలో చదివారు. హారేకృష్ణ మూవ్‌మెంట్‌లో ఐఐటిలో చదివిన వారు 50మంది ఉన్నారు.

ఇస్కాన్‌లోకూడా ఐఐటిలో గ్రాడ్యుయేషన్ పొందిన వారున్నారు. మన దేశ సంస్కృతి,సాంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేశారు.హారేకృష్ణ గోకుల క్షేత్రంలో వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్టాత్మక నిర్మాణం జరుగుతోంది. 216 అడుగుల

>>2

# 'తల్లికి వందనం'.. పిల్లలందరికీ

## వైఎస్సార్సీ చేసే ప్రచారాలు నమ్మొద్దు

### అసత్య ప్రచారాలపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తాం: మంత్రి నిమ్మల



**అమరావతి, జులై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** అబద్ధాలు, అసత్యాలతో అధికారంలోకి వచ్చి, రాష్ట్రాన్ని వైఎస్సార్సీ పార్టీ సర్వనాశనం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రజలు ఇచ్చిన గుణపాఠంతో బుద్ధి తెచ్చుకోకుండా అదే అబద్ధాలతో విషప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు నడ్డి విరిచినా వైఎస్సార్సీ, ఆ పార్టీ పత్రిక అబద్ధాలను ప్రచారం చేయటం దురదృష్టకరమని అన్నారు. అధికారంలోకివచ్చిన 30 రోజుల్లోనే హామీలను నిలబెట్టుకుంటూ ఒక్కొక్క పథకం అమలు చేస్తుంటే.. ప్రజల నుంచి పెద్దఎత్తున ఎన్డీయే ప్రభుత్వానికి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక వైఎస్సార్సీ దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని తెచ్చుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అవుతుందని, చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు దానికి అంగీకరించారని వక్రభాష్యాలు చెబుతూ, అబ ద్ధాలు రాయటం దుర్మార్గం అని అన్నారు. కేంద్ర మంత్రి ప్రకటనలో వైఎస్సార్సీ అబద్ధ ప్రచారం విషప్రచారం అని తేలిపోయిందన్నారు. అమ్మఒడి పేరుతో రూ.15వేలు అని ఒక్కరికి కూడా ఇవ్వలేక అందులో కోతలు పెట్టి మోసం చేసిన వైఎస్సార్సీకి ఆ పార్టీ నేతలకు తల్లికి వందనం గురించి మాట్లాడతే అర్హత ఎక్కడిది? అని ప్రశ్నించారు.

మళ్లీ తల్లికి వందనంకు మంగళం అంటూ రాతలు రాస్తున్నారని, సిగ్గులేకుండా వైఎస్సార్సీ మాదిరిగా మా ప్రభుత్వంలో ఎగ్గొట్టడాలు ఉండవని అన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టి, మరోసారి వైఎస్సార్సీ అధికారంలోకి వస్తే ప్రైవేటు ఆస్తులను కొల్లగొట్టాలనే మీ దుర్మార్గపు ఆలోచనలో భాగంగా వైఎస్సార్సీ నేతలుతీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అన్న మాట ప్రకారం రద్దుచేశామన్నారు. దాదాపు రూ.40వేలకోట్ల ఇసుకను ఐదేళ్లలో బొక్కా రని, మేం ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పామని అన్న మాట ప్రకారందాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. నేడు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌లు రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తుంటే మీరు ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని అన్నారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చి నెల కూడాకాకుండానే తల్లికివందనంపై మాట్లాడుతున్నారని అన్నారు. వైఎస్సార్సీ నేతలకు, ఆపార్టీ తోక పత్రికను దూరంగా పెట్టకుంటే ప్రజాస్వామ్యానికి ముప్పు అని అన్నారు.

## 37 మంది ఐపిఎస్‌ల బదిలీ



### డిజిపి కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని 9మందికి ఆదేశం

**విజయవాడ,జులై 13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 37 మంది ఐపిఎస్ అధికారులు బదలీ అయ్యారు. వారిలో 9మంది ఐపిఎస్‌లను డిజిపి కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. జీవోఆర్డీనంబరు 1252తో ఈ ఉత్తర్వులు జారీ చేసారు. కెవి మహేశ్వరరెడ్డిని శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా, వకుల్ జిందాను విజయనగరం జిల్లా ఎస్పీగా, ఎం. దీపికాను అనకాపల్లి ఎస్పీగా బదలీ చేసారు. వి.రత్నను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా,ఎస్వీ మాధవ్‌రెడ్డిని పార్వతీపురం ఎస్పీగా, విక్రాంత్ పాటిల్‌ను కాకినాడ జిల్లా ఎస్పీగా బదలీ చేసారు. ఎపిఎస్పీ కాకినాడ మూడవ బెటాలియన్ కామెండెంట్‌గా పూర్తి అదనపు బాధ్యతలను విక్రాంత్ పాటిల్‌కు అప్పగించారు. ఎస్.సతీష్‌కుమార్‌ను గుంటూరు జిల్లా ఏస్పీగా, అమిత్ బర్ధర్‌ను అల్లూరు సీతారామరాజు జిల్లా ఎస్పీగా, తుహిన్ సిన్హాను విశాఖపట్టణం సీటీ డిపూటీ కమీషనర్‌గా బదలీ చేసారు.డి.నరసింహ కిశోర్‌ను ఎస్పీ ఈస్ట్ గోదావరికి బదలీ, వి.విద్యాసాగర్‌నాయుడును ఎస్పీగా అన్నమయ్య జిల్లాకు బదలీ అయ్యారు. బి.కృష్ణారావును ఎస్పీగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బదలీ చేసారు. ఆర్,గంగాధర్ రావును కృష్ణాజిల్లా ఎస్పీగా బదలీ,అధ్నాన్ నాయిమ్ అస్మీని ఎస్పీ పశ్చిమగోదావరి జిల్లా బదలీ, అజితా వేజెండ్లను విశాఖపట్టణం డిప్యూటీ కమీషనర్ సిటీ కమీషనర్ ఆఫ్ పోలీస్‌వన్‌గా బదలీ అయ్యారు.కె.ప్రతాప్ శివకిశోర్‌ను ఎస్పీగా ఏలూరు జిల్లాకు బదలీ, కె. శ్రీనివాస

>>2

# ఆ కోట్లు ఎన్నెన్ని! ఎక్కడ?




## తిరుమలేశునికి దేశవ్యాప్తంగా వేలకోట్ల విలువైన ఆస్తులు

### దేవుని ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు

**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు విరాళాల రూపంలో దానమిచ్చిన ఆస్తులతోబాటు టిటిడి పరిధిలో ఉన్న దేవుని ఆస్తుల రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ రూపొందించింది. టిటిడి గత ధర్మకర్తలమండలి, అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు టిటిడి ఆస్తులు ఎన్ని ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయి అంటూ ఆరా తీస్తున్నారు.దేవుని ఆస్తులు అన్యాక్రాంతంగాకుండా చేపట్టాల్సిన చర్యలపై ముందుకెళ్లే విధానం ఆలోచన చేస్తున్నారు. రెవెన్యూవిభాగంలో ఎస్టేట్ అధికారి విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి మల్లికార్జున రికార్డుల దుమ్ముదులుపనున్నారు.

దేశంలోనేగాక తిరుమలకొండ క్రింద తిరుపతి నగరం పరిసరాల్లోనూ టిటిడి ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తుల్లో కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయనగర్, గ్రాండ్‌వరల్డ్ పరిసరాల్లో, రేణిగుంట మార్గంలో కొరమేనుగుంట, ఆటోనగర్ పరిసరాల్లో 322 ఎకరాల వరకు స్థలాలు, టిటిడి పేరు చెబితేనే గుర్తుకు వచ్చే తిరుపతిలోని కేశవాయనగుంట, బైరాగిపట్టెడ,రైల్వేకాలనీ, అలిపిరి మార్గం, ఎంఆర్‌పల్లి, ఉల్లిపట్టెడ వంటి చోట్ల ఇలా ఉన్న స్థలాలు టిటిడివన్నట్లు సర్వే నంబర్లతో సహా టిటిడి ఎస్టేట్ విభాగం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయాల అధికారులకు గతంలోనే నివేదికలు ఇచ్చారు. ఈ స్థలాలు అధికశాతం టిటిడివి కావడంతో వాటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని రిజిస్ట్రేషన్ శాఖకు జాబితా అందిం

>>2

## ఉప ఎన్నికలు

# ఇండియా కూటమి జోరు

### ♦13లో పది సీట్లు కూటమికే ♦ రెండుచోట్ల మాత్రమే ఎన్‌డిఎ



**న్యూఢిల్లీ, జులై 13:** ఏడు రాష్ట్రాల్లోని 13 స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి పది స్థానాలు గెలిచి తిరుగు లేని పట్టును ప్రదర్శిం చింది. కాగా అధికారం లోని బిజెపి కేవలం రెండుస్థానాలకే పరిమితం అయింది. మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత జరిగిన మొదటి ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి పట్టు మరోసారి నిరూపించుకో గలిగింది. పంజాబ్‌లో అప్ మహీందర్ భగత్ జలంధర్ వెస్ట్‌నుంచి గెలు పొందారు. 23 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. పశ్చిమ బెంగాల్‌లోకూడా తృణమూల్‌కాంగ్రెస్ తన ఆధిపత్యం ప్రదర్శించింది. మొత్తం ఎన్నికలు జరిగిన నాలుగుస్థానా ల్లోను గెలిచింది. హిమాచల్‌లో కూడా గణనీయంగా కాంగ్రెస్ తన మెజార్టీ నిరూపించు కుంది. ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుకు సతీమణి కమలేష్ ఠాకూర్ దేహ్రా నియోజకవర్గంనుంచి గెలుపొందారు. అలాగే నాలాఘర్ స్థానంలోగెలిచింది. బిజెపి కేవలం హమీర్ పూర్ స్థానం మాత్రమే నిలుపుకో గలిగింది. ముఖ్యమంత్రి సుకు మాట్లాడుతూ హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు కుట్రలతో ప్రభుత్వాలను కూలగొట్టాలనుకునే వారికి సరైనగుణపాఠం చెప్పారన్నారు. హిమా చల్ ప్రజలు మాకు 2022లో 40 స్థానాలు ఇచ్చారని, గతంలో కూడా ఎమ్మెల్యేలను కొనుగోలుచేయాలనుకున్న పార్టీలకు గట్టిగా బుద్ధిచెప్పారని తెలిపారు. ఇకరాష్ట్రంలో అలాంటి కొనుగోళ్లు ఉండవని గుర్తుతెచ్చుకోవాలని ప్రజలు తెలియజెప్పారని సుకు పేర్కొన్నారు. ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేల రాజీనామాకు కారణాలు లేవనివారు కేవలం బిజెపితో జట్టుకట్టేం దుకే రాజీ నామాచేసారన్నారు. వారికిసైతం ప్రజలు షాక్ ఇచ్చారన్నారు. ఇక తమిళనాడులో డిఎంకెకు చెందిన అన్నియూర్‌శివ విక్రవండి అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకున్నారు. 60వేల మెజార్టీ సాధించారు. కాంగ్రెస్ పార్టీ ఉత్తరాఖండ్ లోని రెండు స్థానాల్లోను గెలిచింది. బిజెపి చెందిన కమలేష్ ప్రతాప్‌సాహి మధ్యప్రదేశ్‌లోని అమర్ వార్‌స్థానం గెలిచారు. స్వతంత్ర అభ్యర్థి శంకర్ సింగ్ రూపౌలి నియోజక వర్గం ఉప ఎన్నికలో గెలిచారు.జెడియుకి చెందిన కలాధర్‌ప్రసాద్ మండల్‌పై 8246 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2024 సార్వత్రిక ఎన్నికలు జరిగిన తర్వాత మొదటిసారిగా ఉప ఎన్నికలు జరిగాయి. ఇండియా కూటమి తన పట్టునిరూపించుకుంటూ మరింతగా బలపడతా మన్న సంకేతాలిచ్చింది.

## 5 రోజులు వర్షసూచన

**విజయవాడ.జులై13,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు, ద్రోణుల ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు భారీగా కురుస్తున్నాయి. దాదాపు రాష్ట్రమంతటా శనివారం ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో భారీ వానలు వాగులు,వంకలు,పొంగి ప్రవహిస్తున్నాయి.వానల దెబ్బకు సామాన్య జీవనం అల్లాడుతుంది.ఈశాన్య అస్సాం నుంచి వాయవ్య బంగాళాఖాతం వరకు పశ్చిమ అస్సాం నుంచి వాయవ్య బంగాళాఖాతం వరకు వేర్వేరుగా రెండు ద్రోణులు కొనసాగుతున్నాయి. వీటి ప్రభావతో రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విజయవాడ (అమరావతి) వాతావరణ కేంద్రం ప్రకటించింది. శని, ఆదివారాల్లో ఉత్తర కోస్తాలోని పలు

>>2

## ఆరోగ్యశ్రీ ఇక ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్

**విజయవాడ, జులై13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ ట్రస్టు గతంలో ఉన్న 'నందమూరి తారక రామారావు వైద్య సేవ' పేరును ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఈ పేరును వైసీపీ అధికారంలోకి వచ్చాక 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ' గా మార్చింది. ఆరోగ్యశ్రీ అనునది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు చెందిన ఒక ప్రజారోగ్య కార్యక్రమం. ఈ పథకాన్ని 2007 ఏప్రిల్ 1న రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పేరుతో అప్పటి ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. 2014లో ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ నందమూరి తారకరామారావు ఆరోగ్య సేవగా పేరు మార్చింది. ఈ ఆరోగ్యశ్రీ పథకం ప్రపంచంలోనే అత్యున్నత ఆరోగ్య భీమా పథకంగా గుర్తింపు పొందింది.ఈ పథకం కింద అర్హులైన పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలందిస్తారు. (వైద్య సేవలందించడంతో పాటు రవాణా, భోజన, వసతి సదుపాయాలను కల్పిస్తారు.)

ఈ పథకం ద్వారా 2014 సెప్టెంబరు నాటికి 26 లక్షల మంది పేదరోగులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశారు. అయితే ఈ పథకం కింద 1038 (పైగా) జబ్బులకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించబడు తున్నాయి. ముఖ్యంగా ఈ పథకం ప్రజా రోగ్యమే ప్రధాన ఉద్దేశంగా ఉచిత సేవలు అందిస్తూ ప్రజలు

>>2

# విశాఖలో భారీగా గంజాయి పట్టివేత!

### ఆటోలో గంజాయి తరలిస్తుండగా గుర్తింపు

### ఎంవిపి పోలీసుల అదుపులో నేరస్తులు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** విశాఖ నగరం మీదుగా గంజాయి రవాణా యథేచ్ఛగా జరుగుతూనే ఉంది. గంజాయి రవాణాను నియంత్రించడానికి పోలీసులు ఎన్ని చర్యలు చేపడుతున్నా పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి బాధ్యతలు చేపట్టిన తర్వాత గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే సిబ్బందిని కూడా విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ సూచించడంతో గంజాయిపై అందరూ స్పెషల్ ఫోకస్ పెట్టారు.

ఈ మేరకు ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి తనికీలు నిర్వహిస్తున్న పోలీసులు భారీ ఎత్తున గంజాయిని గుర్తించారు. మద్దిలపాలెం, త్రిబుల్ ఎస్ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ఓ ఆటోలో సుమారు 100 కేజీల గంజాయిని పట్టుకున్నారు. గంజాయి నేరస్తులు త్రిబుల్ ఎస్ బార్ వద్ద ఆటోను ఆపి మద్యం కోసం ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసుల కంట పడినట్లు తెలిసింది. అనుమానంతో వారిని ప్రశ్నించగా ఆటోలో ఉన్న గంజాయి వ్యవహారం బయటపెట్టినట్టు సమాచారం. దీంతో నిందితులను ఎంవిపి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గంజాయిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు. ఎక్కడికి రవాణా జరుపుతున్నారు.? ఇందులో ఎవరెవరు ఉన్నారన్నది పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై ఎంవిపి సిఐను వివరణ అడుగగా అలాంటిదేమీ లేదని చెప్పారు.



శనివారం మంగళగిరిలో హరేకృష్ణ గోకుల క్షేత్రం కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

# సంపద సృష్టితోనే సంక్షేమం

>> ఎత్తున్న ప్రధాన గోపురంలో వెంకటేశ్వర స్వామి, రాధాకృష్ణ దేవాలయం నిర్మిస్తున్నారు.ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుంది" అని సిఎం చంద్రబాబు అన్నారు.

**ప్రార్ధనాలయాలు లేకపోతే ఎన్నో నేరాలు,ఘోరాలు జరిగేవి:**

"ఏ మతానికి సంబంధించిన ప్రార్ధనాలయాలైనా ఈ భూమిపై లేకపోతే జైళ్ళు చాలవు, నేరాలు, ఘోరాలు ఎన్నో జరిగేవి. సైంటిస్టులు, డాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, న్యాయవ్యవస్థ ఇలా అందరూ తమ విధులు ప్రారంభించడానికి ముందు రెండు నిమిషాలపాటు దేవుడ్ని ప్రార్ధిస్తారు.ఇస్రో శాస్త్ర వేత్తలు కూడా దేవుడికి ప్రార్ధనలు చేశాకే రాకెట్లు నింగిలోకి పంపుతారు.హరేకృష్ణ మూవ్‌మెంట్ దేవుని సేవ మాత్రమే కాకుండా మానవ సేవ కూడా చేస్తుంది. యూపిలో వంద ఎకరాల్లో 700 అడుగుల కృష్ణుడు దేవాలయాన్ని ఏర్పాటుచేశారు. కొలనుకొండలో 6.5ఎకరాల్లో ఇక్కడ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు.నేను సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను.25ఏళ్లకు ముందు ఐటిని ప్రమోట్ చేస్తే అన్ని దేశాలకు మన దేశానికి చెందినవారు వెళ్లారు...వారిలో 30శాతం మంది తెలుగు వారున్నారు.నేను ఎప్పుడూ వేంకటేశ్వర స్వామినే నమ్ముతాను. మా కుటుంబ ఆరాధ్యదైవం వెంకటేశ్వరస్వామి.ప్రతిరోజు రెండు నిమిషాలు దేవుడ్ని తలచుకుంటా.2003లో తిరుపతిలో 23క్లేమూర్ మైన్స్ పేలినప్పుడు నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామే. మరింత శక్తి, సామర్ధ్యాన్ని ఇవ్వాలని,దేశంలో తెలుగువారు నెంబర్‌వన్ జాతిగా ఉండేలా దీవించాలని కోరుకుంటా, పేద రికం లేని సమాజం మనందరి బాధ్యత కావాలి" అని పిలుపునిచ్చారు.

**మంచి చేసేవారికి స్పీడ్ బ్రేకర్లు ఉండవు..సహకారం అందిస్తాం:**

"అక్షయపాత్ర యాజమాన్యాన్ని కూడా మనసూర్తిగా అభినందిస్తున్నాను...మధుపండిత్ దాస్ నేతృత్వంలో అక్షయపాత్రను విజయవంతంగా నడిపిస్తున్నారు.శ్రీకృష్ణుడి ఆలయం ఉన్న 10కిమీ పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదన్న ఆలోచనలతో లాలా ప్రభుపాద స్ఫూర్తితో అక్షయపాత్రను ప్రారంభించారు. 23ఏళ్లలో 400కోట్లమందికి భోజనం పెట్టారు. వివిధ రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నారు. 22లక్షల మందికి ప్రతిరోజు అక్షయపాత్ర ద్వారా ఆహారం అందిస్తున్నారు.కృష్ణా పుష్కరాల సమయంలో 3లక్షల మందికి భోజనం అందించారు.అన్నా క్యాంటిన్‌కు భోజనం సరఫరాకూడా గతంలో అక్షయపాత్రకే అప్పగించాను. భోజన నాణ్యతలో ఒక్క చిన్న ఫిర్యాదు లేకుండా అన్నా క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేశారు. 203అన్నా క్యాంటీన్లు నాడు నిర్వహించాం.కానీ గడిచిన ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను మూసేసింది.త్వరలోనే అన్నా క్యాంటీన్లు పున: ప్రారంభిస్తాం.ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదానం ప్రారంభించారు. దాతలకు దేశంలో కొదవలేదు. నమ్మకం అనే వ్యవస్థ ఉండాలి. అక్షయపాత్ర ఆధునిక వసతులతో కిచెన్‌ను నడిపిస్తుంది. ప్రజల నమ్మకం,భగవంతుడు ఆశీస్సులు హరేకృష్ణ గోకులం వారికి తప్పకుండా ఉంటాయి. పెనుకొండలో లక్ష్మీనరసింహాస్వామి 108అడుగుల విగ్రహాన్ని ఏకశిలా రూపంలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు.దానికి కూడా గత ప్రభుత్వం అడ్డుపడింది.మంచికి వచ్చే ఐదేళ్ళ స్పీడ్ బ్రేకర్లు ఉండవు.

మంచి చేసేవారికి సహకరిస్తాం..ప్రపంచంలో ఎక్కడాలేని కుటుంబ వ్యవస్థ మనదేశంలో ఉంది. కుటుంబ వ్యవస్థ మనకు అన్ని విధాలా అండగా, రక్షణగా ఉంటుంది.తరతరాలుగా వస్తున్న వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.హరేకృష్ణ గోకులం,ఇస్కాన్‌కు మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండి, సహకరిస్తుంది". అని సీఎం చంద్రబాబు అన్నారు.



శనివారం శ్రీవారిని దర్శించుకున్న డిజిపి ద్వారకా తిరుమలరావు దంపతులు

# తిరుమలేశుని దర్శించుకున్న డిజిపి ద్వారకాతిరుమలరావు

**తిరుమల, జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు దంపతులు శనివారం రాత్రి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. డిజిపి హోదాలో తొలిసారిగా సాయంత్రం ఇక్కడకు చేరుకున్న ఆయన రాత్రి నైవేద్య విరామసమయంలో సాంప్రదాయ దుస్తుల్లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి డిజిపి దంపతులకు స్వామివారి దర్శనం చేయించారు. తీర్ధప్రసాదాలు అందజేశారు.

# ఆ కోట్లు ఎన్నెన్ని! ఎక్కడ?

>> చారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో చాలావరకు పలువురు ఇళ్ళు, అపార్టుమెంట్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారు. ఈ స్థలాలపై గత కొంతకాలంగా రిజిస్ట్రేషన్లు చేసే దిశగా గత పాలకమండలి నిర్ణయం తీసుకుని ఆమోదించింది.

దేశవ్యాప్తంగా 85వేలకోట్ల రూపాయలు విలువ చేసే 960 ఆస్తులు ఉన్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం గుర్తించి, ఈ ఆస్తులకు సంబంధించి పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేస్తున్నారు. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులుకున్నట్లు అప్పట్లోనే గుర్తించారు. పలురకాలుగా దాతలు, భక్తులు తమ మొక్కుల్లో భాగంగా కానుకలుగా ఇచ్చిన ఆస్తులు రోజురోజుకూ రెట్టింపవుతున్నాయి. వెంకన్న ఆస్తులకు సంబంధించి దేశవ్యాప్తంగా 7,123 ఎకరాల్లో ఆస్తులు విస్తరించివున్నాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కానుకలుగా శ్రీవారికి ఆస్తులను రాసిచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర,ఒరిస్సా ఇలా పలు ప్రాంతాల్లో వెంకన్న ఆస్తులు కలిగివున్నాడు.

ఆపదమొక్కులవాడు, అనాధరక్షకుడు.. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్ధం నిత్యం దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తులు లక్షమంది వరకు ఉంటున్నారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటికీ టిటిడి ఏ ఒక్క ఆస్తిని వదులుకోలేదు. టిటిడికి సంబంధించి శ్రీవారికి ఆస్తులు వివిధ జాతీయబ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో 15వేల కోట్లరూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా ఉండగా ఒక్క ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌లోనే 1,800కోట్ల రూపాయలు ఉండటం విశేషం. అంతేగాక 16టన్నుల బంగారుకూడా శ్రీవారి ఖాతాలో నిల్వ ఉంది.

# టోనీ బ్లెయిర్‌ను కలిసిన నారా లోకేష్ దంపతులు

**అమరావతి, జులై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబైలో జరుగుతున్న అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ వేడుకల్లో భాగంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సతీసమేతంగా హాజరయ్యారు. ఈ వేడుకకు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ కూడా హాజరయ్యారు. ఈసందర్భంగా టోనీ బ్లెయిర్‌ను నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు కలిశారు. ఈసందర్భంగా పలు కీలక విషయాలపై చర్చించారు. పరిపాలన, విద్య, ఆరోగ్యం, రాజకీయ రంగాల్లో ఏఐ సాంకేతిక వినియోగం వంటి అంశాలపై చర్చించారు. అంతేకాకుండా ఆయా రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా ఆదాయ స్థిరీకరణ సాధ్యాసాధ్యాలపై మంత్రి లోకేష్ ఆరాతీశారు. దీనికి సంబంధించిన ఫొటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# 5 రోజులు వర్షసూచన

>> ప్రాంతాల్లో, సోమ, మంగళవారాల్లో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశముందని పేర్కొంది. రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురుస్తాయని తెలిపింది. విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, వైఎస్సార్, అన్నమయ్య తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. విజయవాడలో కుంభవృష్టి కురవడంతో రహదారులపైకి వర్షం నీరు వచ్చి చేరింది.ఇటీవల మున్సిపల్‌శాఖ వాననీరు రహదారులపైకి ప్రవహించకుండా చర్యలు తీసుకున్న ప్రయోజనం లేని పరిస్థితులు కన్పించాయి.విజయవాడ-చత్తీస్‌గడ్ జాతీయ రహదారిపై పలు చోట్ల గుంతలు పడి ఉండటంతో వాన నీరు వాటిలో చేరింది.దారిపైకి నీరు వచ్చి చేరడంతో వాహనాల రాకపోకలు ఇబ్బంది కలిగింది,రాష్ట్రంలో కృష్ణా,గోదావరి నదులకు భారీ వాన నీరు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి చేరుతుంది.

# హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి విస్తరణకు త్వరలో టెండర్లు

**విజయవాడ,జూలై 13,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులకు ముమ్మర కసరత్తు సాగుతోంది. ఆరు వరుసలుగా దీన్ని నిర్మించేందుకు డీపీఆర్ రూపొందించే బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ తాజాగా నిర్ణయించింది. వచ్చే నెల చివరిలోగా టెండర్లు ఆహ్వానించేందుకు వీలుగా అధికారులు వేగంగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. హైదారాబాద్-విజయవాడ జాతీయ రహదారికి ప్రస్తుతం ఉన్న నాలుగు వరుసలకు రెండు వైపులా ఒక్కో వరుస రహదారిని నిర్మించాల్సి ఉంది.ప్రాథమిక అంచనా ప్రకారం దీనికి సుమారు రూ.600 కోట్లనుంచి రూ.700 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనాగా ఉంది. 2010 లో నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి సుమారు రూ.1,740 కోట్ల వరకు ఖర్చయింది. ప్రస్తుతం భూ సేకరణ లేకపోవటంతో వ్యయం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

# ఐపిఎస్‌ల బదలీ

>> రావును పల్నాడు జిల్లా ఎస్పీగా బదలీ,మల్లికా గార్గ్‌ను ఎపిఎస్పీ ఫిఫ్త్ బెటాలియన్ విజయనగరానికి బదిలీచేసారు. ఏఆర్ దామోదర్‌ను ప్రకాశం జిల్లా ఎస్పీగా, జి.బింద్‌మాదవ్‌ను కర్నూలు జిల్లా ఎస్పీగా బదిలీ చేసారు. జి,కృష్ణకాంత్‌ను నెల్లూరు జిల్లా ఎస్పీగా, అధికాజ్ సింగ్ రాణాను నంద్యాల జిల్లా ఎస్పీగాను బదలీ చేసారు.వి.హర్షవర్ధన్ రాజును కడపజిల్లా ఎస్పీగా, కెవీ మురళీకృష్ణను అనంతపురం ఎస్పీగా, గౌతమిశాలిని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషరేట్ సిపి, లా అండ్ ఆర్డర్‌వన్‌గా బదలీ చేసారు.ఎల్ సుబ్బారాయుడును తిరుపతి ఎస్పీగా బదిలీ చేసారు .సుబ్బారాయుడికే ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వి.గీతికాదేవిని ఇంటలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా బదలీ చేసారు.జీఆర్ రాధిక,డీ.మేరీ ప్రశాంతిని,కె,ఆరీఫ్ హానీఫ్, కె.రఘువీరారెడ్డి,సిద్దార్ కౌశల్, సుమిత్ సునీల్, పీ.జగదీష్, ఎస్,శ్రీధర్,ఎం,సత్తిబాబులను డీజీపీ కార్యాలయంలో తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రిపోర్ట్ చేయాలని ఆదేశం జారీ చేసారు.

# ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్

>>చెడు అలవాట్ల వైపు మరలకుండా చెడు అలవాట్ల ద్వారా కొనితెచ్చుకొనే కొన్ని రోగాలకు ఉచిత సేవలను అందించడం జరుగుతుంది. ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదవారికి ఆరోగ్యశ్రీ కార్డులను జారీ చేస్తుంది. ఈ కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో నమోదై ఉచిత వైద్య సేవలను పొందవచ్చు.'డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు'గా ఆరోగ్యశ్రీ ట్రస్టు మార్పుపై అన్ని నెట్ వర్కు ఆస్పత్రులకు సమాచారం అందడం ఆ దిశలో మార్పులు చేయడం జరిగిపోయింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:13/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- ND 935036
2nd Prize Rs.1000000/- 127450
3rd Prize Rs.7000/- 30862
4th Prize Rs.3500/-
29809 30308 37180 52974 57729
58534 69253 72141 74932 96799
5th Prize Rs.200/-
0067 0122 2871 3372 3916
4734 5398 6319 8361 9984
6th Prize Rs.100/-
1350 3798 5198 6110 6232
6534 7267 7758 8520 9956
7th Prize Rs.50/-
048 197 279 334 443
503 668 724 854 914
8st Prize Rs.100000/- 935036
9st Prize Rs. 50000/- 35036
10st Prize Rs. 30000/- 5036
11st Prize Rs. 1000/- 036
12st Prize Rs. 100/- 36
13st Prize Rs. 10/- 6

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SN 464335
2nd Prize Rs.1000000/- 763293
3rd Prize Rs.7000/- 93412
4th Prize Rs.3500/-
02662 06020 12019 20866 31346
47310 57625 68121 73748 74534
5th Prize Rs.200/-
2078 2534 4615 5080 5839
6710 7469 7810 7821 7964
6th Prize Rs.100/-
0347 0873 2909 4504 4577
5267 5770 6460 7136 8073
7th Prize Rs.50/-
031 145 226 384 455
553 658 769 811 959
8st Prize Rs.100000/- 464335
9st Prize Rs. 50000/- 64335
10st Prize Rs. 30000/- 4335
11st Prize Rs. 1000/- 335
12st Prize Rs. 100/- 35
13st Prize Rs. 10/- 5

DrawDate on:13/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KH 412201
2nd Prize Rs.1000000/- 215945
3rd Prize Rs.7000/- 28323
4th Prize Rs.3500/-
05231 13128 19202 20091 26295
28144 42629 50518 89818 98317
5th Prize Rs.200/-
0360 1306 3935 4128 5093
5713 7671 7983 8200 8280
6th Prize Rs.100/-
1007 1038 1280 5161 5228
5596 7155 7804 8611 8934
7th Prize Rs.50/-
024 180 260 324 416
555 628 749 841 902
8st Prize Rs.100000/- 412201
9st Prize Rs. 50000/- 12201
10st Prize Rs. 30000/- 2201
11st Prize Rs. 1000/- 201
12st Prize Rs. 100/- 01
13st Prize Rs. 10/- 1

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- TE 582698
2nd Prize Rs.1000000/- 328209
3rd Prize Rs.7000/- 94475
4th Prize Rs.3500/-
09111 13955 27312 30602 34152
43052 46312 63481 98005 98238
5th Prize Rs.200/-
0703 0936 0957 4049 4139
6782 7471 8152 9455 9632
6th Prize Rs.100/-
1542 2145 2702 2755 5068
5214 8061 8211 9162 9736
7th Prize Rs.50/-
084 105 239 383 421
572 680 715 835 917
8st Prize Rs.100000/- 582698
9st Prize Rs. 50000/- 82698
10st Prize Rs. 30000/- 2698
11st Prize Rs. 1000/- 698
12st Prize Rs. 100/- 98
13st Prize Rs. 10/- 8

DrawDate on:13/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- CG 790205
2nd Prize Rs.1000000/- 998239
3rd Prize Rs.7000/- 85298
4th Prize Rs.3500/-
10093 10129 14493 20653 25121
25600 26010 29176 36904 52441
5th Prize Rs.200/-
0242 0768 1063 1573 3554
3949 4051 5506 7431 9485
6th Prize Rs.100/-
1937 2179 3374 6153 6280
6327 6748 9273 9623 9743
7th Prize Rs.50/-
079 143 283 390 418
550 666 774 896 965
8st Prize Rs.100000/- 790205
9st Prize Rs. 50000/- 90205
10st Prize Rs. 30000/- 0205
11st Prize Rs. 1000/- 205
12st Prize Rs. 100/- 05
13st Prize Rs. 10/- 5

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- LD 087395
2nd Prize Rs.1000000/- 443514
3rd Prize Rs.7000/- 41662
4th Prize Rs.3500/-
12971 30333 35935 40454 42692
45295 49417 69240 71940 73491
5th Prize Rs.200/-
0852 1207 3606 4908 5622
7256 7547 8931 9161 9768
6th Prize Rs.100/-
3754 4204 4415 4765 5150
5155 5652 7617 8650 9553
7th Prize Rs.50/-
097 112 243 300 447
585 623 721 849 959
8st Prize Rs.100000/- 087395
9st Prize Rs. 50000/- 87395
10st Prize Rs. 30000/- 7395
11st Prize Rs. 1000/- 395
12st Prize Rs. 100/- 95
13st Prize Rs. 10/- 5

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:13/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 471154
2nd Prize Rs.7000/- 69078
3rd Prize Rs.3500/-
00973 16360 33066 38360 39721
63203 77089 80637 96754 99202
4th Prize Rs.200/-
0251 0487 1454 2737 2945
3213 4443 5120 6081 8691
5th Prize Rs.100/-
1888 2382 2727 2993 3154
4160 5900 6356 8639 8823
6th Prize Rs.50/-
026 189 254 371 417
500 643 725 805 967

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 886737
2nd Prize Rs.7000/- 78978
3rd Prize Rs.3500/-
00032 32112 36178 40328 58360
61128 62037 62281 77053 90616
4th Prize Rs.200/-
0000 0958 2623 5888 6019
8109 8634 8796 9216 9681
5th Prize Rs.100/-
1052 1067 2942 3382 4106
4388 6120 8209 8788 9481
6th Prize Rs.50/-
080 156 251 322 440
536 652 771 880 903

DrawDate on:13/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 724743
2nd Prize Rs.7000/- 43252
3rd Prize Rs.3500/-
02012 08636 13612 28569 29861
33294 44308 56651 64487 71719
4th Prize Rs.200/-
0105 1239 3654 3680 3696
4201 5401 5924 6174 9986
5th Prize Rs.100/-
0720 1956 3031 3349 3879
4795 5877 6655 7520 8203
6th Prize Rs.50/-
065 106 221 322 419
501 679 768 871 912

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 132661
2nd Prize Rs.7000/- 54724
3rd Prize Rs.3500/-
11710 20059 39182 39441 70874
73925 74954 79697 82115 88585
4th Prize Rs.200/-
0050 0204 0373 1394 1825
2329 2471 4309 5680 6954
5th Prize Rs.100/-
0266 2516 3789 3862 4292
4719 5431 5580 7954 8914
6th Prize Rs.50/-
085 196 270 330 407
546 613 749 810 996

DrawDate on:13/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 153618
2nd Prize Rs.7000/- 31423
3rd Prize Rs.3500/-
18548 29360 31567 42517 53337
53927 64840 75700 86971 97463
4th Prize Rs.200/-
0054 0089 0617 1971 2259
4260 5732 6139 6392 9891
5th Prize Rs.100/-
0048 0381 3943 5540 5910
6467 7414 8884 9323 9851
6th Prize Rs.50/-
021 183 234 333 449
583 670 707 831 961

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 952829
2nd Prize Rs.7000/- 28976
3rd Prize Rs.3500/-
17566 28676 39761 41233 52372
63317 63977 74780 85853 96979
4th Prize Rs.200/-
0166 0266 0733 3876 4461
4885 4908 5052 5301 6783
5th Prize Rs.100/-
1351 2018 2127 3660 4471
4925 6119 6190 8229 8963
6th Prize Rs.50/-
039 184 220 320 433
531 639 747 824 978

# అనంత్ అంబానీ వివాహానికి హాజరైన చంద్రబాబు, పవన్



అనంత్ అంబానీ వివాహ వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**అమరావతి, జులై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబైలో ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ వివాహ వేడుకలకు సిఎం చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి పాల్గొన్నారు. శనివారం జరిగిన శుభ్ ఆశీర్వాద్ వేడుకకు సిఎం చంద్రబాబు హాజరై అనంత్ అంబానీ -రాధిక దంపతులను ఆశీర్వదించారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ముకేష్‌కుమార్ మీనా

**విజయవాడ,జులై 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ అబ్కారీ,గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ముకేష్‌కుమార్ మీనాను నియమితులయ్యారు.ఆ మేరకు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు ముఖేష్‌కుమార్ మీనా ఏపీ ఎన్నికల సంఘం (సిఇఒ) ప్రధాన అధికారిగా వ్యవహరించారు.ఆయన 2024 సార్వత్రిక ఎన్నికలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించడంలో విజయవంతమయ్యారు. ఆయనను కేంద్ర ఎన్నికల సంఘం రిలీవ్ చేసిన వెంటనే ఎపి ప్రభుత్వం ఆయన రాష్ట్ర సర్వీసుల్లో తీసుకోవాలని కీలక నిర్ణయం తీసుకుంది.1998 బ్యాచ్‌కు చెందిన మీనా అత్యంత సమర్ధవంతుడైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్రంలో గతంలో ముఖేష్ కుమార్‌మీనా పలుశాఖల్లో పనిచేసారు. తెలంగాణ లేని ఆంధ్రప్రదేశ్‌లో ఆయన రాజ్‌భవన్ తొలి కార్యదర్శిగా వ్యవహరించి,మంచి పేరు తెచ్చుకున్నారు. సాంఘిక,గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శిగాను,పర్యాటక,భాషా,సాంస్కృతిక,పురావస్తు శాఖ కార్యదర్శిగాను ఆయన రాష్ట్రంలో పనిచేసి సమర్ధవైన అధికారిగా గుర్తింపు పొందారు.పరిశ్రమలు,ఆర్ధిక,చేనేత జౌళి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు.

**ఎపి సిఇఒగా వివేక్ యాదవ్:ఉత్తర్వులు జారీ**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా ఐఎఎస్ వివేక్ యాదవ్ నియమితులయ్యారు. ప్రస్తుత సీఈవో ముఖేష్ కుమార్ మీనా స్థానంలో వివేక్ యాదవ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎపి సిఇఒ గా వివేక్ యాదవ్ ఛార్జ్ తీసుకోగానే సిఇఒ బాధ్యతల నుంచి ఎంకే మీనా రిలీవ్ కానున్నారు.

ఎంకే మీనాకు చంద్రబాబు ప్రభుత్వంలో కీలక శాఖ అప్పగించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముఖేష్ కుమార్ మీనా నేతృత్వంలోనే జరిగాయి. ముఖేష్‌కుమార్ మీనాను ఎపి ప్రభుత్వం రాష్ట్ర సేవల్లోకి తీసుకొనున్నది.

# కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ.జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. శనివారం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు మీడియాతో ఇష్టాగొష్టిలో మాట్లాడుతూ ఎందుకో తెలియదు, రాజకీయాల్లో గాని, మరి కొన్ని వ్యవస్థల్లోగాని ఆయా నాయకులు, వ్యక్తుల కాళ్ళకు నమస్కరించే పరిస్థితి వచ్చింది.చివరికి దీనిని కొందరు తప్పనిసరి చర్యగా మార్చారు.తమ కాళ్ళకు మొక్కాలనే ఓ అహంభావ వైఖరికి దిగజార్చారు.ఇక ఇటువంటి విధానానికి స్వస్తి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. "ఎవరైనా నా కాళ్లక దండం పెడితే, వారి కాళ్లకు నేను దండం పెడతా. ఇవాళ్టి నుంచి నా కాళ్లకు దండం పెట్టే విధానానికి ఫుల్‌స్టాప్ పెడుతున్నా. తల్లిదండ్రులు, భగవంతుడి కాళ్లకు దండం పెట్టాలి తప్ప నాయకులకు కాదు. నాయకుల కాళ్లకు దండం పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు. నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దనే సంస్కృతి నా నుంచే ప్రారంభిస్తున్నా" అని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయాల్లో మనం ఇకపై కొన్ని పద్ధతులు పాటించాలన్నారు. మనకు ఎంత మంది ఓటు వేసి గెలిపించారన్నది ముఖ్యం కాదు,గెలిచిన తరువాత ప్రజలందరికి చట్టసభల్లో మనం ప్రతినిధులం,మన ఒక్కరమనే భావన వీడనాడాలన్నారు.మనంలో ప్రజలందరి ఆశలు,నమ్మకం ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలన్నారు.ఇకపై కాళ్ళకు దండంపెట్టే పద్ధతి రాజకీయాల్లో ఉండకూడదని స్పష్టం చేసారు.ప్రజా ప్రతినిధులుగా వారి సమస్యలను పరిష్కరించడం ఆ దిశలో నడుచుకోవడం ముఖ్యమన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-07-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
అష్టమి సా.5.26,
చిత్త రా.10.06,
వర్జ్యం తె.4.15-6.01
దు.సా.5.05-5.57
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**వృషభం:** కొత్తవ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ఆకస్మిక ప్రయానాలు లాభిస్తాయి.

**కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. ఉద్యోగాలలో ప్రోత్సాహం.

**సింహం:** కార్య జయం పొందుతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

14-7Pg3exHMNWJQE.qxd:14-7Pg3exHMNWJQE.qxd 1/1/02 5:49 AM Page 1



## 'తల్లికి వందనం' మార్గదర్శకాలు త్వరలో ఖరారు

### పాఠశాల విద్యాశాఖ వెల్లడి

**విజయవాడ,జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** 'తల్లికి వందనం' పథకంపై పాఠశాల విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. ఈ పథకం మార్గదర్శకాలను ఇంకా ఖరారు చేయలేదని పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. తల్లికి వందనం పథకం కింద రూ.15 వేలు రావాలంటే ఇవే మార్గదర్శకాలంటూ సోషల్ మీడియాలో జరుగుతున్నక తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోరింది. ఈ పథకం విధివిధానాలు ప్రభుత్వం రూపొందించిన తర్వాత విడుదల చేస్తామని, అప్పటి వరకూ ఎలాంటి అవాస్తవాలు నమ్మవద్దని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను పాఠశాల,ఉన్నత పాఠశాల,ప్లస్‌టు(ఇంటర్) విద్యను ప్రోత్సహించేందుకు "తల్లికి వందనం" పథకం కింద ఇంటికి ఎంత మంది విద్యార్థులుంటే వారి తల్లుల ఖాతాలో ఒక్కొక్క విద్యార్థికి రూ.15వేల చొప్పున నగదును జమ చేస్తానని ఎన్నికల వాగ్దానంగా ప్రకటించింది. అయితే ఈ పథకాన్ని గత ప్రభుత్వంలో మాదిరి గానే ఒక్కరికే వర్తింప చేస్తారంటూ సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి.ఈ కథనలు నిజం కాదని పాఠశాల విద్యాశాఖ తన ప్రకటన ద్వారా స్పష్టం చేసింది.

## పరిశ్రమలకు చేయూత నిస్తాం: ముందుకు రండి!

### శ్రీకాళహస్తి శాసనసభ్యుడు వెంకటసుధీర్‌రెడ్డి



పారిశ్రామిక వెత్తల సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించుటకు పరిశ్రమలు ఎంతో అవసరం అని పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే ప్రభుత్వం నుంచి అన్ని సదుపాయాలు కల్పించ బడుతుందని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.ఈ మేరకు శనివారం ఆయన పలువురు పారిశ్రామిక వెత్తలతో చర్చించారు.శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ప్రశాంతమైన ప్రదేశమని ఎలాంటి వత్తిడులుండని అంతేకాక కార్మిక సమస్య తలెత్తకుండా తాము సహాకరిస్తామని సుధీర్‌రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాం నుంచి సహాకరిస్తున్నామని వెంకటసుధీర్‌రెడ్డి వివరించారు.1994లో అప్పటి పారిశ్రామికవెత్త లగడపాటి రాజగోపాల్‌కు సహాకరించారన్నారు. ఫలితంగా మొదటి భారీ పరిశ్రమ లాంకో ఇక్కడ వెలిసిందన్నారు. అలాగే పక్కనే మరో సంస్థ ఏర్పాటుకు అలాగే పాగాలి సమీపంలో విష్ణుకెమికల్స్ సంస్థ, శ్రీకాళహస్తి-తిరుపతి మార్గంలోని ఇసుక గుంట సమీపంలో లక్ష్మీబాటలింగ్ కంపెనీ(థమ్స్‌అప్)కి అనుమతించి పరిశ్రమలకు చేయూత నిచ్చి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి సదుపాయాలు కల్పించారన్నారు. 2014-19లో కూడా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో నే ఏర్పేడు మండలంలోపలు సెల్ కంపెనీలతో పాటు ప్రతిష్టాత్మకంగా ఐఐఐటి, ఐసర్ విద్యాసంస్థలు వచ్చాయన్నారు.ఇలా తన కుటుంబం ఆది నుంచి పరిశ్రమల స్థాపనకు పారిశ్రామిక వెత్తలకు అండగా ఉంటున్నారన్నారు.గతంలో భూమి పూజలు జరిపిన ఆపాచి పరిశ్రమల నిర్వాహాకులతో కూడా చర్చించినట్లు వివరించారు. మన్నవరం వద్ద ఉన్న విద్యుత్ ఉపకరణాల తయారి (భెల్) పునఃప్రారంభానికి తమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చినట్లు సుధీర్‌రెడ్డి వివరించారు. ప్రశాంతమైన శ్రీకాళహస్తిలో పరిశ్రమల స్థాపనకు వాతావరణం అనుకూలంగా ఉందని ప్రస్తుతం ఎన్నో పరిశ్రమలున్నాయని కొత్త వాటిని ఆహ్వాని స్తున్నట్లు వివరించారు.సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఏర్పాటు చేయటానికి పెట్టుబడి దారులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఐటి కంపెనీలు ఏర్పాటుకు సంబంధించి అన్ని సదుపాయాలతో పాటు ప్రధాన నగరాలైన చెన్నై,బెంగుళూరు,విశాఖ పట్టణంలకు కనెక్టివిటి ఉందని పారిశ్రామిక వాడలున్నాయని వివరించారు. ఇక ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించుటకు తాను వ్యక్తిగతంగా సహాకరిస్తానని సుదీర్‌రెడ్డి వివరించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లోని యువకులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చామని కాబట్టి పరిశ్రమల స్థాపనతోనే ఇది సాధ్యమౌతుందని భావించి శ్రద్ద తీసుకుంటున్నట్లు తెలిపారు.అంతేకాక ఇక్కడ ఏర్పాటు చేసే పరిశ్రమల సమస్యలు రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటామని వివరించారు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తన విజన్‌ను వివరించారు. పారిశ్రామిక వెత్తల సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

## తిరుమల సమాచారం

## వేదవర్ధనతీర్థస్వామికి టిటిడి పెద్దమర్యాద

**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** చాతుర్మాసదీక్షలో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకునేందుకు తిరుమలకు వచ్చిన ఉడిపి షిరూరు మఠం పీఠాధిపతి వేద వర్ధనతీర్థస్వామికి టిటిడి ఆలయ అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. శని వారం ఉదయం ఆలయం మహద్వారం వద్దకు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి స్వాగతం పలికి ఆలయంలోపలకు తీసుకెళ్ళారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన స్వామి అనంతరం శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇకపై ఆధార్‌తో శ్రీవారి సేవలు కల్పించేలా కార్యాచరణ

### - మధ్యవర్తులు,దళారుల బెడద లేకుండా చర్యలు :టిటిడి



**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు టిటిడి కల్పిస్తున్న దర్శనం, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టిటిడి కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా భక్తులకు ఆఫ్‌లైన్ (కౌంటర్‌సేవలు), ఆన్‌లైన్ (వెబ్‌పోర్టల్) రెండింటిల అందించే సేవలు అనేకమంది వ్యక్తులు భక్తులను మోసంచేసి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేస్తున్నారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా టిటిడి అందిస్తున్న సేవలలో పారదర్శకతను పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందే దళారులు, మధ్యవర్తులపై టిటిడి చర్యలు చేపట్టింది. బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడి ప్రూఫ్‌లు రద్దుచేశారు. ఫేక్ మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడిలు ,ఐడి ప్రూఫ్‌లు ఉపయోగించి ఇప్పటికే బుక్‌చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతింప బడవని తెలిపారు.

నిజమైన భక్తులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టిటిడి కార్యాచరణ రూపొందించింది, సరైన ధృవీకరణ కోసం ఆదార్‌సేవలను ఉపయో గించేలా టిటిడి ప్రయత్నాలు చేపడుతోంది. గత ఏడాది కాలంగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు, డిప్, వసతి, ఆర్జితసేవలు,వర్చువల్ తదితర ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సేవల బుకింగ్‌లపై టిటిడి విచారణ చేపట్టింది. ఈ ఏడాదితిరుమలలో కరెంట్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌తో 110 గదులు, గత ఏడాదిలో 12 మొబైల్ నంబర్లతో 124గదులు పొందినట్లు అధికారుల విచారణలో నిర్ధారణ అయ్యింది.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### - న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్‌సుందర్, రవీంద్రబాబు



**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్యామ్‌సుందర్, జస్టిస్ రవీంద్రబాబు వేడుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి న్యాయ మూర్తులు తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్ సంస్థలో డైరెక్టర్ల రాజీనామాల ఆమోదం

**విజయవాడ,జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంల డైరెక్టర్ల రాజీనామాలను ఆమోదిస్తూ ప్రభుత్వం గురువారం గేజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. డైరెక్టర్లు టి.వీరభద్రారెడ్డి, డీఎస్‌జీఎస్‌ఎస్ బాబ్జీ, సయ్యద్ రఫీ, ఎంవీవీ సత్యనారాయణ, సి.శ్రీనివాసమూర్తి, ఏవీవీ సూర్యప్రతాప్, వి.బ్రహ్మానందరెడ్డి, బి.జయభారత్ రావు, టి.వనజ, కె.శివప్రసాదరెడ్డి ఈనెల 3న తమ పదవులకు రాజీనామా చేశారు.ఏపీఎస్‌పీడీసీఎల్‌కు చెందిన పీవీ శశికళ, సీపీడీసీఎల్ డైరెక్టర్ రమాదేవి, ఈపీడీసీఎల్ డైరెక్టర్ అనుసూరి రాధిక గత నెల 13న తమ పదవులకు రాజీనామా చేశారు. ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (విజిలెన్స్) బి.మల్లారెడ్డి రాజీనామానూ ప్రభుత్వం ఆమోదించింది. ఆయన తన రాజీనామాను గత నెల 8న ప్రభుత్వానికి పంపారు. పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెడ్‌క్యాప్) ఛైర్మన్ వేల్పుల రవికుమార్ గత నెల 13న చేసిన రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రంలో విద్యుత్ భద్రత పర్యవేక్షణకు మరో రెండు కార్యాలయాల ఏర్పాటుకు అనుమతిస్తూ ప్రభుత్వం గెజిట్ జారీచేసింది. తిరుపతి కేంద్రంగా డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, రాజమహేంద్రవరంలో ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం గత ఏడాది అక్టోబరు 16న పాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. వారికి జీతాల చెల్లింపు కోసం ప్రత్యేక, డీడీఓ కోడ్‌ను ఆర్థిక శాఖ కేటాయించింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని గుంటూరులోని ఎలక్ట్రికల్ సేఫ్టీ, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఇన్‌క్యాప్ సీఈఓగా రాజేంద్రన్ ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ సీఈఓగా ఆదర్శ్ రాజేంద్రన్‌కు పూర్తి అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.ఇప్పటిదాకా రాష్ట్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఇన్‌క్యాప్) ఎండీ, రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ సీఈఓగా ఉన్న నీలకంఠారెడ్డిని సాధారణ పరిపాలన శాఖకు బదిలీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.నీలకంఠారెడ్డి గత ప్రభుత్వం హయంలో పలు అవకతవకలకు సహకరించారనే అభియోగాలను ఎదుర్కొన్నారు.

## గంజాయి నిరోధంపై యాంటీ టాస్క్‌ఫోర్స్ టీమ్

### - క్షేత్రస్థాయిలో బేసిక్ పోలీసింగ్ బలోపేతం - అత్యాచారాలకు చెక్‌పెడతాం :తిరుపతిలో డిజిపి ద్వారకా తిరుమలరావు



**తిరుపతి,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ప్రత్యేకంగా టోల్‌ఫ్రీనంబర్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌ను త్వరలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. సవరణ చేసిన మూడు నూతన చట్టాలపై పోలీసులకు అవగాహన కల్పిస్తున్నామని డిజిపి చెప్పారు. పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలందించి, జవాబుదారీతనంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావు తొలిసారిగా శనివారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకున్నారు. పోలీసు అతిథిగృహంలో అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ షిమోషి బాజ్పేయి, రాయలసీమ జిల్లాల ఎస్పీలు హర్షవర్ధన్‌రాజు( తిరుపతి),మణికంఠ చందోలు(చిత్తూరు), గౌతమిశాలి (అనంతపురం), సిద్దార్థకౌశల్(కడప), కృష్ణకాంత్(కర్నూలు), కృష్ణారావు (అన్నమయ్య), మాధవరెడ్డి(సత్యసాయి) లతో కలసి పలు అంశాలపై సమీక్షించారు. అనంత పురం, కర్నూలు రేంజ్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడే విధానం, నేరాల కట్టడి,స్థానిక సమస్యలపై ఆయా జిల్లాల ఎస్పీలతో కూలం కుషంగా చర్చించారు. కొంతకాలంగా జిల్లాల పరి ధిలో పోలీసులు, పోలీసు అధికారులు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఆరా తీసి వాటికి పరి ష్కారం సూచించారు. పోలీసుశాఖలో సమర్ధ వంతంగా విదులునిర్వహించడానికి అవసరమైన వనరులు సరిగా లేవని, వాటిలో వాహనాలు పాతబడ్డాయని, త్వరలో కొత్తవాహనాలు సమ కూరుస్తామన్నారు.

సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేకంగా ఫోకస్ చేస్తానన్నారు. త్వరలో పోలీ సుల ఎంపిక చేపడతామని, గంజాయి నియంత్రణపై వందరోజుల ప్రణాళిక రూపొందిం చామన్నారు. గంజాయి మాదకద్రవ్యాలపై ప్రజలకు, చిన్నపిల్లలకు కూడాఅవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులు నైపుణ్యాలను పెంపొందించుకుని పనితీరు మెరుగు పరచుకోవాలని డిజిపి నిర్దేశం చేశారు. ఎర్రచందనం అక్రమరవాణా, సంపద పరక్షణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సమర్ధవంతంగా పనిచేస్తోందని ద్వారకా తిరుమలరావు కితాబిచ్చారు. రాష్ట్రంలో మరిన్ని జిల్లాల్లో పూర్తి స్థాయిలో సిసికెమెరాలు ఏర్పాటు చేస్తామని, మహిళలపై, బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలను ప్రణాళిక బద్దంగా పూర్తిగా అరికడతామన్నారు.

## చిన్నారిపై కామాంధుడు అత్యాచారం

**శ్రీకాళహస్తి,జూలై 13 ప్రభాతవార్త** మారుమూల గ్రామాల్లో చిన్నారులకు రక్షణ కరువౌతుంది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం పాపానాయుడుపేటకు సమీపంలోని ఓ మారుమూల గ్రామం మూల కండ్రిగ.ఈ గ్రామంలో ఓ వయస్సు మళ్ళిన కామాంధుడు ఆరేళ్ళ చిన్నారిపై అత్యాచారం జరిపి అనారోగ్యానికి గురి చేసారు.ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఆరేళ్ళ చిన్నారిపై వృద్ధుడు లైంగిక దాడికి పాల్పడటంతో సభ్య సమాజం సిగ్గుతో తల దించుకుంది.మానవ మృగం వ్యవహరించిన సంఘటన పలువురిని కలచి వేసింది. వివరాలు ఇలా ఉన్నాయి.మూలకండ్రిగకు చెందిన బలరామయ్య(61) అదే గ్రామానికి చెందిన ఓ ఆరేళ్ల బాలికపై అత్యాచారం జరిపినట్లు ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు అందింది.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల తీరుపై మంత్రి రామానాయుడు ఆగ్రహం

### జగన్ విధ్వంసానికి ఇదొక నిదర్శనం, ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలో వెలుగు చూసిన లోపాలు



ఆసుపత్రి స్లాబ్ పరిశీస్తున్న రామానాయుడు

**ప్రభాతవార్త జూలై,13: పాలకొల్లు:** పాలకొల్లులో రూ.12.60 కోట్లతో చేపట్టిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనుల తీరుపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ 5 ఏళ్ల విధ్వంసం అమరావతి, పోలవరంలోనే కాదని ఆసపత్రి,భవన నిర్మాణ పనుల్లోనూ కనిపిస్తుందన్నారు. పాలకొల్లులో శనివారం ఉదయం వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి రామానాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్త భవన అస్తవ్యస్త పనులపై అసహనం వ్యక్తం చేస్తూ ఇంజనీరింగ్ అధికారులపై మండిపడ్డారు. పనుల పరిస్థితిని జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ కమీషనర్‌లకు వివరించారు. ముందుగా పాత భవనంలో కొనసాగుతున్న ఆసుపత్రిని పరిశీలించారు. అక్కడ బాలింతలను పలకరించి శిశువులను ఎత్తుకుని ముద్దాడారు ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పాత భవన స్లాబ్‌ను మంత్రి పరిశీలించగా సిమెంట్ పెచ్చులుగా ఊడి బయలకు ఇనుప ఊచలు కనిపిస్తున్నాయి. స్లాబ్‌లో నీరు లీకేజ్ అవుతుంది భవనం మేడ పైకి ఎక్కగా మధ్యలో వర్షపు నీరు నిల్వ పరిస్థితిని చూసి ఇదేంటంటూ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. స్లాబ్‌కి ఇరువైపులా ఎత్తి చేసి మధ్యలో వదిలేయడమేంటంటూ నిలదీశారు. మీ ఇంటి నిర్మాణాలు ఇలాగే ఉంటాయా అంటూ మండిపడ్డారు. కొత్త భవన నిర్మాణ పనులను మంత్రి రామానాయుడు పరిశాలించారు. అక్కడ పనుల్లో పలు లోపాలను గుర్తించారు.ప్రారంభానికి నోచుకోకుండానే స్లాబ్ లీకేజీతో పాటు లోపలకు వర్షం నీరు చేరడంపైన ఇవేం పనులంటూ అధికారులను నిలదీశారు. ప్రభుత్వం మారి నెల రోజులు అయిందని అధికారులు తీరు మార్చుకుని నాణ్యత సవ్యంగా పనులు జరిగేలా దృష్టి సారించాలన్నారు. ఈ పనుల సమయంలో కనీసం ఎమ్మెల్యేగా నా దృష్టికి తీసుకురావడం గానీ, నేను రెండు మూడు సార్లు వచ్చిన మీరు ఉండడం గానీ జరగలేదు. వైసిపి వాళ్లతో కలిసి తిరుగారు. ఇప్పుడు లోపభూయిష్టంగా జరిగిన పనులకు బాధ్యులు ఎవరు అంటూ ఇంజనీరింగ్ అధికారులను విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు ఆనాడు 1998 లో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల స్థాయికి పెంచగా మళ్ళీ 2019 లో వంద పడకల స్థాయికి పెంచి కష్టపడి రూ.12.60 కోట్లు తీసుకువచ్చానన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఏడాదిలో పూర్తి కావలసిన నిర్మాణం వైసిపి ప్రభుత్వం ఐదేళ్ళు గడిచిన నేటికీ అసంపూర్తిగానే ఉందంటే వైసిపి నాయకుల చేతగానితనం అసమర్ధతే నన్నారు. అసంపూర్తి దశలో ఉన్న భవన నిర్మాణం త్వరితగతితో పాటు పాత భవన మరమ్మత్తు పనులు నోచుకునేలా ప్రత్యేక దృష్టి పెడతానని మంత్రి రామానాయుడు తెలిపారు.పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలతో పాటు డయాలసిస్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కార్పోరేషన్ ఇంజినీర్ల బృందం ఎస్ఇ కే. బలరామారెడ్డి, ఈఈ బివిగిరి,డిఎం శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండ్ ఉన్నారు.

## జిపిఎస్‌ను తక్షణం రద్దు చేయాలి: గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్

**విజయవాడ, జూలై 13, ప్రభాత'వార్త' :** జిపిఎస్ అమలుపై జూలై 12న గెజిట్ నోటిఫికేషన్‌ను తక్షణం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అద్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తామని మాటిచ్చి అధికారంలోకి రాగానే మాటతప్పిన జగన్మోహన్‌రెడ్డి కి వ్యతిరేకంగా రాష్ట్ర ఉద్యోగులందరూ కలిసి కట్టుగా కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడానికి కృషి చేశారన్నారు. జిపిఎస్ అమలు చేస్తున్నట్లు వచ్చిన జీఓ పై సిపిఎస్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓపిఎస్ అమలు చేయడానికి కమిటీ వేసి సంవత్సరంలోపు నిర్ణయం తీసుకుంటామని జనసేన అధ్యక్షులు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సిపిఎస్ ఉద్యోగుల కిచ్చిన హామీని అమలు చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వెంటనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కోరుతున్నామన్నారు.

## శ్రీకాళహస్తిలో రికార్డు స్థాయిలో పూజలు: అభిషేకాలు

**శ్రీకాళహస్తి,జూలై 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు,అభిషేకాలు జరిగాయి. అయితే దేవస్థానం భక్తుల నుంచి ఆదాయాలే మినహా వారి తిప్పలు పట్టడం లేదు. అధికారులు, ద్వితీయశ్రేణి అధికారులు భకక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించటం లేదు.ఆలయానికి రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా వచ్చే ఆదాయాలు అందులో వాటాలు తప్ప ఇక్కడకు వచ్చిన భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించటం లేదు. ఇక్కడ భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎవరికి మొరబెట్టుకోవాలనే సమాచారం కూడా లేదు. శనివారం వరుస సెలవులతో సుమారు పాతిక వేల మంది దర్శనం చేసుకున్నట్లు ప్రకటించారు. శనివారం సాయంత్రం నుంచి భక్తులు పోలోమని వస్తున్నారు.ఆలయంలో కూడా రద్దీ అధికంగా ఉంది.శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత పూజల్లో రాహుకేతుదోష నివారణ పూజలు ఒకటి ఈ పూజల ద్వారా ఆలయానికి ఆదాయాలు వస్తున్నాయి.

## లారీని ఢీకొన్న కారు: వ్యక్తి మృతి



**కాణిపాకం, జూలై 13 ప్రభాతవార్త:** ముందు వెళుతున్న లారీని వేగంగా వెళ్ళి కారు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా కాణిపాకం పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిరుపతి-బెంగుళూరు సిక్స్‌లేన్ రోడ్డు చిగరపల్లె బ్రిడ్జివద్ద శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు వివరాలిలావున్నాయి. తెలంగాణా రాష్ట్రం సూర్యాపేటకు చెందిన ఉపేంద్రాచ్చారి(35) మరో ఏడు మంది కలసి తిరుమల దర్శనార్థం వచ్చారు. తిరుమల దర్శనానంతరం మధ్యాహ్నం 12 గంటలకు తిరుమల నుండి కాణిపాకం ఆలయ దర్శనార్థం బయలు దేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ తిరుపతి-బెంగుళూరు సిక్స్‌లేన్ రోడ్డు చిరగపల్లె బ్రిడ్జి వద్ద అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ముందు వెళుతున్న లారీని ఆపై డివైడర్‌ను ఢీకొన్నాడు. దీనితో కారులో ప్రయాణిస్తున్న ఉపేంద్రాచ్చారి తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. అలాగే కారు డ్రైవర్ మధుతో సహా మిగిలిన వారు స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు.


భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

**ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు**

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

**RP/862/2019 in OA/1010/2017**

(1) **కెనరా బ్యాంక్, ఆర్ భీమవరం బ్రాంచ్, విశాఖపట్నం వర్సెస్ మెస్సర్స్ వరలక్ష్మీ కాష్యూస్ మరియు ఇతరులు** మధ్యనున్న **ఒ.ఎ. నెం.1010/2017 నకు** సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ **04.02.2021 తేదిన** జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.21,73,877/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల డెబ్బై మూడు వేల ఎనిమిది వందల డెబ్బై ఏడు రూపాయలు)** తో వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.862/2019** నందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s. **వరలక్ష్మీ కాష్యూస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: ఒమ్మి శ్రీనివాసరావు,** ఎస్.నెం. 663/2, జమ్మాదులపాలెం, బయ్యవరం, కశింకోట మండలం, విశాఖపట్నం.

(CD-2) **శ్రీ ఒమ్మి శ్రీనివాసరావు,** ఎస్.నెం. 663/2, జమ్మాదులపాలెం, బయ్యవరం, కశింకోట మండలం, విశాఖపట్నం.

(3) **తేది 30.05.2024 నాటికి బకాయి రూ. 61,92,099/-** (తేది 30.05.2024 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించబడినది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించబడినది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించబడినది.

**బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 14.08.2024, సా॥ 4 గం.ల వరకు** **వేలం తేది: 17.08.2024**

| షెడ్యూలు | ఆస్తి విస్తీర్ణం | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము | బిడ్ పెంపుదల | వేలం సమయం* |
|---|---|---|---|---|---|
| షెడ్యూల్ -బి | 750.20 చ॥గ॥ స్థలం & అందులోని 1280 చ॥అ॥ విస్తీర్ణం గల ఆర్‌సిసి షెడ్ | రూ. 53,33,000 | రూ. 5,33,300/- | రూ. 25,000/- | ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు |

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించబడినది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించబడినది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్./నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఆర్ భీమవరం బ్రాంచ్, విశాఖపట్నం వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0005326** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ఫ్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్, ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు/స్పీడ్ పోస్టు/కొరియర్ ద్వారా **16.08.2024 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ బండి సందీప్, మేనేజర్ (మొబైల్ నెం.7799876821),** ఇ-మెయిల్ ఐడి:**cb5326@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

**షెడ్యూలు ఆస్తి వివరములు:**

షెడ్యూల్-బి: అనకాపల్లి ఎస్ఆర్ఒ, రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 3141/2015, తేది.22-05-2015 ప్రకారం (CD-2) అయిన శ్రీ ఒమ్మి శ్రీనివాసరావు, తండ్రి: ఒ. కోటేశ్వరరావుకు చెందిన ఆస్తి: విశాఖపట్నం జిల్లా, కశింకోట మండలం, బయ్యవరం పొలిమేర, జమ్మాదులపాలెం, మొత్తం విస్తీర్ణం ఎ. 0.15 1/2 సెంట్లు (750.20 చ॥గ॥) మరియు అందులోని ఆర్‌సిసి షెడ్. హద్దులు: తూర్పు: ఒ. నూకాలమ్మ భూమి, దక్షిణం: ఒ. లోవరాజు మరియు ఇతరులు భూమి, పడమర: కె. గంగరాజు భూమి, ఉత్తరం: బండి దారి. **Property location co-ordinates: 17.66513, 82.91792**

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.26-06-2024న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎన్.కె. బంగారాజు, రికవరీ ఆఫీసర్-II

# టిటిడిలో అవినీతి ఆరోపణలపై విజి 'లెన్స్'!

పి.పద్మనాభమ్

ప్రపంచ ప్రసిద్దిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ చరిత్రలో ఇదివరకు ఎప్పుడూ జరగని రీతిలో 2019-2024 ఐదుసంవత్సరాల మధ్య కాలంలో దర్శనాల అవినీతి,టిటిడి టెండర్లు, శ్రీవాణి ట్రస్ట్ నిధులు వినియోగం, నిధులు ప్రైవేటు బ్యాంకులకు మళ్లింపు, ప్రసాదాల తయారీకి నియోగించే ముడిసరుకుల కొనుగోళ్లలో అక్రమాలు, ఇంజినీరింగ్ పనుల్లో అక్రమాల ఆరోపణలపై ప్రభుత్వ విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ సంచలనంగా మారింది. టిటిడిలో ఐదేళ్ళుగా ఇష్టారాజ్య నిర్ణయాలపై ప్రభుత్వ విజిలెన్స్విచారణ పెద్ద దుమారం రేపుతోంది. ఇంజనీరింగ్ పనులకు కోట్ల రూపాయలు భారీగా నిధులు కేటాయించడంపై,దర్శనాల పేరుతో వసూళ్లు, అడ్డగోలు నియామకాలు తదితర 14అంశాలపై జరిగినఅవినీతి అక్రమాల ఆరోపణలపై కూపీలాగి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.గత పదిరోజులుగా తిరుమల తిరుపతి దేవస్థానమ్‌కు సంబంధించిన తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం, తిరుపతిలోని పరిపాలన భవనంలోని ఇంజనీరింగ్ విభాగాలు, ఐటి ఇడిపి కార్యాలయాలు,శ్రీవాణి ట్రస్ట్‌కు చెందిన విభాగంపై విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కరీముల్లా షరీఫ్ నేతృత్వంలో విజయవాడ,రాజమండ్రి, గుంటూరు,నెల్లూరు,కడప జిల్లాల నుండి వచ్చిన 30మంది వరకు విజిలెన్స్ డిఎస్పీలు,సిఐలు, ఎస్ఐలు బృందాలు లోతుగా విచారణ చేపట్టారు. ఇప్పటికే పలు రికార్డులను ఇంజినీరింగ్ విభాగంనుండి స్వాధీనం చేసుకున్నారు. కీలక అధికారులను ప్రశ్నించి వివరాలు సేకరించారు. ఇంకా మరో వారంరోజుల వరకు ఈ దర్యాప్తు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. గత ఐదేళ్లలో టిటిడిలో జరిగిన అక్రమాలపై లోతైన దర్యాప్తు చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. అక్రమాలపై రాష్ట్రప్రభుత్వం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించడంతో, రెండు దఫాలుగా టిటిడిలోని అన్నివిభాగాలపై సోదాలు చేసిన విజిలెన్స్ అధికారులకు కీలకఅంశాలు వెలుగుచూడటంతో ప్రకంపనలు మొదలయ్యాయి. శ్రీవారి భక్తులు తమ మొక్కుబడుల రూపంలో దేవుని హుండీకి సమర్పించుకుంటున్న నగలు,నగదు కానుకలతో భక్తుల సంక్షేమానికి ,సౌకర్యాలకు వెచ్చించాల్సిన నిధులను పక్కదారి పట్టించి భారీగా ముడుపులు దండుకున్నారనే ఆరోపణలపై విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు చేపట్టింది. ప్రధానంగా టిటిడిలోని అన్ని విభాగాల్లో అవినీతి ఎక్కడ జరిగింది అనే దానిపై దృష్టిసారించారు. గతంలో శ్రీవాణి ట్రస్ట్ నిధులు, టిక్కెట్ల వ్యవహారంపై జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం విదితమే. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం టిక్కెట్ల కేటాయింపుతోబాటు శ్రీవాణి ట్రస్ట్‌లో అక్రమాలపై ఫిర్యాదులు ప్రభుత్వానికి అందడంతో ఆ ఆధారంగానే శ్రీవాణిట్రస్ట్ విరాళాల వినియోగంపై ప్రభుత్వ విజిలెన్స్ తనిఖీలు చేశారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా టిటిడివార్షిక



బడ్జెట్‌తో సమానంగా గత2023 నవంబర్, డిసెంబర్ మధ్య కాలంతోబాటు 2024 జనవరి, ఫిబ్రవరి, మార్చినాలుగైదు నెలల కాలంలో దాదాపు 1,500 కోట్ల రూపాయలు నిధులు ఇంజనీరింగ్ విభాగానికి కేటాయించడం మరోసంచలన విషయం. నాలుగునెలల్లోనే బడ్జెట్‌తో సంబంధంలేకుండా సివిల్ కాంట్రాక్టు పనులుఇచ్చారని, వేలకోట్లరూపాయలు ఇంజినీరింగ్ పనులకు ధర్మకర్తల మండలి కేటాయించిన ఈ అంశంపై, ఈ పనుల్లో అవినీతి జరిగిందనే ఆధారాలతో విజిలెన్స్అధికారులు వివరాలు సేకరించి రికార్డులు స్వాధీనం చేసుకోవడం మరింత చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో టిటిడిలో గత ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డి అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని కూటమి నేతలు ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గత ఐదేళ్ళలో వైసిపికి లబ్ధిచేకూర్చేందుకు మాజీ ఇఒ ధర్మారెడ్డి,మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి అక్రమాలకు తెగబడ్డారని, సంప్రదాయాలకు విరుద్ధంగా నడుచుకున్నారని వారిపై సిబిసిఐడి, విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంతో విచారణజరిపి అక్రమాలను వెలికితీయాలని కోరారు. సహజంగా టిటిడిలో 2కోట్ల రూపాయలవరకు ఇంజినీరింగ్ పనులకు సంబంధించి అధికారులు చేసిన ప్రతిపాదనలపై ఆమోదం తెలిపి నిధులు విడుదలచేసే అర్హత టిటిడి ఇఒకుఉంది.ఆ పైనిధులు కేటాయింపు జరగాలన్నా టిటిడి బోర్డులో ప్రతిపాదించి ఆమోదించిన తరువాత నిధులు విడుదల చేస్తారు.శ్రీవాణిట్రస్ట్ ద్వారాగతఐదేళ్ళలో టిటిడికి అందిన ప్రతిపాదనలు, వాటిలో ఎన్ని ఆమోదించారు. ఎక్కడెక్కడ ఆలయాలు నిర్మించారు, ఏఏ ఆలయాలకు దూపదీపనైవేద్యాలకు నెలకు5వేల రూపాయలు చెల్లిస్తున్నారు అనేఆధారాలు సేకరించారు. శ్రీవాణి ట్రస్ట్ టిటిడిలో భాగస్వామ్యం కాకున్నా ప్రత్యేకంగా ట్రస్ట్‌ను ఏర్పాటుచేసుకుని నిధులు రాబట్టడంపై కూడా విజిలెన్స్ ఉన్నతాధికారులు దృష్టిపెట్టారు. శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌దర్శనం పేరుతో విరాళాలరూపంలో వసూలుచేసిన 10వేల రూపాయలు లెక్కన దాదాపు రూ. 2వేలకోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు రికార్డులు ఉన్నప్పటికీ,ఈ నిధులను ఎక్కడ ఎలావిడు దలచేసి, మంజూరు చేశారనేది ఇప్పుడు తేలాల్సిన వాస్తవాలు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తెలుగురాష్ట్రాల్లోనేగాక దేశవ్యాప్తంగా సమరస సేవా ఫౌండేషన్ సహకారంతో 2,273నూతన ఆలయాలు నిర్మాణానికి నిధులు కేటాయించారు.176పురాతన ఆలయాలు పునరుద్ధరణ చేపట్టారు. 150 ఆలయాలకు నెలకు రూ.5వేల లెక్కన దూపదీపనైవేద్యాలకు నిధులు కేటాయిస్తున్నారు. ఈ ఆలయాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, ఏ ప్రాతిపదికన నిధులు మంజూరు చేశారనేది ఇప్పుడు విజిలెన్స్ విచారణలో వెల్లడికానుంది. 2019 అక్టోబర్‌లో ప్రారంభమైన శ్రీవాణి ట్రస్ట్‌కు తొలి ఏడాదిలో 26.25 కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. 2020వ సంవత్సరానికి 70.21కోట్లు, 2021లో 176కోట్లు, 2022లో 282.64కోట్లు,2023లో రూ.వెయ్యికోట్లు విరాళాలందాయి. 2024లో గత ఐదునెలల్లో మరో రూ.550కోట్ల వరకు ఆదాయం చేకూరినట్లు తెలుస్తోంది.ఈ నిధులపై ఇప్పుడువిజిలెన్స్ రికార్డుల ను స్వాధీనం చేసుకుని విచారణచేపట్టింది.తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లోచేసే ప్రతి చిన్నపని కూడా టిటిడి ఇఒ దృష్టికి వెళ్ళి,ఆయన అంగీకారంతోనే నిధులు వెచ్చించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ.ఇందుకు సంబంధించి టిటిడి ట్రస్ట్‌లకు, పథకాలకు దాతలు ఇచ్చే విరాళాలుగానీ, పలు రకాలుగా స్థలాలు ఇచ్చినా అవన్నీకూడా టిటిడి ఇఒ, తిరుపతి పేరున అందించడం జరుగుతుంది. టిటిడిలో ఏచిన్నపనిచేయాలన్నా టెండర్ పిలిచేందుకు కూడా ఇఒ అనుమతి తప్పనిసరి. గతంలో 100కోట్ల నుండి రూ.150కోట్ల వరకు ఉండే ఇంజినీరింగ్ కేటాయింపులు ఈబడ్జెట్‌లో ఏకంగా రూ. 350కోట్లు పెంచడం దుమారం రేకెత్తిస్తోంది. ఇంజనీరింగ్ విభాగంలో గత ఐదు సంవత్సరాలుగా "రివర్స్ టెండరింగ్" పేరుతో చేపట్టిన పనులు నిధులు కేటాయింపుల్లో వాటాలు, కోట్లాదిరూపాయల పనులను కొందరికే అప్పగించడంపై ఆంతర్యం? లబ్ధి పొందిన కాంట్రాక్టర్‌కు, టిటిడి ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులకు, ధర్మకర్తలమండలి పెద్దలకు ఆర్థిక లావాదేవీలు జరిగాయనే కోణంలో విజిలెన్స్ అధికారులు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. టిటిడిలో ఎప్ఎసిఎఒ,మాజీ ఇఒ, ఆయన అనుచరుల వ్యక్తిగత ల్యాప్‌టాప్‌లు, డిలీటైన డాటాను రికవరీచేసే ప్రయత్నాలు సాగిస్తున్నారు. అలిపిరివద్ద నూతనంగా మార్కెటింగ్ గోడౌన్‌ల నిర్మాణానికిరూ.11.05కోట్ల టెండర్లు ఆమోదించడం,రేణిగుంటరోడ్డులో 80అడుగుల రోడ్డు విస్తరణకు రూ.15.12కోట్లుమంజూరు, నారాయణాద్రి ఆస్పత్రి కూడలి నుండి తిరుచానూరు హైవేరోడ్డువరకు నాలుగులేన్ల రోడ్డు విస్తరణకు 13.29కోట్లతో టెండర్లు ఆమోదం, పుదిపట్ల నుండి వకుళమాత ఆలయం వరకు జాతీయ రహదారికి నాలుగు లేన్ల రోడ్డుకు 21.10కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్‌లో నూతన కార్డియో న్యూరోబ్లాక్ నిర్మాణానికి74.24 కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్ఆస్పత్రికి దశల వారీగా రూ. 197కోట్ల అనుమతికి ఆమోదం తెలపడం వంటివి ప్రధానంగా విజిలెన్స్ దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ●

సహజంగానే కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించి అధికారంలో ఉన్న ప్రభుత్వాల మంత్రులు,ఎంపిలు,ఎంఎల్‌సిలు, ప్రజాప్రతినిధులు, రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు తమవారికి,అనుచరులకుసిఫార్సు లేఖలు జారీ చేస్తారు. ఈ సిఫార్సు లేఖలపై స్వయంగా మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చిన సమయంలో ఆరు మందినుండి పదిమంది వరకు వారికుటుంబసభ్యులు, బంధువులు, అనుచరులను అనుమతిస్తుంటారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఇందుకు భిన్నంగా మంత్రులు తమతోబాటు ఇరవై,ముప్పయి మందివరకు తీసుకువచ్చి విఐపి బ్రేక్ దర్శనాలు చేయించిన సందర్భాలు ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో మంత్రులు దర్శన టిక్కెట్ల చిట్టాను ఇప్పటికే విజిలెన్స్అధికారులకు టిటిడి అందించింది. వీటిపై విచారణ జరిపి, అక్రమాలపై నిగ్గుతేల్చేపనిలో నిమగ్నమయ్యారు. మాజీమంత్రులపై దర్శనాల టిక్కెట్ల అమ్మకాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏకంగా ఉమ్మడిచిత్తూరుజిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తిరుమలను రాజకీయాలకు వాడుకున్నారని జనసేన నేతల ప్రధాన ఆరోపణలు. ఇందుకు సంబంధించి ఆధారాలు కూడా ప్రభుత్వ విజిలెన్స్ అధికారులకుటిటిడి అధికారులు అందించారు. ఇలాఅన్ని అక్రమాలపై విజిలెన్స్ అధికారుల బృందం సమగ్ర విచారణ చేపట్టే దిశగా అడుగులు వేస్తోంది. టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులకు 35 టిక్కెట్లుపైగానే కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి.విఐపి బ్రేక్‌దర్శనాలతోబాటుసుపథం టిక్కెట్లు పై కూడా ప్రభుత్వ విజిలెన్స్ అధికారులు ఫోకస్ పెట్టారు.కొందరు ప్రముఖులకు కోటాతో సంబంధం లేకుండా దర్శన టిక్కెట్లు జారీఅయినట్లు అదనపు ఇఒ, తిరుమలజెఇఒ ఇద్దరు ముఖ్య అధికారులు వెల్లడించినట్లు తెలుస్తోంది. దేవుని ముందు తప్పుచేసిన ,అక్రమాలకు పాల్పడిన వారికి శిక్ష తప్పదనే వ్యాఖ్యలు విజిలెన్స్అధికారుల నోటినుండే వెలువడటం కొసమెరుపు.

# వంతెన 'మాయ'!

ఎ.వి.వి ప్రసాద్

ఒకటి.. రెండు..మూడు.. పది.. పదమూడు ఇవి సాధారణ అంకెలు కావు. కూలిన వంతెనలు. బీహార్‌లో గత మూడు వారాల్లోను వంతెనల బీభత్సం పరాకాష్టకు చేరుకుంది. ప్రాణనష్టం పెద్దగా లేకపోయినా, వంతెనకూలడమంటే భారీఆర్థిక నష్టమే. ఇన్ని వంతెనలు ఎలా కూలు తున్నాయన్నదే దేశంలో అందరి సందేహం. ఎక్కడైనా, ఎప్పుడైనా ఓ వంతెన కూలితేనే ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. ఎంతో బాధ్యతగా చేసే నిర్మాణం అది.ముఖ్యంగా నదులపై నిర్మించే వంతెనలు మరింత జాగ్రత్తగా, మరింత బాధ్యతతో చేయవలసి ఉంటుంది.కానీ బీహార్‌లో ఎప్పుడూ లేని విధంగా వరుసగా బ్రిడ్జిలు కూలిపోతున్నాయి. నితీశ్‌కుమార్ ప్రభుత్వం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది గాని, జరుగుతున్న నష్టాన్ని నివారించలేకపోతోంది. ఒక్క సరన్ జిల్లాలలోనే కేవలం 24 గంటల్లో మూడు వంతెనలు కుప్పకూలాయంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉన్నదో అర్థమవుతుంది. జులై మూడవ తేదీన ఒక్కరోజులో మూడువంతెనలు కూలిపోవడం వార్త విని దేశ ప్రజలంతా కూడా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అసలు బీహార్‌లో ఏం జరుగుతోందనే ప్రశ్న అందరి నుండి వినిపించింది.అప్పటికే రెండు వారాలలో తొమ్మిదివంతెనలు ఒక దాని తర్వాత మరొకటి కూలిపోయాయి. రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాలవల్ల వంతెనలు కూలిపోతున్నాయని అధికారులు చెబుతున్నమాట కంటి తుడుపునకు పనికి వస్తుందిగాని వాస్తవం కాదని అర్థమవుతూనే ఉంది. సరన్ జిల్లాలో కూలడానికి ముందు జనతా బజార్,లహ్లద్‌పూర్ ఏరియాల్లో రెండు వంతెనలు పడిపోయాయి.ఈ జిల్లాలో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నమాట నిజమే అయినావంతెనలు కూలిపోయేంత భారీకాదు. మధుబని, అరారియా, తూర్పు చంపారణ్, కిషన్ గంజ్ జిల్లాల్లో కూడా పది వంతెనలు కూలిపోయాయి. రాష్ట్రంలోని అన్ని పాతబ్రిడ్జిల పరిస్థితిపై ప్రభుత్వం సమీక్షకు ఆదేశించింది కానీ అదిచేతులు కాలాక ఆకులుపట్టుకోవడం వంటిదే.ఇంజినీర్ల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే వారధులు కూలుతున్నాయనేది సుస్పష్టం. గండకీ నదిపై ఆరువంతెనలు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోతుంటే అది ఏదోసాధారణ విషయమే అన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరించడం నిజంగా విడ్డూరమే. వంతెనలు చాలా పాతకాలానివి, అందుకే కూలిపోయాయంటూ బీహార్ అదనపు ప్రధానకార్యదర్శి చైతన్య ప్రసాద్ చేసిన వ్యాఖ్యమరింత ఆశ్చర్యం కలిగించింది. వాటిలో కొన్ని30యేళ్ల క్రితం నిర్మించినవే.అంటే కాలదోషం పట్టిన వంతెనలేమీ కావు. 80యేళ్లక్రితం నిర్మించినవి మూడు వంతెనలున్నాయి. వాటి పునాదులు క్షీణించడం వల్ల కూలిపోయాయంటే అర్థం ఉంది. కానీ30యేళ్లకే వంతెనలు కూలడం చాలా ఆందోళనకర విషయం.సరన్ జిల్లా లో కూలిన వంతెనల వల్ల దాదాపు 150 గ్రామాలకు లింకులు తెగిపోయాయి. రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. ఈ వంతెనలు పునర్నిర్మించడానికి మళ్లీ కొంతకాలం పడుతుంది.ఈలోగా అక్కడి ప్రజలు ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లలేక నానా అవస్థలు పడవలసివస్తుంది.ముఖ్యంగా సరకురవాణా స్తంభించిపోయి తీవ్ర ఆర్థికనష్టం కూడా వాటిల్లుతుంది. తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించిన, నిర్మాణ ఇంజినీర్ అయిన నితీశ్‌కుమార్‌కు వంతెనల నష్ట ఎందుకు స్ఫూర్తించలేదో అర్థంకాని విషయం.నదులుఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇటువంటి ముప్పు మరింతవాటిల్లే అవకాశంకూడా ఉంది. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు ఎక్కడెక్కడ ఉన్నాయి. వాటి పరిస్థితి ఏమిటి?అనే విషయం ఇప్పటికైనా అంచనా వేయవలసిన అవసరంఉంది. బీహార్ ఇంజినీరింగ్ సర్వీసెస్ అసోసియేషన్ కూడా వంతెనలనష్టం గురించి స్పష్టమైన అంచనాలు చెప్పలేకపోవడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. నాలుగు వంతెనలు కూలిన తర్వాత కళ్లు తెరిచిన అసోసియేషన్ అటువంటి కూలిపోయే దశలోఉన్న బ్రిడ్జిల గురించిసర్వే జరుపుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.అయితే ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు సంబంధిత వ్యక్తులు,సంస్థలు ఏవో ప్రకటనలు చేయడం గాక నిర్దిష్టమైన ప్రణాళిక ఏం రూపొందిస్తున్నారో ప్రజలకు తెలియచేయవలసి ఉంది. ప్రతి నిర్మాణానికి ఒక తుదిగడువు ఉంటుందన్నదినిజమే అయినా,అది స్పష్టంగా తెలియకపోవడంవల్ల ఇటువంటి ముప్పు ఏర్పడుతున్నట్లుగా అర్థమవుతున్నది. ముఖ్యంగా వంతెనల వంటి కీలక కట్టడాలు ఉన్నచోట అవి ఎప్పుడు నిర్మించాలో శిలాఫలకంపై ఉంటుంది గాని, దాని 'జీవితకాలం' ఎంతో తెలిసే సూచికలేవీ ఉండవు.'ఎక్స్‌పైరీ డేట్' తప్పని సరిగాఉంటే తప్పఆ బ్రిడ్జి ఎంతకాలం సరిగా పని చేస్తుందో తెలియదు. బ్రిడ్జిలపై వాటి జీవితకాలం తెలిపే సంఖ్యలు వేయడం ఇప్పటికైనా చాలా అవసరమని గుర్తించాలి. బ్రిడ్జిలు కూలిపోవడం అప్పుడప్పుడు అక్కడక్కడ వినిపించేదే అయినా బీహార్‌లోని పరిస్థితి మాత్రం ఎక్కడా ఉండదనే చెప్పాలి. కొన్ని బ్రిడ్జిలు 'ఐకానిక్'గా నిర్మిస్తూంటారు. శతాబ్దాల చరిత్రకూడా వాటికి ఉంటూంటుంది. కోల్‌కతాలోని హౌరా బ్రిడ్జి వంటి నిర్మాణాలు అటువంటివే. 1977-2017 మధ్యమనదేశంలోనే దాదాపురెండువేల బ్రిడ్జిలు కూలిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి.అయితే వాటిలో నదులపై కూలిపోయినవి తక్కువే. చాలా పాతబ్రిడ్జిలు పటిష్టంగాఉంటే,కొన్ని కొత్తబ్రిడ్జిలు కూలిపోతున్నాయి.అంటే లోపంనిర్మాణ ప్రక్రియలోనే ఉన్నరనే విషయం స్పష్టమవుతుంది. ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్న ప్రకారం బ్రిడ్జి డిజైన్‌లో లోపాలవల్లే కూలిపోతున్నాయనీ,నాణ్యత కలిగిన సిమెంటు కాంక్రీటు ఉపయోగించకపోవడం వల్ల ఆబ్రిడ్జిలు జీవితకాలంముందుగానే పూర్తవుతున్నదనీ తెలుస్తోంది. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపితేనే ఆ 13బ్రిడ్జిలుఎందుకు కూలిపోయాయో తెలుస్తుంది.బీహార్‌లో వరదలకు గురయ్యే ప్రాంతం 73 శాతం ఉన్నందున ఆలస్యం చేయకుండా మొత్తం బ్రిడ్జిల సర్వేజరిపించవలసిన అవసరం ఉంది.ఎన్ని బ్రిడ్జిల జీవితకాలం ఎంత?వాటిలో ఎన్ని బ్రిడ్జిలు 'ఎక్స్‌పైరీ డేట్' ఇప్పటికే పూర్తయిందనే విషయంపై ప్రభుత్వం ఒక శ్వేతపత్రం విడుదల చేస్తేఇంకా మంచిది. రాష్ట్రంలో పరిస్థితి ఎంతగా క్షీణించిందో అందరికి అర్థమవుతుంది. ●



కూలిన వంతెన

# ఎన్నికల్లో మాక్రాన్‌కు ఎదురుగాలి..

గన్ని మోహన్

పార్లమెంటును రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు చేదు అనుభవం ఎదురయింది. 577 స్థానాలున్న పార్లమెంటు దిగువసభకు జరిగిన ఎన్నికల్లో మాక్రాన్ పార్టీ లా రిపబ్లికన్ ఎన్ మార్చే ఊహించని విధంగా వెనుకబడింది. కొత్తగా వచ్చిన లెఫ్ట్‌కూటమి అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంది. అధికారం కావాలంటే ఫ్రాన్స్‌లో ఏ ఒక్కపార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయిలో మెజార్టీ రాలేదు. దీనితో విధిగా భావసారూప్యత ఉన్న పార్టీలతో జతకట్టాల్సిన పరిస్థితి పశ్చి ఐరోపా దేశంలో నెలకొంది. ఫ్రెంచ్ రాజకీయ వ్యవస్థనుప్రక్షాళన చేసే కార్యాచరణలో ఈసారి మాక్రాన్‌కు ఈ ఎన్నికలు అతిపెద్ద షాక్ ఇచ్చాయనే చెప్పాలి. రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో న్యూపాపులర్ ఫ్రంట్ కూటమికి 182 స్థానాలు లభిస్తే ఎన్‌సెంబుల్ అలయన్స్‌కు 163 స్థానాలు వచ్చాయి. నేషనల్ ర్యాలీ ఇతర మిత్ర పక్షాలకు 143 స్థానాలు రాగా ఇతర రైట్‌వింగ్ పార్టీలకు 68, ఇతర వామపక్ష పార్టీ అభ్యర్థులు 11 మంది, స్వతంత్రులుగా మరో పది మంది గెలిచారు. ఎన్నికల్లో ఈసారి ప్రజలు వామపక్ష కూటమికే పట్టంకట్టారని ఫలితాలు స్పష్టంచేస్తున్నాయి.అదే 2022లో జరిగిన ఎన్నికల్లో అయితే మాక్రాన్ ఆధ్వర్యంలోని ఎన్సెంబుల్‌కు 245 స్థానాలు వచ్చాయి. ఎన్‌పీఎఫ్‌కు 131స్థానాలు నేషనల్ ర్యాలీకి 89,ఇతరులు 112 స్థానాలు గెలిస్తే ఈసారి ఫలితాలుతారుమారు అయ్యాయి. మాక్రాన్ ప్రస్తుతం అతిపెద్ద ఐరోపాదేశాన్ని అనిశ్చితిలోకి,అస్థిరతలోనికి నెట్టివేసారన్న విమర్శలు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు ఫ్రాన్స్‌లో మిన్నంటాయి. సామాజిక అన్యాయం జరుగుతోందని, అధ్యక్షుడు కేవలం సంపన్న వర్గాల అధ్యక్షుడుగానే కొనసాగుతున్నారన్న అపవాదులు పెరిగిపోయాయి.అంతేకాకుండా సామాన్యులకు అందుబాటులో ఉండేందుకు ఇష్టపడని నేతగాను, అహంకారి అన్న విమర్శలు ఎదుర్కొన్నారు. మరోవైపునుంచి వామపక్ష కూటమి ఇదే అదునుగా ఎన్నికల్లో మాక్రాన్ కూటమిని కార్మిక హక్కులు పరిరక్షణకు ఏమాత్రం కృషిచేయడం లేదని, కార్మికవ్యతిరేక పార్టీ అంటూ ప్రచారం చేసి ఓట్లు రాబట్టుకోగలిగింది. దీనికితోడు ఇటీవల జరిగిన యూరోపియన్ పార్లమెంటరీ ఎన్నికల్లో కూడా అధ్యక్షుడు తనఆధిక్యత చూపించలేకపోయారు.దీనికితోడు ఒకస్పష్టమైనవ్యూహం లేకుండానే పార్లమెంటును రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు రావడం మాక్రాన్‌చేసిన అతిపెద్దతప్పిదంగా ఆదేశంలోని రాజ్యాంగ నిపుణులు చెపుతున్నారు.ఆనాడు కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొన్న ఫ్రాంకోయిస్ హాలెండీపైగెలిచిన మాక్రాన్ ఫ్రాన్స్‌పాలనపై తన పట్టును పెంచుకున్నా ఎన్నికల్లో నిరూపించుకోలేకపోయారన్నది ఆయన పార్టీవాదన. అందువల్లనే రెండోవిడత ఎన్నికలు ముగిసిన వెంటనే మాక్రాన్ సెంట్రిస్ట్ కూటమి, లీపెన్‌కు చెందిన ఫార్ రైట్ పార్టీనేషనల్ ర్యాలీని వెనక్కినెట్టి వామపక్ష సంకీర్ణం ఎన్ఎఫ్‌పి అగ్రస్థానంలోకి వచ్చింది. ఎన్ఎఫ్‌పి అధినేత జీన్‌లుక్ మెలన్షన్ ఇక అధికారం తమదేనంటూ ప్రజలనుద్దేశించి సందేశం కూడాఇచ్చారు. ప్రస్తుతపరిస్థితుల్లో తీవ్రంగా పోటీపడిన మూడు కూటముల్లో దేనికీ స్పష్టమైన మెజార్టీరాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు 289సీట్లు అవసరం అవుతాయి. ఈపరిస్థితుల్లో ఏ ఒక్కపార్టీకూడా సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేయలేని ఫలితాలు వెలువడ్డాయి.ఎన్‌పిఎఫ్ తనకు182సీట్లు వచ్చినా తప్పనిసరిగాఅటు మాక్రాన్ లేదా నేషనల్ రాలీ మద్దతుఅనివార్యం అవుతున్నది.లేదా ఇతరులుగా వచ్చిన 89స్థానాల్లోని ప్రతినిధులను మచ్చికచేసుకుంటేన్యూపాపులర్ ఫ్రంట్ కచ్చితంగా అధికారంలోకి వచ్చేస్తుంది. ఆదిశగానే ఈ వామపక్ష కూటమి నేత జీన్‌లుక్ మెలన్షన్ పావులు కదుపుతున్నారు. ఒకవేళ మాక్రాన్ పార్టీకూడా ఇతర ఇదే 89 మందితో చేతులు కలిపేందుకు ప్రయత్నిస్తే మళ్లీ అధికార కూటమికి పగ్గాలు దక్కుతాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లోఫ్రాన్స్‌లో తమపాలన షురూచేయాలన్న లక్ష్యంతోనే వామపక్ష కూటమి పావులు కదుపుతోంది. అందువల్లనే జీన్‌లుక్ తానే ప్రధాని అవుతాననికూడా ప్రకటించేసుకున్నారు.ఈ ఎన్నికల ఫలితాలను బట్టిచూస్తే ఫ్రాన్స్ పౌరులు మార్పును కోరుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది. అయితే భిన్న వాదనలతో కూడిన ప్రజానీకం తమతమ ప్రాధాన్యతలు నెరవేర్చే కూటములకే ఓట్లు వేసినట్లు ఈ హంగ్‌ఫలితాలు స్పష్టంచేస్తున్నాయి. యూరోపియన్ సానుకూల వాదంతో తన నిరంతర దౌత్యసంబంధాల కృషితో అంతర్జాతీయంగా ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించిన మేక్రాన్‌కు ఈ ఎన్నికల్లో గట్టి షాక్ తగిలిందనే చెప్పుకోవాలి.తనహయాంలో ఎక్కువగా బిజినెస్ ఫ్రెండ్లీ విధానాలను అనుసరించి ఫ్రాన్స్ ఆర్థిక వ్యవస్థను వృద్ధిలోకి తెచ్చే కార్యాచరణ ఎక్కువ అవలంభించారు.వాస్తవానికి ఫ్రాన్స్‌లో సంకీర్ణ ప్రభుత్వాలు సాంప్రదాయం కాకపోయినా రాజకీయ అస్థిరతను అధిగమించేందుకు అనివార్యం అవుతోంది.ఐరోపాకూటమిలోని 27దేశాలతోసొంతంగా రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, వాణిజ్య, ఆర్థికసంస్కరణలు తీసుకువస్తే చైనా, అమెరికాలతో మరింతగాపోటీపడవచ్చన్న భావనతో ఆయనఐరోపా సానుకూలవాదాన్నే అనుసరించారు.ఐరోపావ్యవహారాలు,రక్షణవ్యవస్థ,విదేశాంగ విధానాల్లో ఫ్రెంచ్ రాజ్యాంగం అధ్యక్షునికి కొన్ని విచరక్షణాధికారాలు దఖలుపరిచింది. మాక్రాన్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలతో నిరుద్యోగం పది నుంచి 7.5శాతానికి దిగివచ్చింది. విదేశీ పెట్టుబడులు కూడా ఫ్రాన్స్‌కు దండిగానే వచ్చిపడ్డాయి. 2017లో మొదటిసారి ఎన్నికయిన మాక్రాన్ 2022లో తన ప్రధాన ప్రత్యర్థి మరైన్ లీపెన్‌ను అధ్యక్ష ఎన్నికల్లో ఓడించి మళ్లీ పగ్గాలుచేపట్టారు.కానీ పార్లమెంటులో మెజార్టీ లేనందున రిటైర్‌మెంట్ వయసును 62నుంచి 64ఏళ్లకు పెంచాలన్న ప్రతిపాదనను నెగ్గుకురాలేకపోయారు. ప్రజల నుంచి వెల్లువెత్తిన నిరసనప్రదర్శనలే మాక్రాన్ పార్టీకి నేషనల్ అసెంబ్లీలో కొంతమేర సీట్లు తగ్గడానికి కారణమైందని చెప్పాలి. ●




ఇమ్మాన్యుయేల్ మాక్రాన్

# యువత భవిష్యత్తుకు కార్యాచరణ ఎక్కడ?

చిట్టెడ్డి కృష్ణారెడ్డి

గత రెండు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల యువకులు ఉపాధి కోసం నాణ్యమైన జీవన విధానం కోసం ఎదురు చూపులు చూస్తూనే ఉన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ అనేక అవస్థలు పడుతూ డిగ్రీలు పొందినప్పటికీ వారి భవిష్యత్తుకు దారి చూపే మార్గాలు లేకపోవడంతో యువత నిరాశ నిస్పృహలకు, మానసిక ఆందోళనకు నిరంతరం గురవుతున్నారు. లక్షల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ రాష్ట్ర ఆర్థికఖజానాను సమతుల్యత విధానంలో ఖర్చు చేయడంలో విఫలమై, ఉద్యోగాలు భర్తీ చేస్తే జీతాలకు నిధుల కొరత ఏర్పడుతుందని భయంకూడా ప్రభుత్వానికి ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ యువశక్తిని రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకునే విధంగా ఉపాధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి యువతకు ప్రోత్సాహాన్ని ఇచ్చినట్లయితే నిరుద్యోగ సమస్య పరిష్కరించడమే కాకుండా రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధికి మెరుగైన అవకాశాలు ఉండేవి. నేడు నిరుద్యోగులు కథనరంగమై పల్లెపల్లెనా, పట్టణాలలో ఉద్యమిస్తున్నప్పటికీ, వాటికి రాజకీయ రంగు పులిమి నిరుద్యోగ సమస్యను చాలా తేలికగా, పక్కదారి పట్టిస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలోనూ నిరుద్యోగులు కదంతొక్కినా తగిన ఫలితం దక్కలేదు. నేడు స్వరాష్ట్రంలో సైతం అదేపరిస్థితి దాదాపుగా ఉండటంనిరుద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ రెండు దశాబ్దకాలంలో ఉన్నత చదువులు చదివిన మొదటితరం యువకులు, సరైనఉపాధి లభించకపోవడంతో, విద్యావ్యవస్థపైనే ప్రతికూల అభిప్రాయాన్ని ఏర్పరచుకునే ప్రమాదం కనబడుతోంది. అంతేకాకుండా రాబోయే తరాలు కూడా, ఉన్నత విద్యలను చదవడానికి ఆసక్తి చూపించకుండా వెనుకబడిపోయే పెను ప్రమాదం సైతం లేకపోలేదు. కావున ఉపాధి కల్పన కోసం ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్‌తోపాటు ప్రైవేట్ ఉద్యోగాల కల్పన విషయంలోనూ, స్వయం ఉపాధి కల్పన విషయంలోనూ,ఒక దీర్ఘదర్శిని ప్రణాళికను ప్రజలముందు అత్యంత వేగంగా తీసుకురావాల్సిన అవసరం ప్రభుత్వంపైన ఉంది. నిరుద్యోగ యువత కేవలం పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో సైతం భారీ సంఖ్యలో ఉన్నారు. వారందరికీ మార్కెట్ అనుగుణంగా స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి వ్యాపార రంగంలో భాగస్వామ్యమయ్యే విధంగా సహాయ సహకారాలు అందించినట్లయితే ఉపాధి అవకాశాలు చాలా మెరుగుపడతాయి. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కొత్తరాష్ట్రం అనేక సవాళ్లు అనే వాదంతో నిరుద్యోగ సమస్యకు పరిష్కారంచూపించడం,వాయిదా వేయడం జరిగింది. ఆ తర్వాత సైతం జిల్లాల పునర్విభజన ద్వారా ఈ ప్రాంత వాసులకు, పాత ఉద్యోగులతోపాటు మరికొన్ని కొత్తఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అన్న ఆనందంతో ఉద్యోగుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంది. కానీ ఆ తర్వాత కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఒకవైపు, న్యాయ పరమైన చిక్కులు మరోవైపు ఎదురు కావడంతో, నిరుద్యోగుల బతుకులు చిధ్రం అయ్యాయి. గత పాలకుల వైఖరిపై విరక్తితో ప్రత్యామ్నాయ నాయకత్వానికి మద్దతు తెలిపి, కొత్త ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి నేడు అది కొలువు దీరినప్పటికీ, ఆ నిరుద్యోగులకు నేటికీ సరైన భరోసా లేక ఆందోళన పడుతున్న వైనం నేడు కళ్లముందు కనబడుతోంది. నిరుద్యోగ సమస్యను ముందుండి నడిపించే నాయకులకు రాజకీయ ఉద్యోగాలు వచ్చాయి కానీ, నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాకపోవడం చాలాబాధాకరం. అన్ని రాజకీయ పక్షాలు గత రెండు దశాబ్దాలుగా నిరుద్యోగుల సమస్యను రాజకీయం చేసి, పాలకపక్షంపై వ్యతిరేక వైఖరిని తీసుకు వచ్చి, లబ్ధి పొందడానికి మాత్రమే చేసినట్టుగా ఆ పోరాటాల ఫలితాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలు గరిష్టంగా దాదాపు రెండు లక్షల మందికి మాత్రమే ఉపాధిని కల్పించగలవు అన్నది కఠోరమైన వాస్తవం. కానీ నేడు దాదాపుగా 35 నుంచి 40లక్షలపైగా నిరుద్యోగులు ఉపాధి కోసం ఎదురు చూస్తున్న వైనం కళ్లముందు కనబడుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే జీవితాలకు భరోసా నివ్వగలుగుతాయనే నమ్మకాన్ని బలంగా నాటుతూ, లక్షలాది మంది యువకుల యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను ఎప్పటికప్పుడు భర్తీచేస్తూ, ఉద్యోగాలు కల్పించడంతోపాటు, మిగిలిన లక్షలాది మందికి స్వయం ఉపాధితో, వ్యవస్థాపకులుగా మారడానికి అవసరమైన సహాయసహకారాలను పెద్దఎత్తున అందించాల్సిన అవసరం ఉంది. వ్యవస్థాపకులుగా కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టడానికి, ఆలోచనలకు అంకురార్పణ చేయడానికి, అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చడంలోనూ, అవగాహన, ప్రోత్సాహకాలను అందించడంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచన కానీ, ఒక విధానం కానీ లేకపోవడం చాలా బాధాకరం. నిరుద్యోగులునేడు ఉద్యోగాల క్యాలెండర్ను విడుదల చేసి ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరుతున్నప్పటికీ, పాలకపక్షం ఇది ఒక రాజకీయమైన సమస్యగానే చూడటం వల్ల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుంది. రెండు దశాబ్దాల కాలంలో యువత వయసు కొవ్వొత్తిలా కరిగిపోతూ,ఆనాటి యువకులు, నేడు మధ్యవయసు దాటి, నిరాశ నిస్పృహలతో చాలీచాలని బతుకులను వెళ్లదీస్తూ కడు దయనీయ పరిస్థితిని ఎదుర్కోవడానికి, రాజకీయ పరిస్థితులే కారణాలు అనటంలో ఎటువంటి సందేహం లేదు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఆచరణయోగ్యమైన క్యాలెండర్‌ని యువతకు అందిస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం వివిధ రంగాల్లో అవలంభించే విధంగా అవసరమైన కోర్సులను అభివృద్ధి చేసి, చిన్న నగరాలలో సైతం శిక్షణ తరగతులను నిరుద్యోగ యువతకు అందించేవిధంగా కార్యక్రమాలను చేయవలసిన అవసరం ఉంది. తదనుగుణంగా రాష్ట్ర యువశక్తికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందిస్తూ యువకులను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడానికి హైదరాబాద్ నగరంలో 'టీ హబ్', మహిళల వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దడానికి 'వీ హబ్' లాంటి వాటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, నిరుద్యోగ యువకులలో అవగాహన కల్పిస్తూ, వారి ఆలోచనలకు పదును పెట్టుకోవడానికి పెద్దఎత్తున సహకారాన్ని అందించినట్లయితే, నిరుద్యోగ సమస్య తీరడమే కాకుండా రాష్ట్ర ప్రగతిలో కీలకపాత్ర పోషించడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో ప్రతి ద్వితీయ శ్రేణి నగరాల్లో సైతం వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలలో శిక్షణా కేంద్రాలను పెద్దఎత్తున ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అదే విధంగా మార్కెట్లో ఉపాధి అవకాశాలను కల్పించగలిగే కోర్సులను గుర్తించి పల్లెల్లో ఉన్న నిరుద్యోగులు సైతం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి మెరుగైన జీవితాన్ని పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర యువకుల యువశక్తిని రాష్ట్ర పరిస్థితుల్లో భాగస్వాములను చేయాలంటే ద్వితీయ శ్రేణి నగరాల్లో సైతం అంకుర పరిశ్రమలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ ఔత్సాహికులైన యువకులకు ప్రోత్సాహాన్ని, సహాయ సహకారాలను అందించినట్లయితే రాష్ట్ర రూపురేఖలతోపాటు ఈ ప్రాంత ప్రతిబిడ్డ ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోవడానికి ఆస్కారం ఉంటుంది. దాదాపుగా అరకోటికి దగ్గరగా చేరుకుంటున్న నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు ప్రైవేట్, స్వయం ఉపాధిపై స్పష్టమైన విధానాన్ని గనుక అమల్లోకి తెచ్చినట్లయితే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ●



# లెఫ్టినెంట్ గవర్నర్‌కు మరిన్ని అధికారాలు

## జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణలు




న్యూఢిల్లీ,జులై 13: జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి కేంద్ర హోంశాఖ సవరణలు తెచ్చింది. కొత్త సవరణలతో లెఫ్టినెంట్ గవర్నర్‌కు మరిన్ని అధికారాలు దఖలుపడతాయి. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈ సవరణలకు తన ఆమోదం తెలిపారు. జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్ 55 (34 ఆఫ్ 2019) ప్రకారం గవర్నర్‌కు కొన్ని ప్రత్యేక అధికారాలు ఇవ్వారు. ఈసవరణలకు ఎలాంటి ప్రభుత్వ శాఖల ఆమోదం అవసరం లేదని, ఆర్థికశాఖ, పోలీస్, పబ్లిక్ ఆర్డర్ ఆలిండియా సర్వీస్, అవినీతి నిరోధక శాఖలు వంటివి ఇకపై లెఫ్టినెంట్ గవర్నర్ విచక్షణతోనే పనిచేయాల్సి ఉంటుంది. అలాగే అడ్వకేట్ జనరల్, ఇతర న్యాయాధికారులను నియమించేందుకు అడ్వకేట్ జనరల్‌కు కోర్టు వ్యవహారాల్లో సహకరించేందుకూను కొన్ని నియామకాలకు ఈ చట్టం సవరణలు తెచ్చింది. చీఫ్ సెక్రటరీ ద్వారా లెఫ్టినెంట్ గవర్నర్‌కువెళ్లే ప్రతి ఫైలు ఇకపై ఎల్జీ అనుమతితోనే అమలుకువస్తుంది. అలాగే రూల్42బి ప్రకారం ఇక ఏవిధమైన ప్రాసిక్యూషన్ అయినా సరే ప్రధాన కార్యదర్శి ద్వారా లెఫ్టినెంట్ గవర్నర్‌కు వచ్చిన తర్వాత ఎల్జీ ఆమోదంతోనే నిర్వహిస్తారు. జైళ్లు, డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ వ్యవహారాలు పాలనా కార్యదర్శి ఎల్జీకి నివేదిస్తారు. ఇక అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులు ఆలిండియా సర్వీస్ అధికారుల నియామకాలు బదిలీలు అన్ని కూడా ప్రతిపాదనలు లెఫ్టినెంట్ గవర్నర్‌ద్వారానే జరుగుతాయి. ఇక ఇంతకుముందు 2020 ఆగస్టు 27వ తేదీ గెజిట్‌లో ప్రచురించిన నియమనిబంధనలు అన్నీ యధాతథంగా అమలవుతాయని, ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 28వ తేదీ తెచ్చిన సవరణలు కూడా లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలోనే అమలవుతాయని హోంశాఖ తెలిపింది.

# జమ్ముకాశ్మీర్ మాజీ సిఎంల గృహనిర్బంధం



శ్రీనగర్, జులై13: జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తిని గృహనిర్బంధం చేసినట్లు ఆమె ఆరోపించారు. కాశ్మీర్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మజార్ ఏ షుహదాను సందర్శించకుండా తనను అడ్డుకునేందుకే ఈ గృహనిర్బంధం అని ఆమె ఆరోపించారు. మజార్ ఏషుహదాను సందర్శించకుండా హౌస్ అరెస్టుచేసారని, మరోసారి మా ఇంటి గేటుకు తాళాలు వేసారన్నారు. కశ్మీర్ ప్రజల స్ఫూర్తిని అణిచివేయలేరనడానికి అమరవీరుల త్యాగాలే నిదర్శనమన్నారు. వారికి నివాళులర్పించడాన్ని నేరంగా పరిగణిస్తున్నారన్నారు. ఈచర్యల ద్వారా మన హక్కులు గౌరవాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేయాలనే మా సంకల్పాన్ని మరింత బలపరుస్తాయని సోషల్‌మీడియాలో ముఫ్తీ పోస్టు చేసారు. తాళం వేసి ఉన్న తన ఇంటి గేటు ఫొటోను కూడా ఆమె పోస్టుచేసారు. మరోవైపు మాజీ సీఎం నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లాకూడా గృహనిర్బంధంలో ఉన్నట్లు తెలుస్తోంది. అమరవీరులకు నివాళులర్పిం చేందుకు వీలు కల్పించకుండా అడ్డుకుంటున్న పోలీసుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. 1931లో మహారాజు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన 22 మంది నిరసనకారులు నాటి సైన్యం చేతిలోప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలకు గుర్తుగా కాశ్మీర్‌లో మజార్ ఏ షుహదానును ఏర్పాటుచేసారు. ఈనెల 13న అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకుంది.



## ఎయిమ్స్‌నుంచి రాజ్‌నాథ్ సింగ్ డిశ్చార్జి

న్యూఢిల్లీ, జులై 13: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఎయిమ్స్ వైద్యులు శనివారం డిశ్చార్జి చేసారు.రెండురోజులక్రితమే ఆయనకు వెన్నునొప్పి అధికం అయిందన్న సమస్యతో ఎయిమ్స్‌లో చేరారు. ఎయిమ్స్ మెడిసిన్ ఇన్‌ఛార్జి డా.రీమా దాదా ఆధ్వర్యంలో రాజ్ నాథ్‌సింగ్‌కు వచ్చిన వెన్నునొప్పిపై సుదీర్ఘ పరిశీలన పరీక్షలు చేసారని, అనంతరం ఇంటి వద్దనుంచే పని దులు వాడవచ్చని తేల్చారన్నారు. మంత్రిని శనివారం మధ్యాహ్నం రెండుగంటలకు డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. రక్షణమంత్రిని పాత ప్రైవేటు వార్డులో న్యూరోసర్జరీ విభాగానికిందకు వచ్చే వార్డులో రెండురోజులు క్రితం చేర్చారు. అప్పటి నుంచి ఆయన్ను ఆసుపత్రిలోనే ఉంచి చికిత్సలు జరుపుతున్నారు.


# కాంగ్రెస్ తప్పులు మనం చేయొద్దు

### బిజెపికి నితిన్‌గడ్కరీ హెచ్చరిక



పనాజీ, జులై 13: కాంగ్రెస్‌ని అధికారం నుంచి గద్దె దింపడానికి దారితీసిన తప్పిదాలను బిజెపి పునరావృతం చేయవద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ మేరకు ఆయన సొంత పార్టీని హెచ్చరించారు. భిన్నత్వం ఉన్న పార్టీ బిజెపి అన్న ఎల్‌కె అద్వానీ వ్యాఖ్యలను గుర్తు చేశారు. శుక్రవారం గోవాలో జరిగిన పార్టీ అత్యున్నత స్థాయి సమావేశంలో నితిన్ గడ్కరీ మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుల వల్లనే ప్రజలు బిజెపిని ఎన్నుకున్నారని తెలిపారు. 'కాంగ్రెస్ చేసిన పనిని మనం కొనసాగిస్తే, (అధికారంనుంచి) వారి నిష్క్రమణ, మన ప్రవేశం వల్ల ప్రయోజనం ఉండదు' అని అన్నారు. కాగా, తన గురువు, మాజీ ఉప ప్రధాని ఎల్‌కె అద్వానీ వ్యాఖ్యలను ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ ప్రస్తావించారు. 'మనది భిన్నత్వం ఉన్న పార్టీ' అని అద్వానీ చెప్పేవారు. ఇతరపార్టీలకంటే మనం ఎంత భిన్నంగా ఉన్నామో అర్థం చేసుకోవాలి' అని అన్నారు. మరోవైపు రాబోయే రోజుల్లో దేశంలో సామాజిక, ఆర్థిక సంస్కరణలు తీసుకురావడానికి రాజకీయాలు ఒకసాధనమని, పార్టీ కార్యకర్తలు ఇది తెలుసుకోవాలని నితిన్ గడ్కరీ తెలిపారు. సొంత రాష్ట్రమైన మహారాష్ట్ర రాజకీయాలను ఆయన ప్రస్తావించారు. కుల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని సూచించారు. 'ఈరోజే అనుసరిం కూడదని నేను నిర్ణయించుకున్నా. కుల ఆధారిత రాజకీయాలు చేయనోని ప్రజలకుచెప్పా. కులం గురించి మాట్లాడే వారికి బలమైన కిక్ వస్తుంది' అని అన్నారు. అలాగే అవినీతిరహిత దేశాన్ని సృష్టించడానికి సరైన ప్రణాళిక వేయాలని పార్టీకి పిలుపు నిచ్చారు.

## చాందిపుర వైరస్‌తో నలుగురు చిన్నారులు మృతి



హిమ్మత్‌నగర్, జులై 13: గుజరాత్‌లోని సబర్ కాంతజిల్లాలో చాందిపురవ ఐరస్‌సోకి నలుగురు పిల్లలుచనిపోయారు. మరో ఇద్దరు చిన్నారులు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. హిమ్మత్ నగర్‌జిల్లా కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో చిన్నారులకు చికిత్స అందుతోంది. చాందిపురవ వైరస్‌కేసుల్లో జ్వరం లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఆ వైరస్ సోకిన వారికి ఫ్లూ లాంటి లక్షణాలుకూడా ఉంటాయి. తీవ్రస్థాయి ఇన్‌సెఫలిటిస్‌కూడా వస్తుంది. దోమలు, పురుగుల ద్వారా ఆ వైరస్ వ్యాప్తి చెందుతుంది. ఆరుగురు చిన్నారులకు చెందిన రక్తపు నమూనాలను పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. ఆ శాంపిల్ ఫలితాలకోసం ఎదురు చూస్తున్నట్లు సబర్‌కాంత జిల్లా ఆరోగ్యశాఖ అధికారి రాజేసుతారియా తెలిపారు. ఈనెల 10వ తేదీన నలుగురు చిన్నారులకు చాందిపురవ ఐరస్‌సోకి మృతిచెందారని తొలుత హిమ్మత్ నగర్ ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు అనుమానాలు లేవనెత్తారు. ఆ పిల్లల లక్షణాలే మరో ఇద్దరిలో గమనించామని అన్నారు. చాందిపుర వైరస్‌వల్ల మృతిచెందినవారిలో ఒకరు సబర్‌కాంత్‌జిల్లా వాసి అయితే మరో ఇద్దరు ఆరావళిజిల్లావాసులున్నారు. నాల్గోచిన్నారి మాత్రం రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం చికిత్సపొందుతున్న ఇద్దరు కూడా రాజస్థానీయులే. రక్తజ్వరాత్మక వర్గంలో భాగంగా ప్రభావితప్రాంతాల్లో రెక్కల పరుగులను చంపాలని ఆదేశించడంతో ఇప్పుడు ఆ కార్యాచరణ ముమ్మరంగా సాగుతోంది.

# రూ.29వేలకోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ



ముంబయి,జులై 13: మహారాష్ట్రపర్యటనలో భాగంగా ముంబయి వచ్చిన ప్రధాన మంత్రి 29,400 కోట్ల రూపాయల విలువయిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. మహారాష్ట్ర దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని ఈసందర్భంగా ప్రభుత్వ పెద్దలను ప్రశంసించారు. లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్ టెన్షన్, 10,11 ఫ్లాట్‌ఫారాల విస్తరణవంటి పనులు కూడా వీటిలో ఉన్నాయి. థాణే బోరివాలి ప్రాంతాల్లో నిర్మించనున్న రెండు సొరంగాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అలాగే బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ గోరె గాంవ్ ములుండ్ లింక్ రోడ్డును కూడా ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులతో కనెక్టివిటీ పెరిగి గుతుందని నగర మౌలికవసతులు మరింతగా వృద్ధిలోకి వస్తాయన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే డిప్యూటీ సిఎంలు దేవేంద్రఫడ్నవీస్,అజిత్‌పవార్‌లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముంబయి పర్యటనతోనే ప్రధాని మోడీ సెంట్రల్ రైల్వే కల్యాణ్ యార్డు రీమోడలింగ్ పనులు, గతిశక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్‌కు తురభేలోను శంకుస్థాపనచేస్తారు. ఈ కార్యక్రమాలన్నిటినీ రిమోట్ ద్వారా కొనసాగించారు. గోరెగాంవ్‌లోని నెస్కో ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. రెండు సొరంగాల నిర్మాణానికే రూ.6300 కోట్లు ఖర్చువుతుందని తెలిపారు. వీటినిర్మాణం పూర్తయితే ప్రయాణసమయం 75 నిమిషాలనుంచి 25 నిమిషాలకు తగ్గుతుందని బిఎంసి అధికారులు చెపుతున్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధాని మోడీ ముఖ్యమంత్రి యువ కార్యపరికణ యోజనను కూడా ప్రారంభించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి 5600 కోట్ల రూపాయల నిధులు కేటాయించింది.

# స్వపక్షం వద్దంటున్నా బైడెన్‌కు విదేశీ నేతల మద్దతు




వాషింగ్టన్, జులై 13: అమెరికా అధ్యక్షరేసులో ఉన్న డెమొక్రాట్ అభ్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ వయసు ఎన్నికల్లో ఇప్పుడు కీలకంగా నిలిచింది. ఆయన దిగిపోవడమే మేలని స్వపక్షం నేతలే డిమాండ్ చేస్తుండటం గమనార్హం. ఈనేపథ్యంలో బైడెన్‌కు ప్రపంచ నేతలనుంచి మద్దతు లభించింది. మూడురోజులపాటు జరిగిన నాటో దేశాధినేతల సదస్సులో వారు ఆయన్ను గమనించారు. రేసు నుంచి బైడెన్ వైదొలగాలంటూ వస్తున్న విమర్శలపై బ్రిటన్ కొత్తప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ తమ అధ్యక్షుడుగా ఎవరు ఉండాలో అమెరికా ప్రజలు నిర్ణయించుకోవాలని, చర్చల సమయంలో ఆయన మంచి ఫామ్‌లో కనిపించారన్నారు. డిస్సర్‌లో భాగంగా బైడెన్‌తో చాలాసేపు మాట్లాడాను. బాధ్యతాయుతమైన అధ్యక్షుడిని చూసాని ఆయనకు తెలిసిన అంశాలపై మంచి స్పష్టతతో ఉన్నారన్నారు. కొన్ని సార్లు పొరపాట్లు జరుగుతుంటాయని, అలా నాక్కూడా జరిగాయన్నారు. భవిష్యత్తులో కూడా అలా జరగవచ్చని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అన్నారు. జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్ షూల్జ్ కూడా అదే తరహాలో స్పందించారు. మీరు ఒక వ్యక్తిని తదేకంగా గమనిస్తే ఆ పొరపాట్లు ఎక్కువ కనిపిస్తాయని ఆయన అవేమీ పెద్దవిష యాలు కావన్నారు. ప్రత్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌తో జరిగిన టివి చర్చలో తడబడిన బైడెన్ వాషింగ్టన్‌లో జరిగిన నాటో శిఖరాగ్ర సదస్సు సందర్భంగా కూడా తన పొరపాట్లు కొనసాగించారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అనబోయి ట్రంప్ అన్నారు. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని మిస్టర్‌ప్రెసిడెంట్ పుతిన్ అంటూ పరిచయం చేసారు. 81 ఏళ్ల వయసులో బైడెన్ మాన సిక సామర్థ్యం సన్నగిల్లుతోందని విమర్శలు వస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసు కున్నా యి.తాను రేసునుంచి వైదొలగనని ట్రంప్ ప్రమా దకరముప్పు అని తాజా ఎన్నికల ర్యాలీలో అమెరికన్ పౌరులకు బైడెన్ హితబోధలు చేసారు.

# పాక్ సుప్రీంకోర్టులో ఇమ్రాన్‌ఖాన్‌కు భారీ విజయం

## ఆయన పార్టీకి రిజర్వుడు సీట్ల అర్హత ఉందని ధర్మాసనం తీర్పు



ఇస్లామాబాద్, జులై 13: జైలులో ఉన్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు సుప్రీంకోర్టులో భారీ విజయం లభించింది. రిజర్వుడు సీట్లకు ఆయన పార్టీ.. పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పిటిఐ) అర్హులేనని శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కాజీ ఫైజ్ ఈసా నేతృత్వంలోని 13 మంది సభ్యుల ధర్మాసనం తీర్పు వెలువరించింది. పార్లమెంటు, ప్రొవిన్షియల్ అసెంబ్లీల్లో ఇమ్రాన్ పార్టీకి రిజర్వుడు సీట్లు కేటాయించకూడదంటూ పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ (ఇసిపి) తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపట్టింది. రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. సున్నీ ఇత్తెహాద్ కౌన్సిల్ (ఎస్‌ఐసి) చేసిన పిటిషన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఫిబ్రవరి 8న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గుర్తు బ్యాట్‌పై ఇసిపి నిషేధం విధించడంతో ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను పిటిఐ కోల్పోయింది. దీంతో ఇమ్రాన్ మద్దతుదారులు స్వతంత్రులుగా పోటీ చేసి నెగ్గారు. అనంతరం ఎస్ఐసి పార్టీలోకి చేరి కూటమిగా ఏర్పడ్డారు. అయితే పార్లమెంట్, ప్రొవిన్షియల్ అసెంబ్లీల్లో దామాషా పద్ధతిలో పార్టీలకు విధిగా ఇవ్వాల్సిన రిజర్వుడు సీట్లను ఎస్ఐసికి కేటాయించలేదు ఇందుకు ఎస్ఐసి అర్హత లేదని ఇసిపి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు సుప్రీం తీర్పుతో ఇక భారీ సంఖ్యలో ఇమ్రాన్ మద్దతుదారులు రిజర్వుడు సీట్ల ద్వారా పార్లమెంటు, ప్రొవిన్షియల్ అసెంబ్లీల్లోకి అడుగుపెడతారు. ఇది ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని సంకీర్ణ కూటమికి పెద్ద ఎదురుదెబ్బ.



# స్కైడైవింగ్ చేసిన గజేంద్ర సింగ్ షెకావత్

## 56 యేళ్ల వయసులో మంత్రి సాహసం

న్యూఢిల్లీ, జులై13: వరల్డ్ స్కై డైవింగ్ రోజున కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అరుదైన సాహసం చేశారు. 56 ఏళ్ల వయసులో ఆయన స్కై డైవింగ్‌చేశారు. భారతదేశంలో ప్రైవేటు రంగంలో మొట్టమొదటి స్కై డైవింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భాన్ని ఇలా సెలబ్రేట్ చేసుకున్నారు. భారత్‌తో పాటు ఈ ప్రపంచానికి ఈ రోజు అతి ముఖ్యమైనది. హర్యానాలోని నార్నౌల్‌లో ఈ కేంద్రం ఏర్పాటైంది. దేశ పర్యాటక శాఖ మంత్రిగా ప్రజలకు ఈ తరహా సదుపాయాలు అందుబాటులో ఉండడం నా బాధ్యత అని షెకావత్ అన్నారు. అలాగే తాను స్కైడైవింగ్ చేసిన చిత్రాలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. థ్రిల్‌ను నేను ఎంజాయ్ చేశాను. భారత పర్యాటక రంగం అంతర్జాతీయ వసతులను పొందుతున్నందుకు సంతోషంగా ఉంది అంటూ పోస్టు పెట్టారు. స్కై డైవింగ్ ఎంతో సాహసంతో కూడుకున్న ఓ విన్యాసం. మొదటి, రెండో ప్రపంచ యుద్ధంలో సైనికులు అవసరాన్ని బట్టి పారాచూట్ జంప్ చేసేవారు. ఇటీవలి కాలంలో సామాన్యులు సైతం స్కైడైవింగ్ చేస్తున్నారు.

# హమాస్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించిన అర్జెంటీనా

బ్యూనస్‌ఎయిర్స్, జులై 13: అర్జెంటీనా తాజాగా హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించడంతోపాటు దాని ఆర్థిక మూలాలను జప్తు చేయాలని అధికారులను ఆదేశించింది. అమెరికా, ఇజ్రాయెల్‌తో తమ దేశ సంబంధాలను బలోపేతం చేసే దిశగా యోచిస్తున్న అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మెయిలీ ఈ విధమైన ప్రకటన చేశారు. గత అక్టోబరు 7న



ఇజ్రాయెల్‌లో పాలస్తీనా గ్రూపు జరిపిన దాడిని అర్జెంటీనా ఖండించింది. ఇజ్రాయెల్ 76 యేళ్ల చరిత్రలో ఈ దాడి మాయని మచ్చగా మిగిలిపోతుంది. అర్జెంటీనా దేశంలోని యూదులు ఉంటున్న ప్రాంతాపై హమాస్ ఉగ్రదాడులు చేసిందని, ఈ సంస్థకు ఇరాన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయని అర్జెంటీనా ఆరోపించింది. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్ తరచూ హమాస్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. గాజాలో జరిగిన ఈ దాడుల్లో 70 మందికిపైగా పాలస్తీనియన్ల మృతి చెందారు. హమాస్ ప్రతినిధి ఒకరు మీడియాతో మాట్లాడుతూ ఇజ్రాయెల్ ఇక్కడి ప్రజలను ఊచకోత కోస్తున్నదని ఆరోపించారు. తూర్పు గాజా నగరంలోని వేలాది మంది పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ దళాలు పశ్చిమ, దక్షిణ ప్రాంతాలకు తరిమికొట్టాయని, అయితే వారు అక్కడికి రాగానే వారిపై కాల్పులు జరిపారని హమాస్ ప్రభుత్వ మీడియా కార్యాలయం డైరెక్టర్ జనరల్ ఇస్మాయిల్ అల్ తౌబ్తా పేర్కొన్నారు. పాలస్తీనియన్లంతా గాజా సిటీని ఖాళీ చేసి దక్షిణం వైపు వెళ్లాలని ఇటీవల ఇజ్రాయెల్ ఆర్మీ ఆదేశించింది. ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలో హెచ్చరికల కరపత్రాలు జారవిడిచాయి. అక్కడి ప్రజలంతా దక్షిణం వైపునకు వెళ్లాలని దానిలో కోరాయి.

## మా సిఎం కేజ్రీవాల్ షుగర్ లెవెల్స్ ఐదు సార్లు తగ్గాయి

# కోమాలోకి వెళ్లే ప్రమాదం: ఆప్ ఎంపి సంజయ్‌సింగ్



న్యూఢిల్లీ, జులై 13: మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఆయన 8.5 కిలోల బరువు తగ్గారని, షుగర్ లెవెల్స్ దారుణంగా పడిపోయాయని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందని ఆప్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. చక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు ఉంటున్నట్లు తెలుస్తోంది. షుగర్ లెవెల్ 50 ఎంజి స్థాయికి పడిపోయింది. ఇది ప్రమాదకర పరిస్థితికి దారితీస్తుంది. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేజ్రీవాల్‌ను అనారోగ్యానికి గురి చేస్తూ, బాధపెట్టేందుకు కుట్ర పన్నుతోంది. ఆయనను చిత్రహింసలు పెట్టడమే బిజెపి లక్ష్యం అని ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపించారు. మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసినప్పుడు 70 కిలోల బరువు ఉన్న ఆయన ఇప్పుడు 61.5కు తగ్గారని వాపోయారు. దాదాపు ఐదుసార్లు కేజ్రీవాల్ షుగర్ లెవెల్ 50ఎంజి, డిఎల్ కంటే తక్కువకు వెళ్లిందని,తరచుగా ఇలా జరిగితే కోమాలోకి వెళ్లే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇడి నమోదు చేసిన కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు శుక్రవారంమధ్యంతరబెయిల్ మంజూరు చేసింది. అయితే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దర్యాప్తుచేస్తున్న అవినీతి కేసులో అరెస్టు అవడంతో జైల్లోనే ఉన్నారు. దీనిపై సంజయ్ సింగ్ స్పందిస్తూ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి ఉపశమనం లభిస్తుందేమో అనే అను మానం తోనే సిబిఐ కల్పిత కేసు పెట్టిందన్నారు. ఈ విధంగా తప్పుడు కేసులు పెడుతూ కేంద్రం ఆయన జీవితంతో ఆడుకుంటోందని విమర్శించారు.

# అధ్యక్ష అభ్యర్థి ట్రంప్‌కు టెస్లా అధినేత భారీ విరాళం




న్యూయార్క్, జులై 13: అమెరికాలో ప్రముఖ బిలియనీర్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు భారీ విరాళమిచ్చినట్లు తెలుస్తోంది. ట్రంప్ గెలుపుకోసం పనిచేస్తున్న అమెరికా పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఎప్యాక్)కు గుర్తింపులను మస్క్ విరాళంగా ఇచ్చినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి. అయితే ఎంత మొత్తం మస్క్ విరాళం ఇచ్చారనేది తెలియరాలేదు. ఎప్యాక్ తమ గ్రూపునకు విరాళం ఇచ్చినవారి జాబితాను జులై 15న అధికారికంగా వెల్లడించనున్నది. ఈ ఎన్నికల్లో తాను బైడెన్, ట్రంప్‌లో ఎవరి తరఫునా ఖర్చుచేయనని మస్క్ గతంలోప్రకటించారు. అయితే తాజాగా మస్క్ ట్రంప్‌నకు భారీగా విరాళం ఇవ్వడం చర్చనీయాంశం అయింది. ఎన్నికల కోసం ధనవంతుల నుంచి ప్రచార నిధుల సేకరణలో బైడెన్‌కంటే ట్రంప్ ముందున్నారు. ఈ పరిస్థితుల్లో మస్క్ కూడా ట్రంప్‌కు విరాళం ఇవ్వారు. మస్క్ ఇప్పటికే డెమొక్రాట్ అభ్యర్థి బైడెన్‌ను అనేక సార్లు విమర్శించిన సంగతి తెలిసిందే. గత ఎన్నికల సమయంలో ట్రంప్ ట్విటర్ ఖాతాను బ్యాన్ చేయగా ట్విటర్‌ను కొనుగోలుచేసిన వెంటనే మస్క్ ఆఖాతాను పునరుద్ధరించారు.

# 'కేంద్ర సర్కార్ నిర్ణయంలో ఆశ్చర్యం లేదు'

## రాజ్యాంగ హత్యా దినంపై ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ, జులై 13: దేశంలో అత్యవసర పరిస్థితిని విధించిన జూన్ 25ను ఇకపై ఏటా 'రాజ్యాంగ హత్యాదినం'గా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ స్పందించారు. మోడీ సర్కార్ తీసుకున్న చర్యలపై మండిపడ్డారు. రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి ప్రతిపక్ష రాజకీయాలను పాల్పడేవారు ఇలా చేయడంలో వింతేమీలేదని విమర్శలు గుప్పించారు. దేశంలోని గొప్ప వ్యక్తులు కలిసికట్టుగా స్వాతంత్ర్యాన్ని మాత్రమే కాకుండా రాజ్యాంగాన్ని రూపొందించుకున్నారు. కాని, కేంద్రంలోని మోడీ సర్కార్ రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకుంటోందని ప్రియాంకగాంధీ విమర్శించారు. దాని రద్దు చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ప్రతికూల రాజకీయాలకు పాల్పడేవారు 'సంవిధాన హత్యాదివస్' ప్రకటించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. రాజ్యాంగంపై విశ్వాసం ఉన్నవారు మాత్రమే పరిరక్షణ కోసం పోరాడుతున్నారు అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ



1975 జూన్ 25న దేశంలో ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. ఆమె ప్రజాస్వామ్య గొంతు నులిమేశారని, కారణం లేకుండా లక్షలాదిమందిని జైల్లో పెట్టారని ఎన్డీయే సర్కార్ గుర్తుచేసింది.

# బస్సు ట్రక్కు ఢీ.. ముగ్గురు మృతి

## 14 మందికి తీవ్రగాయాలు




బారిపద(ఒడిశా),జులై 13:రాష్ట్రంలోని మయూర్ భంజ్ జిల్లాలో ప్రయాణీకులతో వెళుతున్న ఒక బస్సు ట్రక్ ఢీకొనడంతో ముగ్గురు చనిపోగా 14 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. శనివారం ఉదయం 18వ నెం బరు జాతీయ రహదారిపై ఉదయం 5.30 గం టలకు ఈ ప్రమాదం సంభవించింది. మదిక్ శాహి స్కేర్‌వద్ద హఠాత్తుగాజరిగిన ప్రమాదంతో బస్సులోని ప్రయాణీకులు ఏంజరుగుతుందో తెలుసుకోదానికి ఎక్కువ తాత్పర్యమయింది. ఈ భయం పోతలస్టేలో ముగ్గురు మృతిచెందారని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుంచి బీహార్‌లోని గయకు వెళుతున్నట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌లోని చార్మినార్‌ప్రాంతానికి చెందిన ఉదయ్‌సింగ్ గా ఒక ప్రయాణీకుడిని గుర్తించారు. పండిట్ రఘునాథ్ ముర్ము వైద్యకళాశాల ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఆయను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బిజయ్‌కుమార్ దాస్ మాట్లాడుతూ స్పాట్‌లోనే డ్రైవర్‌చనిపోయాడని ఆతదిపేళారు ఉదయ్‌సింగ్ అని తెలిపారు. మరో ఇద్దరుచికిత్సలో ఉండగా చనిపోయారని తెలి పారు. 14మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చికిత్సల్లో కొనసాగుతున్నారు. ప్రమాదం జరగడంతోనే ట్రక్కుడ్రైవర్ ఆ ప్రాంతంనుంచి పరారయ్యాడని పోలీసులు తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహలను పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు.

# 'పోలీసు'తో అభివృద్ధి'విప్లవం'..'నక్సల్స్'తో వినాశనం!

## 'వార్'కి క్రమంగా ఆదరణ తగ్గుతోంది-చింతపల్లిఎఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్

## - మారుమూల కన్నవరంవద్ద నక్సల్స్ డంప్ స్వాధీనం



కొయ్యూరు, జూలై13, ప్రభాతవార్త

ఏఎస్పీ మారుమూల నక్సల్స్ ప్రభావిత గ్రామాల్లో పోలీసులతోనే నిజమైన అభివృద్ధి విప్లవం వస్తుందని, మావోయిస్టు పర్యలతో అంతా వినాశనమే మిగిలిందని చింతపల్లి ఎఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ అభిప్రాయపడ్డారు. శనివారం మండలంలోని కొయ్యూరు, మంప పోలీసుస్టేషన్లను సందర్శించిన ఏఎస్పీ, స్థానిక సిఐ, ఎస్ఐలతో కలిసి రూ.39లక్షల నిర్మించిన పోలీసుబ్యారెక్స్ భవనాన్ని ప్రారంభించి వారు. అటుపై ఇటీవల మండలంలోని మంప పోలీసుస్టేషన్‌పరిధి, బూదరాళ్ల పంచాయితీ, కన్నవరంవద్ద పోలీసులను మట్టుబెట్టడమే లక్ష్యంగా అమర్చిన నక్సల్స్‌డంప్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఎఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్ మాట్లాడుతూ -అభివృద్ధిని కోరుకుంటున్న ఏజెన్సీలో ప్రజలు క్రమంగా మావోయిస్టులను దూరమవుతున్నారన్నారు. విప్లవం అంటే విద్య,వైద్యం. వ్యాపారం తదితర రంగాల్లో తీసుకురావాల్సిన మార్పు, ఏజెన్సీలో వినాశనం సృష్టించడం, అభివృద్ధిని కానరాకుండా చేయడం విప్లవం ఎలా అవుతుందని? ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీలో అభివృద్ధి, గిరిజనులసంక్షేమమే లక్ష్యంగా పోలీసుశాఖ సదరమ్, మెడికల్‌క్యాంపులు, డ్రైవింగ్, ఆధార్‌క్యాంపులు వంటి కార్యక్రమాలు నిర్వహించి, గిరిజనుల విశ్వాసాన్ని చూరగొంటుందన్నారు. పోలీసు వ్యవస్థతోనే గిరిజనులు ఏకీభవిస్తున్నారన్నారు. మావోయిస్టులకు ఎటువంటి ఆదరణ లేదన్నారు. బ్యాట్టెక్‌లో రోడ్లనిర్మాణానికి ప్రభుత్వంలో వాస్తవంలేదని, ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలు జరగడంలేదని ఆయన వివరించారు. గిరిజనులకు విద్య,వైద్యం, సెల్‌టవర్లు, రోడ్లు, తాగునీరు, విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, నక్సల్స్ చేస్తోనే ఈ దిశగా విప్లవం సాధించాలని ఆయన సూచించారు. నక్సల్స్‌ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధికి నోచుకోలేకున్నారు.

### జనజీవన స్రవంతిలోకి రండి :చింతపల్లి ఎఎస్పీకె.ప్రతాప్ శివకిశోర్

ఎటువంటి లక్ష్యంలేని మావోయిజాన్ని, ఆత్మరక్షణజీవితాలను విడనాడి నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలవాలని చింతపల్లి ఎఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్ పిలుపునిచ్చారు. గిరిజనుల ఆదరణ, నమ్మకం, విశ్వాసం కోల్పోయిన తరువాత సాధించేది ఏముందని? ఆయన మావోయిస్టులను ఉద్దేశించి ప్రశ్నించారు. హింసామార్గంతో సాధించేది ఏమిలేదని, అహింస,అభివృద్ధిమార్గమే మంచిదని ఆయన హితవుపలికారు. అటుపై ఇటీవల స్వాధీనంచేసుకున్న డంప్‌లోని 2కిలోల కార్ల్లెక్స్‌వైర్, ఒకప్యాకెట్ బ్లాక్ ఎల్లక్ట్రిక్‌వైర్, ఒకప్యాకెట్ రెడ్ ఎల్లక్ట్రిక్‌వైర్, 5ప్లగ్‌లు,2స్విచ్‌లు, 1కటింగ్‌ప్లేయర్,1చిన్నబ్యాటర్, ఒకజత షూలు, 5ఎంసీల్‌ప్యాకెట్లు, 1కిలో నల్లప్లాస్టిక్‌టేప్,2 బ్లాక్ బెంట్లు, నిషేధిత మావోయిస్టుసాహిత్యం ప్రదర్శించారు. కాగా ఈ డంప్ స్వాధీనంలో కృషిచేసినటువంటి మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, ఆర్ఎస్ఐ అప్పలరాజు, నేతృత్వం వహించిన సిఐ వెంకటరమణలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మంప అదనపుఎస్ఐ దేముడు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొయ్యూరులో క్రైస్తవ సువార్త ప్రచారర్యాలీ

కొయ్యూరు, జూలై13, ప్రభాతవార్త



శనివారం మండలకేంద్రంలో క్రైస్తవసువార్త ప్రచారర్యాలీ నిర్వహించారు. ప్రతీఒక్కరూ దేవున్ని నమ్ముకుంటే, ఆ దేవుడే మనల్ని రక్షిస్తాడని, ఆ దేవుడు యేసుక్రీస్తు అంటూ పాటలు,వాక్యంతో ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులైన విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు చెందిన పలువురు ఉద్యోగులు, కొయ్యూరు ఏరియాకుచెందిన సువార్తబృందం పాస్టర్లు రెవ.గ్రేస్‌రాజు, కార్యదర్శి డి.జాన్సన్, జియాంట్‌ఫెదరర్ ఎ.గోవింద్, అలాగే జయకుమార్, బివిస్వామి, డి.స్వంపూరణం, ఎం.దేవానంద్, పలువురు స్థానిక చర్చికమిటీ సభ్యులు పాల్గొన్నారు. సుమారు 100మంది నిరుపేదకుటుంబాలకు బియ్యం, తదితర నిత్యావసరసరుకులు అందజేసారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తులకు 400కేజీల పులిహోర పంపిణీ



జగదాంబ, జూలై 13, ప్రభాతవార్త

నగరంలో జరుగుతున్న జగన్నాథ స్వామి రథోత్సవాల సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యంతో తయారుచేసిన సుమారు 400 కేజీల పులిహోరప్రసాదం భక్తులకు పంపిణీ చేసారు. శనివారం ఉదయం 9.30 గంటలు టర్నర్ చౌల్ట్రీ జగన్నాథస్వామి దేవాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఎంబి అసోసియేట్స్‌కు చెందిన ప్రముఖ న్యాయవాదులు ఎం.కె.శ్రీనివాస్, ఎంకె వెంకటేష్, జగన్నాథ స్వామి ఆలయ ఇఒ టి.రాజగోపాలరెడ్డి ప్రారంభించి అనంతరం భక్తులకు ప్రసాదవితరణ చేసారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు నల్లారి నూకరాజు, కార్యదర్శి పూసర్ల సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా భక్తులకుప్రసాదం పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.ఆలయ ఇఒ టి.రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ జగన్నాథస్వామి ఉత్సవాల సందర్భంగా ఆర్యవైశ్య సంఘం భక్తులు ప్రసాద వితరణ చేపట్టడం ముదావహమన్నారు. కార్యక్రమంలో వైద్యురన్ తీగల రాజేష్, నాంకారు మాట్లాడుతూ సంఘం సభ్యులు స్వచ్ఛందంగా విరాళాల రూపంలో అందించిన పవర్ సరుకులు, నగదుతో మొత్తంగా 100 కేజీల బియ్యంతో తయారుచేసిన పులిహోరను భక్తుల ప్రసాదం పంపిణీచేసారు.

# లీల ప్రసాద్‌ను అభినందించిన ఎయు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్

జగదాంబ, జూలై 13, ప్రభాతవార్త



ఆంధ్రా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ భవన్‌లో జరిగిన విజయనగరం ఈస్ట్ గోదావరి వెస్ట్ గోదావరి జిల్లాస్థాయి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సదస్సులో ఇందిరాగాంధీ జాతీయస్థాయి ఎన్ఎస్ఎస్ అవార్డుగ్రహీత రామపాత్రుని లీలాప్రసాద్‌ను ఆంధ్రా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ హరినాథ్ అభినందించారు.లీలా ప్రసాద్ ఎన్ఎస్ఎస్‌లో సామాజిక సేవచేయడం ద్వారా గతంలో రాష్ట్రపతి అవార్డు తీసుకున్నాడని, అలాగే రక్తదానశిబిరాలు, మెడికల్ క్యాంపులు, ఎన్నో కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ ద్వారా రామపాత్రుని లీలాప్రసాద్‌రెడ్డి నిర్వహించారని ఆదేశవాడు ప్రస్తుతం కొనసాగిస్తున్నాడన్నారు.అంతేకాకుండా అనేక జాతీయస్థాయి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటువంటి సేవలు మరింత ముందుకు కొనసాగించాలని అభినందించారు. లీలాప్రసాద్ ఎన్ఎస్ఎస్‌ను జాయిన్ అయినప్పటినుండి నేటి వరకు సేవాకార్యక్రమాలు కొనసాగిస్తున్నాడని, ఈ సేవలు ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉన్న ఈ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఇపిఎస్ భాగ్యలక్ష్మి సమాజానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా కార్యకలాపాలు ఎంతైనా అవసరమని లాగే లీల ప్రసాద్ నిర్వహిస్తున్న సంస్థను ఫౌండేషన్ ద్వారా మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం లీలాప్రసాద్‌కు ప్రశంసా పత్రాన్ని ఇచ్చి అభినందించారు.

# ముగిసిన జాతీయస్థాయి నృత్యోత్సవాలు



జగదాంబ, జూలై 13, ప్రభాతవార్త

స్థానిక మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నాట్యవల్లి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 35వ జాతీయస్థాయి నృత్యోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ ఉత్సవాలు ముఖ్యఅతిథిగా శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ ఛైర్మన్ వంకాయల సన్యాసిరాజు హాజరయ్యారు. అనంతరం కళాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రాధాన్యతనిస్తూ సాంప్రదాయ కళలలో భాగమైన నృత్య కళలను ప్రోత్సహించాలన్నారు. గత 34 సంవత్సరాలుగా నాట్యవల్లి ద్వారా చక్కని కళ్యాత్మక కార్యక్రమాలను నిర్వ హిస్తున్న మహేష్‌బాబును అభినందించారు. సభాధ్యక్షులుగా పి.రాజేంద్రప్రసాద్ వ్యవహరించిన ఈ సభలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, నటరాజ పరమేశ్వరన్, కెవిగంగాదర్ ప్రసాద్, డివిఎన్‌కె వరప్రసాద్ పాల్గొని ప్రసంగించారు.జాతీయస్థాయి నృత్యోత్సవాల్లో విజేతలైన వారందరికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో బాబులు మహేష్‌బాబు, రమణమ్మ, వెంకట్, వివిధ రాష్ట్రాల నుండి 300 మంది కళాకారులు వాళ్ళ తల్లిదండ్రులు కళాభిమానులు పాల్గొన్నారు.


# సిఎంఎఫ్ ఫోన్ ఇతర ఉత్పత్తులు అమ్మకాలు ప్రారంభించిన నథింగ్

ఆరిలోవ, జూలై 13, ప్రభాతవార్త

లండన్‌కు చెందిన టెక్నాలజీ కంపెనీ నథింగ్ యొక్క ఉప-బ్రాండ్ సిఎంఎఫ్, మూడు కొత్త ఉత్పత్తులు-సిఎంఎఫ్ ఫోన్ 1, సిఎంఎఫ్ వాచ్ ప్రొ 2, సిఎంఎఫ్ బడ్స్ ప్రో2ల అమ్మకాలు ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. సిఎంఎఫ్ ఫోన్ 1 భారతదేశంపై మొదటి మీడియా టెక్ డైమెన్సిటీ 7300 5 జీ ప్రాసెసర్ తో, వేగవంతమైన, నమ్మకమైన, సమర్థవంతమైన శక్తి కోసం శ్రేణిలో గొప్ప సామర్థ్యాన్ని అందిస్తోంది. 5000 ఎం ఏ హెచ్ బ్యాటరీతో, యూజర్స్ ఛార్జ్‌పై రెండు రోజుల వరకు ఆనందించవచ్చు. 16 జిబి రామ్ వరకు ఐఐ సాఫ్ట్ బహుళ పనులను నిర్వహిస్తుంది. నథింగ్ వారి ఓఎస్ 2.6పై పని చేస్తుంది. విలక్షణమైన కస్టమైజబుల్ ఆండ్రాయిడ్ అనుభవం అందిస్తుంది. సిఎంఎఫ్ వాచ్ ప్రో 2 మార్చుదగిన బెజెల్ డిజైన్ తో విలక్షణమైన స్టైలిష్ స్మార్ట్ వాచ్ 1.32 అమోల్ ఎల్‌ఈడిలో వస్తుంది. సిఎంఎఫ్ బడ్స్ ప్రో2 డ్యూయల్ డ్రైవర్లు ఎల్ డాక్ టెక్నాలజీ, హై రెస్ ఆడియో వైర్‌లెస్ ధృవీకరణ, 50 డిబి స్మార్ట్ ఏఎన్ సీ, కస్టమైజబుల్ స్మార్ట్ డయల్ తో మెరుగైన ఆడియో అనుభవం కోసం డిజైన్ చేయబడింది.

# గ్రామసమైఖ్యలు రికార్డులను తనిఖీలు చేసిన ఆడిట్ అధికారులు

రాజవొమ్మంగి, జూలై 13, ప్రభాతవార్త



శనివారం మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో మండల అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన 59 గ్రామసమ్యైఖ్యలు రికార్డులు, బిల్లులు అన్నీ ఆడిట్ బృందాలు తనిఖీలను నిర్వహించారు. 2023..24 మార్చి నెలాఖరు వరకూ జరిగిన ఆర్థిక లావాదీవీలు పై ప్రతీ బిల్లు, నమోదు చేసిన రికార్డులు పరిశీలించారు. ప్రతీ విఓ పరిధిలో 18 రకాల రికార్డులను చూసారు. మండల మహిళా సమైఖ్య, రైతు ఉత్పాదక సంఘ రికార్డులను కూడా ఆడిట్ చేసారు. ఈకార్యక్రమంలో మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి, ఏపియం ఆదినారాయణ, సిసిలు సూర్యనారాయణ, నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, నానిబాబు, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయ్‌రాజ్ ,59 విఓఏలు పాల్గొన్నారు.

# చికిలింతలో గురుపౌర్ణమి పూజలు

రాజవొమ్మంగి, జూలై 13, ప్రభాతవార్త



చికిలింత రామాలయంలో శనివారం సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ దర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాద్‌రెడ్డి ఆద్వర్యంలో గురుపౌర్ణమి పూజలను చేసారు. భారతమాత, ఆర్.ఎస్.ఎస్. జెండాను కూడా దైవంగా భావించి పూజించారు. జెండాలో కాషాయం శుభం, శాంతి, త్యాగానికి దైవంగా పూజలను చేస్తామని విశ్వనాద్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాద్‌రెడ్డి, మండల కన్వీనర్ చోడి శివకృష్ణ, గిరిజన అర్చకులు కోసూరి సుబ్రమణ్యం, మండల మహిళా కన్వీనర్ జనుమూరి చిన్నబుల్లి, కాకర శంకురమయ్య, కోసూరి పండబ్బాయి, భక్తులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబును విమర్శించేస్థాయి మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాధ్‌కు లేదు

విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును విమర్శించేస్థాయి 'కొడిగుడ్ల' శాఖమాజీ మంత్రి అమర్‌కు లేదని తెలుగుశక్తి అధ క్షుడు బివిరామ్ అన్నారు. నిజంగా అమర్‌కు చిత్తశుద్ధి ఉంటే తనతో చర్చకురా వాలని సవాల్ విసిరారు. శనివారం విజెఎఫ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బివిరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రపై సవతి ప్రేమ చూపిస్తున్నాడని అమర్ వ్యాఖ్యానించడాన్ని తప్పుపట్టారు. నిజంగా నిజంగా చంద్రబాబునాయుడు సవతిప్రేమచూపించి ఉంటే ఉత్తరాంధ్ర ప్రజలు 34 అసెంబ్లీ స్థానాలకు గాను 32 స్థానాలను కట్టబెట్టి ఉండేవారుకాదన్నారు. అధేవిధంగా గుడివాడ అమర్‌పై పల్లా శ్రీనివాసరావు పోటీచేసి 95 వేల ఓట్లతో గెలుపొంది రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించారన్నారు. మరోవైపు రాష్ట్రంలో వైసిపి పోటీచేసిన 175 మందిలో అమర్‌నాధ్ చివరి వాడుగా నిలిచారని ఎద్దేవా చేసారు.వైసిపిఎంతో చేసిందనిచెప్తున్న అమర్‌నాధ్ సోమవారం ఆదివారం ఉదయం 11 గంటలకు డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టు క్లబ్ (విజెఎఫ్) గుడివాడ అమర్ చర్చకు వస్తారని నేను ఆశిస్తున్నానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి 14వ వార్డు అధ్యక్షుడు పివి వసంతరావు, బొల్లినేని వెంకటేశ్వరరావు, ఆదారి ఉమాశంకర్, సంధిరెడ్డి మురళీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశానవాటిక ప్రాంతంలో తుప్పలు తొలగింపు : రహదారి ఏర్పాట్లు



రాజవొమ్మంగి, జూలై 13, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గ్రామంలో హిందూ స్మశానవాటికకు వెళ్ళే రహదారితో ఆప్రాం తమంతా తుప్పలుతో ఉండటంతో అంత్య క్రియలకు చాలా ఇబ్బందులను ఎదుర్కొ నడం జరిగేది. శనివారం సర్పంచ్ గొల్లపూడి రమణి, మండల టిడిపి పార్టీ అధ్యక్షు లు గొల్లపూడి పెద్దిరాజు ఆద్వర్యంలో స్థానికులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షణలో పరిశుభ్రంగా చేసారు. రహదారి మార్గంలో చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసారు. ఈప్రాంతంలో చెత్త వేయకుండా చూడాలని స్థానికులను పెద్దిరాజు కోరారు. ఈకార్యక్రమంలోసర్పంచ్ గొల్లపూడి రమణి, లబ్బర్తి యంపిటిసి, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, వార్డుమెంబరు మరిచర్ల గోపి, టిడిపి నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు అద్దేపల్లి శివ, శాంతినగర్ మాజీ వార్డుమెంబరు అద్దేపల్లి చిన్నారావు, స్థానికులు పాల్గొన్నారు.

# పరుశరామావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథుడు

7వ పేజీ తరువాయి..

నిర్వహిస్తారు. ఈ పది రోజులు స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. చోడవరంలో గల కేశవస్వామి ఆలయంలో ఉపాలయంగా శ్రీ జగన్నాథ స్వామి వారు పూజలు అందుకుంటున్నారు. ప్రతి ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

# బాధిత కుటుంబానికి సేవాస్ఫూర్తి వితరణ



ఆరిలోవ, జూలై 13, ప్రభాతవార్త

అత్యంత దీనమైన స్థితిలో ఉన్న ఓ కుటుంబానికి ప్రతి నెలా ఆహారపదార్థాలు అందించడానికి రవీంద్రనగర్ కేంద్రంగా సేవలందిస్తున్న సేవాస్ఫూర్తి సంస్థ ముందుకు వచ్చింది. ముడసర్లోవ దరి రాధాకృష్ణనగర్‌లో ఉంటున్న ఈ కుటుంబంలో పండా నాగమణి అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో మంచం పై ఉంది. సమీపంలో ఉ ంటున్నవారు ఇస్తున్నది తింటూ జీవనం సాగించేవారు. ఈ తరణంలో సేవాస్ఫూర్తి తరపున ప్రతి నెలా 25 కిలోల బియ్యం, ఇతర కిరాణా సామాగ్రి ఈ నెల నుంచి అందించనున్నట్లు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు తెలిపారు. సేవాస్ఫూర్తి సభ్యులు ఎమ్. ప్రకాష్‌పాత్రుడు, పద్మాజీ, నందు, నానాజీ, ఎ.గోవంద్, ఒమ్మి పోలరావు, నంభారు గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో గంజాయి తరలిస్తుండగా గుర్తింపు

విశాఖ క్రైం - ప్రభాతవార్త

విశాఖ నగరం మీదుగా గంజాయి రవాణా యధేచ్ఛగా జరుగుతూనే ఉంది. గంజాయి రవాణాను నియంత్రిచండానికి పోలీసులు ఎన్ని చర్యలు చేపడుతున్నా పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి బాధ్యతలు చేపట్టిన తర్వాత గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే సిబ్బందిని కూడా విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ సూచించడంతో గంజాయిపై అందరూ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి తనికీలు నిర్వహిస్తున్న పోలీసులు భారీ ఎత్తున గంజాయిని గుర్తించారు. మద్దిలపాలెం, త్రిబుల్ ఎస్ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ఓ ఆటోలో సుమారు 100 కేజీల గంజాయిని పట్టుకున్నారు. గంజాయి నేరస్తులు త్రిబ్ ఎస్ బార్ వద్ద ఆటోను ఆపి మద్యం కోసం ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసుల కంట పడినట్లు తెలిసింది. అనుమానంతో వారిని ప్రశ్నించగా ఆటోలో ఉన్న గంజాయి వ్యవహారం బయటపెట్టినట్లు సమాచారం. దీంతో నిందితులను ఎంవిపి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గంజాయిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు. ఎక్కడికి రవాణా జరుపుతున్నారు.? ఇందులో ఎవరెవరు ఉన్నారన్నది పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై ఎంవీపీ సిఐను వివరణ అడుగగా అలాంటిదేమీ లేదని చెప్పారు.

# సిఐ గోవిందరావుపై హోంమంత్రి అనిత సీరియస్

ఆరిలోవ, జూలై 13, ప్రభాతవార్త

విశాఖ సిటీ పరిధిలోని ఆరిలోవ పోలీస్‌స్టేషన్ సిఐ గోవిందరావుపై ఎపి హోంమంత్రి అనిత సీరియస్ అయ్యారు. ఇటీవల కాలంలో ఆ పోలీస్‌స్టేషన్ నుంచి ఫిర్యాదులధికంగా వస్తుండడంతో జాగ్రత్తగా ఉండాల్సిందేనని సిఐని హెచ్చరించారు. కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలని సూచించారు. ఫిర్యాదీలపట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. పోలీస్ శాఖకు చెడ్డపేరు తెస్తే సహించేది లేదన్నారు. విశాఖలోని హోంమంత్రి స్వగృహంలో ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ఆరిలోవ, త్రీటౌన్, పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ల నుంచి అధిక ఫిర్యాదులొస్తున్నాయని అనిత తెలిపారు. ఆరిలోవ సిఐ గోవిందరావును పిలిపించి మాట్లాడారు. ప్రజలకు సహాయంచేసే విషయంలో ముందుండాలంటు సూచించారు.

# జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6ని విడుదల చేసిన శాంసంగ్

ఆరిలోవ, జూలై 13, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్, గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి అధ్యాయాన్ని ఆవిష్కరిస్తూ, భారతదేశంలో తమ ఆరవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు-గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6 ల కోసం ముందస్తు బుకింగ్ లను తెరిచింది. కొత్త గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6 మరియు జెడ్ ఫ్లిప్6లు గెలాక్సీ ఏఐని నూతన శిఖరాలకు తీసుకువెళ్లనున్నాయి, వినియోగదారులకు ప్రత్యేకమైన మొబైల్ అనుభవాల శ్రేణిని అందిస్తాయి.

# యరకన్నపాలెం సమీంలో కనుజ వధ-ముగ్గురిని అదుపులో తీసుకున్న ఫారెస్టు అధికారులు

మాకవరపాలెం జూలై 13 ప్రభాతవార్త :

అటవీ అధికారులకు పట్టుబడిన వణ్యప్రాణుల వేటగాళ్లతో భారీస్థాయిలో కనుజమాంసం బయట పడడంతో అధికారగణంతో తోపాటు స్థానికులకు అశ్చర్యం కలిగించింది. ఈమేరకు శనివారం తెల్లవారున మాకవరపాలెం మండలం రాచపల్లి శివారు యరకన్నపాలెం అర్.కె.ఎస్ కంపెనీ మెస్ సమీపంలో అటవీఅధికారుల దాడిలో సుమారు 50కె,జీల కనుజ మాంసం పట్టుబడింది. ఈమేరకు ముందస్తు సమాచారం మేరకు నర్సీపట్నం ఫారెస్టురేంజర్ అధికారి పి.లక్ష్మినర్స్ అధ్వర్యంలో ఫారెస్టు సిబ్బంది జీడిమామిటల్లో విస్రృత తనిఖీలు నిర్వహించగా అప్పటికే అడవి జంతువు కనుజను మాంస ంచేసి విక్రయానికి వాటాలు వేస్తున్న సమయంలో దాడిచేసినట్లు అధికారులు తెలిపారు.నాలుగు మూటల తోపాటు కనుజ రెండు కాళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.కనుజ మాంసం వాటాలుగా విభజించి మూటలు కడుతున్న యరకన్నపాలెం గ్రామానికి చెందిన అడిగర్ల రాంబాబు(30) కొల్లి నూకరాజు(60)కొల్లి రామారావు(30)లను అదుపులో తీసుకున్నట్లు రేంజర్ తెలిపారు.కాగా వీరి నుంచి స్వాధీనం చేసున్న మాంసం సంచులతో పాటు నర్సీపట్నం రేంజర్ కార్యాలయానికి తరలించారు. శనివారం తెల్లవారున ముగ్గుర వ్యక్తులుతో కనుజమాంసం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సంఘటనా స్థలంలో పుట్టుబడిన ముగ్గురిని విచారించగా తాము కేవలం మాంసం చేసి విక్రయించే వారమని వణ్యమృగాలు వేటాడే వారు మరో ముగ్గురు ఉన్నట్లు వారిద్వారా తెలిసిందన్నారు. యరన్నపాలెం గ్రామానికి చెందిన రావాడ సాయికుమార్ అడిగర్ల రాజు కచ్చాలరాజుబాబు పేర్లు వెల్లడించినట్లు తెలిపారు. ప్రస్తుతం వీరు పరారీలో ఉన్నారని త్వరలో పట్టుకోవడం జరుగుతుందన్నారు. సంఘటనలో ఫారెస్టు సెక్షన్‌అధికారి కె.వి.రమణ సిబ ్బంది నూకరాజు లోవరాజు విశ్వేశ్వరరావు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే రాజు సత్కరించిన చోడవరం ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు

చోడవరం, జూలై 13, ప్రభాతవార్త



చోడవరంలో కూటమి అభ్యర్థిగా అఖండ మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టించిన స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజును ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ చోడవరం ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి సత్కరించారు. అనంతరం జర్నలిస్టులను గత ప్రభుత్వం మభ్యపెట్టి మోసం చేసిందని కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని చంద్రబాబునాయుడు జర్నలిస్టుల సంక్షేమం విషయంలో న్యాయం చేస్తారన్నారు. చోడవరంలో అర్హులైన జర్నలిస్టులకు సంక్షేమం విషయంలో కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజుకు ఈ సందర్భంగా జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చోడవరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వంటాకు జగదీష్‌బాబు, ఉపాధ్యక్షుడు ద్వారాపురెడ్డి శ్రీనివాస్, సెక్రటరీ శ్రీనివాస్, అనంత్, సంతోష్, మూర్తి, నాయుడు తదితర జర్నలిస్టు సభ్యులు పాల్గొన్నారు.

# 'దిల్ సే కరో బాత్, భగవాన్‌కే సాథ్' కాంపైన్ ప్రారంభించిన ఐటిసి మంగల్‌దీప్

అల్లిపురం, జూలై 13, ప్రభాతవార్త

భారతదేశపు ప్రీమియర్ అగర్‌బత్తి బ్రాండ్ ఐటిసి మంగల్దీప్ తమ కొత్త, 'దిల్‌సే కరో బాత్,భగవాన్‌కే సాథ్'+ అనగా 'భగవంతుడ్ని మీకుసన్నిహితమైన వ్యక్తిగా చేయండి అని అర్థం ఇచ్చే తమ కాంపైన్‌నుప్రకటించింది. ఈ విలక్షణమైన కాంపైన్ భగవంతుడితో తమకు గల దైవిక సంబంధాన్ని సంబరం +చేస్తుందని కాంపైన్ విడుదల గురించి ఐటిసి మ్యాచెస్ అండ్ అగర్‌బత్తి బిజినెస్ (ఎంఎబి) ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ అన్నారు. ఈ కాంపైన్‌తో, బ్రాండ్ కొత్త స్థానం అనుసరిస్తుందనీ, దీనిలో విభిన్నమైన జీవితాలు,సంస్కారాలు, నమ్మకాలు, ఆధ్యాత్మికత,భక్తిని వ్యక్తీకరించే మార్గాలు ఉంటాయన్నారు. ఈ క్యాంపెన్ గురించి ఒగిల్వి ఇండియాలో గ్రూప్ క్రియేటివ్ డైరెక్టర్ రాజేష్ మణి మాట్లాడుతూ తమిళనాడు,ఎపి, పశ్చిమబెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో10 జూలైన నుండి ప్రసారమయ్యే ఫ్లాగ్‌షిప్ టివిసి (యాడ్) విడుదల చేసిందన్నారు. ఈ కొత్త స్థానం గురించి ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్స ర్‌కార్యకలాపాలను ఏర్పాటు చేశామని చెప్పారు.


CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BONU THRINADHA RAO S/O BONI JAYARAM R/O D.NO. 24-208, SIMHAGIRI COLONY, PEDAGADILI, VIZAG changing my name from BONU THRINADHA RAO to BONI TRINADHA RAO S/O BONI JAYARAM henceforth being called as BONI TRINADHA RAO for all purposes. (Ro.No.15257)

★ I, BOKAM SREENU S/O BOKAM SIMHACHALAM, R/O D.NO. 2-143/1, SAI NAGAR COLONY, SABBAVARAM, ANAKAPALLI, changing my name from BOKAM SREENU to BOKAM SRINU S/O BOKAM SIMHACHALAM henceforth being called as BOKAM SRINU for all purposes. (Ro.No.15265)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని 9 (1)తో చదువుకోవలసిన రూల్ 8 (5), 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్: శ్రీ చావా శ్రీనివాస రావు, డి.నెం.1-30-15(3), వైకుంఠపురం, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155. వేరొక చిరునామా: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్: శ్రీ చావా శ్రీనివాస రావు, రాహుల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్, తత్తడపల్లి, బెరహంపురం, గంజాం జిల్లా, ఒరిస్సా-760001. హామీదారులు: 1) శ్రీ చావా శ్రీనివాస రావు, తండ్రి: కృష్ణ మూర్తి, డోర్ నెం.39-10-46, మురళీ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530007, 2) శ్రీ కంభంపాటి వెంకట శివ ప్రసాదరావు, తండ్రి : పాండురంగారావు, డి.నెం.14-16-1(3), ఆర్.ఆర్.రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155, 3) శ్రీ మొహమ్మద్ కదిర్ ఆలీ పాషా, తండ్రి : మొహమ్మద్ మస్తాన్ షరీఫ్, ప్లాటు నెం.66, ఎమ్ఐజి-I, సెక్టార్-II, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017, 4) శ్రీ కంభంపాటి శివ నారాయణ రావు, తండ్రి : పాండురంగారావు, డి.నెం.14-16-1(3), ఆర్.ఆర్.రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155, 5) శ్రీమతి రొకళ్ళ రేఖారెడ్డి, (తండ్రి: రొకళ్ళ గంగరాజు రెడ్డి) భర్త: కంభంపాటి శివ ప్రసాద్ రావు, డి.నెం.14-16-1(3), ఆర్.ఆర్.రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155, 6) శ్రీ పెద్దపల్లి అప్పారావు, తండ్రి: లేటు సింహాచలం, డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016, 7) శ్రీ పెద్దపల్లి అప్పారావు, తండ్రి: లేటు సింహాచలం (శ్రీమతి పి.కవిత గారి లీగల్ వారసులు), డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016. 8) శ్రీ పెద్దపల్లి సిరి శ్రీ, (శ్రీమతి పి.కవిత గారి లీగల్ వారసులు), తండ్రి: అప్పారావు, డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016, 9) కుమారి పెద్దపల్లి రసజ్ఞ, (శ్రీమతి పి.కవిత గారి లీగల్ వారసులు), తండ్రి: అప్పారావు, డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి తేది.15-06-2020న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.14-06-2020 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.14,05,16,524.77 పై. (అక్షరాల పద్నాలుగు కోట్ల ఐదు లక్షల పదహారు వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.09.10.2020న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.11-10-2020న (ఆంధ్రప్రభ - విశాఖపట్నం & ప్రకాశం జిల్లా), ధరిత్రి - బరంపూర్ ఎడిషన్ (ఒడియా) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ - విజయవాడ, విశాఖపట్నం & ఒరిస్సా ఎడిషన్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.15-06-2020న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తుల వివరములు

తనఖాలో ఉన్న మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్: శ్రీ చావా శ్రీనివాస రావు గారికి చెందినది: గంజం జిల్లా, ఒరిస్సా, కొనిసి తహసిల్, తత్తడపల్లి గ్రామం, కొనిసి తహసిల్, ఎన్ఐయస్‌టి దగ్గర, సర్వే నెం.65, 65/478, 65/479, 67, 68, 69, 75, 77, 80, 81, 92/3, 71/65, 96, 98, 99లలోని మొత్తం ఎ.10.183 సెంట్లు లేదా 443571.48 చ॥అ॥ల భూమి మరియు ఎక్విప్‌మెంట్స్‌తో గల భవనం మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది.

బ్లాక్-ఎ: క్రింద అంతస్తు, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు. బ్లాక్-బి: క్రింద అంతస్తు, మొదటి అంతస్తు. వర్క్ షాప్: క్రింద అంతస్తు.

ఒరిస్సా, గంజం జిల్లా, కనిసి యస్ఆర్ఓ., తత్తడపల్లి రెవిన్యూ, కనిసి తహిసిల్, కనిసి గ్రామం, మౌజ, ఓవర్ ప్లాట్ నెం.65,80/497, 84, 85, 91, 96, 95, 92/371, 90, 89, 65/479, 78, 92, 66, 68, 69, 67, 96/448, 98, 99, 65/478, 80, 81, 75, 82, 83, 80/498, కట్టా నెం.35, 83, 29, 110, 123, 65, 121, 100, 12, 5, 22, 79 & 82 (పాత), కొత్త-131/273. ఎ.10.183 సెంట్లు. (డాక్యుమెంట్ నెంబు.5198/07, తేది.29-12-2007, 5199/07, తేది.29-12-2007, 5200/07, తేది.29-12-2007, 5201/07 తేది.29-12-2007, 5202/07, తేది.29-12-2007, 1029/08, తేది.01-03-2008, 1221/08, తేది.12-03-2008, 2263/08, తేది.28-04-2008, 2264/08, తేది.28-04-2008, 2265/08, తేది.28-04-2008, 3745/08, తేది.15-08-2008, 4145/08, తేది.14-07-2008, 4146/08, తేది.14-07-2008, 2259/08, తేది.26-04-2008, 4752/08, తేది.21-08-2008 ప్రకారం). (ప్లాట్ నెం.82 & 83) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.496 & 64లోని భూమి, పడమర: ప్లాట్ నెం.497లోని భూమి, ఉత్తరం: గోలోంతర మౌజా గారి ప్లాట్ నెం.2368లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.81 & 86లోని భూమి. (ప్లాట్ నెం.81) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: శ్రీ కె.రమ్య గారి భూమి, పడమర: శ్రీ వి.బాలకృష్ణ గారి భూమి, ఉత్తరం: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టూషన్ వారి భూమి, దక్షిణం: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టూషన్ వారి భూమి. (ప్లాట్ నెం.67 & 68) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.66లోని భూమికి సంబంధించినది, పడమర: శ్రీ సిహెచ్.దండాసి గారి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.78 & 79లోని భూమి, దక్షిణం: శ్రీ జి.తామేయ గారి ప్లాట్ నెం.63లోని భూమి. (ప్లాట్ నెం.80) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.80లోని భూమి, పడమర: శ్రీ కె.యల్.మూర్తి గారి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.80లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.78లోని భూమి. (ప్లాట్ నెం.80) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: శ్రీ భూషణ రెడ్డి గారి భూమి,పడమర: శ్రీ కె.యల్.మూర్తి గారి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.499 & 497లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.80లోని భూమి. (ప్లాట్ నెం.80) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: శ్రీ భూషణ రెడ్డి గారి భూమి, పడమర: ప్లాట్ నెం.80లోని భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.80లోని భూమి, దక్షిణం: శ్రీ కె.అప్పారావు మరియు ఇతరులకు చెందిన భూమి. (ప్లాట్ నెం.80/498) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టూషన్ వారి భూమి, పడమర: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టూషన్ వారి భూమి, ఉత్తరం: గొలంతర మౌజ సరిహద్దు, దక్షిణం: ప్లాట్ నెం.80లోని భూమి.(ప్లాట్ నెం.66) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.76లోని భూమి, పడమర: ప్లాట్ నెం.67లోని భూమి. ఉత్తరం: ప్లాట్ నెం.79లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.63 & 477లోని భూమి. (ప్లాట్ నెం.78) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.79లోని భూమి, పడమర: ప్లాట్ నెం.76లోని భూమి. ఉత్తరం: ప్లాట్ నెం.80లోని భూమి, దక్షిణం: ప్లాట్ నెం.53 & 67లోని భూమి. (ప్లాట్ నెం.75) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: రెవిన్యూ ప్లాట్ నెం.77, పడమర: రెవిన్యూ ప్లాట్ నెం.75, ఉత్తరం: ప్లాట్ నెం.77లోని భూమి, దక్షిణం: నడక దారి. (ప్లాట్ నెం.75) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: ప్లాట్ నెం.76, పడమర: ప్లాటు నెం.75, ఉత్తరం: నడక దారి, దక్షిణం: ప్లాట్ నెం.69.(ప్లాట్ నెం.75) ఉమ్మడి ఆస్తులు: తూర్పు: రెవిన్యూ ప్లాట్ నెం.76, పడమర: నడకదారి, ఉత్తరం: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ వారి రెవిన్యూ ప్లాట్ నెం.75, దక్షిణం: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ వారి రెవిన్యూ ప్లాట్ నెం.75.

తేది: 12-07-2024, ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



పరశురామావతారంలో

## దర్శనమిచ్చిన జగన్నాథుడు

చోడవరం, జూలై 13, ప్రభాతవార్త

జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా అయిదోరోజు శనివారం స్వామివారు పరుశామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ ఉత్సవాలు మిగతా 6లో

## ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక భావం ఉండాలి..



ఎస్‌టిబిఎల్ బాలాజీ దివ్య క్షేత్రంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

9లో

## ఐపిఎస్ అధికారుల బదిలీ



విశాఖ సిటి డీసీపీ-1గా అజిత వేజెండ్ల -విశాఖ సిటీ డీసీపీ-2గా తుహిన్ సిన్హా -ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్

9లో

సిఐ గోవిందరావుపై

## హోంమంత్రి అనిత సీరియస్



6లో

సిబ్బంది సంక్షేమానికే..

## మొదటి ప్రాధాన్యం

కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తున్నందుకే పోలీసులకు మంచి పేరు -పదోన్నతి గుర్తుండిపోయేలా సిబ్బందికి సత్కారాలు -విశాఖ పోలీస్ కమిషనర్‌శంఖబ్రాత బాగ్చి



9లో

గిరి ప్రదక్షిణకు ముందే..

## బిఆర్టీఎస్ పనులు పూర్తి కావాలి

అధికారులకు స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్



9లో

కలిసి పనిచేద్దాం..

## ప్రజలకు మెరుగైన సేవలందిద్దాం..



కేజీహెచ్ పర్యటనలో వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ -సిటి ఎంఆర్‌ఐ స్కానింగ్ సెంటర్ల పరిశీలన, సేవలపై ఆరా

9లో

## విశాఖలో భారీగా గంజాయి పట్టివేత..!

ఆటోలో తరలిస్తుండగా గుర్తింపు -ఎంవిపి పోలీసుల అదుపులో నేరస్తులు 6లో

## యరకన్నపాలెం సమీపంలో కనుజ వధ

ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఫారెస్టు అధికారులు



6లో

రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో..

## ముగ్గురు మహిళలు దుర్మరణం



9లో

చాపరాయి జలపాతం వద్ద

## పర్యాటకుల సందడి




9లో

## ఇళ్ల చోరీల నేరస్తులు అరెస్ట్

పెందుర్తి, ఆరిలోవ పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాలు -235 గ్రాముల బంగారం, 1935 గ్రాముల వెండి స్వాధీనం -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన క్రైం డీసీపీ వెంకటరత్నం






9లో

డ్యాన్స్ చేస్తూ..

## కోడి తల కొరికిన డ్యాన్సర్

పెటా ఇండియా ఫిర్యాదు -అనకాపల్లిలో కేసు నమోదు -డాన్సర్స్‌తో పాటు నిర్వాహకులపైనా కేసు



9లో

## రాజయ్యపేటలో అగ్నిప్రమాదం

ఒక పూరిల్లు దగ్ధం



8లో

పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌ను

## ఆకస్మికంగా సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి

వాస్తవిక పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తున్న వైనం -ఏ సమస్య ఉన్నా 79950 95799 నెంబరుకు సమాచారం ఇవ్వాలంటూ ప్రజలకు విజ్ఞప్తి



9లో

15న బీజేపీ విశాఖ పార్లమెంట్

## నియోజకవర్గ అభినందన సభ

జగదాంబ, జూలై 13, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అభినందన సభను ఈనెల 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు అక్కయ్యపాలెం సాగరమాల కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు బిజెపి ఎపి స్టేట్ మీడియా కో-ఆర్డినేటర్ డిఎస్.వర్మ తెలిపారు. ఈ అభినందన సభలో కేంద్ర ఉక్కు, పరిశ్రమల సహాయ మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు వై.సత్యకుమార్‌యాదవ్, బిజెపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి,అనకాపల్లి బిజెపి లోక్‌సభ సభ్యులు సిఎంరమేష్, బిజెపి విశాఖనార్త్ శాసనసభ్యులు పెను మత్స విష్ణుకుమార్‌రాజు, బిజెపి ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎస్.ఈశ్వర్‌రావు విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమానికి బిజెపి కార్యకర్తలు, వివిధ స్థాయి నాయకులు పాల్గొనాల్సిందిగా కోరారు.

## 30 రోజుల్లో అద్భుతం చేసిన కూటమి ప్రభుత్వం



అనకాపల్లి, ప్రభాత వార్త, జూలై 13 : ఐదేళ్లలో జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో చేయలేని పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక నెల కాలంలోనే అద్భుతమైన పనులను చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ఈరోజు పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధానమైన ఐదు డిమాండ్లను మెగా డీఎస్సీ, వృద్ధాప్య పెన్షన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, అన్నా క్యాంటీన్లు, ఉచిత ఇసుక కార్యక్రమాలను అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు . దీనికి పూర్తి సహాయ సహకారాలు పవన్ కళ్యాణ్, మోడీ ప్రభుత్వం అందిస్తున్నారని, నాగ జగదీష్ అన్నారు. 30 రోజుల్లో 30 కార్యక్రమాలను నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం అమలుకు నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రంలో జరుగుతున్న స్మగ్లింగ్ కార్యక్రమాలు గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం లాంటి వాటికి కఠిన చర్యలు తీసుకుంటూ కట్టడి చేయడానికి అధికారులకు ఆదేశాలిస్తూ, ప్రజలకు రైతులకు జీవనాడి పోల వరం ప్రాజెక్టు సందర్శించి, వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన విషయాలను ప్రజలకు శ్వేత పత్ర రూపంలో విడుదల చేసి ప్రజల ముందు ఉంచారన్నారు.

## రాజయ్యపేటలో పూరీ రథయాత్ర



నక్కపల్లి, ప్రభాతవార్త: దేశంలో ప్రతిష్టాత్మంగా జరుగుతున్న పూరి రథయాత్రలో భాగంగా మండలంలోని రాజయ్యపేటలో వందలాది మంది భక్తులు శుక్రవారం రథయాత్రను నిర్వహించారు. రథంపై స్వామివారి నుంచి పురవీధుల్లో లాగారు.

## ముఖ్యమంత్రి దృష్టికి పలు సమస్యలు



నక్కపల్లి, ప్రభాతవార్త: పాయకరావుపేట నియోజకవర్గంలో రాయవరం మండలం దార్లపూడిలో గల పోలవరం ప్రాజెక్ట్ లెఫ్ట్ కెనాల్ పరిశీలనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబును మర్యాదపూర్వంకగా కలిసిన కొప్పిశెట్టి బుజ్జి ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమస్యలు గురించి విన్నపత్రం అం దజేశారు. ఉపమాక పంచాయతీకి సంబంధించిన పలు సమస్యలు వివరించారు.

## చిన్నారులు మంచి ఫలితాలు సాధించాలి



నక్కపల్లి , ప్రభాతవార్త: విద్యార్థులు ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, టీ.డీ.పీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ లు అన్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ నేతల జయరత్న కుమారి, సీనియర్ నేత వెంకటేష్, ఎం.పీ.పీ. వై.రత్నం, వైస్ ఎం.పీ.పీ. వీసం నానాజీ చేతులమీదుగా విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు..జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. హైస్కూలు హెచ్. ఎమ్.రాణీలలిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో బి.జె.పి. మండల శాఖ అధ్యక్షు లు కోసూరి శ్రీను, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, టిడిపి పట్టణ అధ్యక్షులు అద్దూరి లోవరాజు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోసూరి నానితో పాటు జనసేన, టిడిపి నాయకులు మీగడ సత్తిబాబు, మీసాల ఉమామహేశ్వరరావు అద్దూరి భూషణం,పచ్చిపులుసు నాగేశ్వరరావు,నాగిరెడ్డి వెంకటరమణ, గిడుతూరి బాబ్జి, ఉపాధ్యాయులు టీ.వీ.రమణ, సుందరరావు, సత్యవతి, ఝాన్సీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసంతో రైతులకు లాభాలు






మాడుగుల, జూలై 13: చీడికాడ మండలంలోని జైతవరం, బి సింగవరం, జి. కొత్తపల్లి, గ్రామాలలో శనివారం పాడి రైతులకు పశు గ్రాసం ఆవశ్యకత లాభాలు గురించి వివరించారు అలానే సీజనల్ వ్యాధుల పై అవగాహన సిబ్బంది అవగాహన కల్పించారు. అలాగే రైతులకు సూపర్ నేపియర్, రెడ్ నేపియర్ కనుపులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు సమర్థక శాఖసహాయకులు, మూర్త శ్రీనివాసరావు, కురచా అర్జున్ మూర్తి, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యలతోనే ప్రమాదాల నివారణ



ఆనందపురం, జులై 13, ప్రభాతవార్త : ఏ రంగంలోనైనా ముందస్తు చర్యలు, జాగ్రత్తలు తీసుకుంటేనే రాబోయే ప్రమాదాలను నివారించడానికి ఆస్కారం ఉంటుందని జాతీయ విపత్తుల నివారణ సంస్థ అధికారి ఈశ్వరరావు చెప్పారు. మండలంలోని వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం పారిశ్రామిక వాడ వద్ద శనివారం విశాఖ ఇంపెక్స్ సంస్థ, ప్లైవుడ్ పరిశ్రమలు సంయుక్తంగా ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ పరిశ్రమలు కానీ ఏవైనా ఇతర సంస్థలను ఏర్పాటు చేసేటప్పుడు అత్యవసర ద్వారాలను తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక సంస్థ నిర్దేశించిన ప్రకారం ముందస్తు రక్షణ చర్యలు, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మండే స్వభావం గల పదార్థాలు ఉండే పరిశ్రమలలో మంటలను ఆర్పే పరికరాలతో పాటు వాటి నుంచి రక్షించుకొని బయటికి వెళ్లిపోవ డానికి అవసరమైన సామగ్రిని సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. తుఫానులు, వరదలు సంభవించేటప్పుడు ముందస్తు హెచ్చరికలను పరిగణలో తీసుకొని సురక్షిత ప్రాంతాలకు ప్రజలు తరలి వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదం, తుఫానులు వరదలు సంభవించేటప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అన్న అంశాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పరిచారు. పరిశ్రమల యజమానులు, కార్మికులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలూ చూడదగ్గ సినిమా 'డార్లింగ్' : హీరో




విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త : డార్లింగ్ (వై దిస్ కొలవెరి) సినిమా అన్ని వర్గాలూ చూడదగ్గ సినిమా అని హీరో ప్రియదర్శి, హీరోయిన్ నభానటేశ్ తెలిపారు. చిత్రం ప్రమోషన్‌లో భాగంగా శనివారం నగరంలోని ఓ హోటల్‌లో చిత్ర యూనిట్ సందడి చేసి అనంతరం మీడియాతో మాట్లాడింది. హీరో మాట్లాడుతూ ఈ నెల 19న సినిమా రిలీజవుతుందని, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మించారన్నారు. వివేక్ సాగర్ మంచి సంగీతం అందించారని, ఆయనకు ఇది 25వ చిత్రం అని, కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అని, రెండేళ్ళ తర్వాత నభా నటేశ్ నటించిన చిత్రమని, మురళీధర్ గౌడ్ వంటి నటులు బాగా చేశారన్నారు. భార్య భర్తల మధ్య గొడవల నేపథ్యంలో హాస్యం నవ్విస్తుందన్నారు. ఈ చిత్రంలో ఏడు పాటలున్నాయని, బలగం, ఓం భీమ్ భుష్ తరువాత ఈ సినిమా హిట్‌తో హ్యాట్రిక్ కొడతానని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరోయిన్ నభానటేష్ మాట్లాడుతూ విశాఖ ఎప్పుడు వచ్చినా బీచ్ చూడగానే ఆనందం కలుగుతుం దన్నారు. ఈ సినిమా ఫన్ ఎంటర్‌టైనర్ అని, భావోద్వేగాలుంటాయని, ఇస్మార్ట్ శంకర్ తరహా పాత్ర మళ్ళీ ఎప్పుడు వస్తుందో చూడాలన్నారు. నటుడు విష్ణు మాట్లాడుతూ ఈ సినిమా ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్ టైనర్ అన్నారు. నటుడు తేజ మాట్లాడుతూ భార్య చేతిలో భర్త ఇబ్బంది పడితే పక్కనే ఉండే తాము కూడా ఆనందించే పాత్రల్లో కనిపిస్తామన్నారు. డైరెక్టర్ అశ్విన్‌రామ్ ఈ చిత్రాన్ని ఆద్యంతం హాస్యభరితంగా తెర కెక్కించారన్నారు.

## రేపు రంపచోడవరంలో "మీకోసం"

### కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు,జూలై13,ప్రభాతవార్త: ఈ నెల 15వ తేదీ సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతి శుక్రవారం పాడేరులో జరుగుతున్న మీకోసం కార్యక్రమానికి చింతూరు రంపచోడవరం డివిజన్ల నుండి కూడా ఫిర్యాదుదారులు వస్తున్న నేపథ్యంలో వారికి ఇబ్బంది లేకుండా రంపచోడవరంలోనే ఈ సోమవారం మీకోసం కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులు స్వీకరిస్తామని కలెక్టర్ వివరించారు. ఆయా డివిజన్లోని మండలాల ప్రజలు సోమవారం కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదులు అందజేయవచ్చని, అందిన ఫిర్యాదులపై తక్షణ పరిష్కారం చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## వెంకయ్య నాయుడు ఘన సత్కారం



గాజువాక, జులై 13, ప్రభాతవార్త : 75 వసంతాలు పూర్తి చేసుకున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు శనివారం షీలానగర్ ఎస్‌టిబిఎల్ వద్ద నున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంను దర్శించుకోవడానికి విచ్చేసారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయడుని 70వ వార్డ్ టీడీపీ నాయకులు చింతపల్లి సతీష్ ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి, పూలబొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. వెంకయ్య నాయుడు ఎంతోమందికి స్ఫూర్తిదాయకులని సతీష్ తెలిపారు. రాజకీయాలలో మచ్చ లేని నాయకుడు,విద్యార్థి నాయకుడు నుంచి భారత ఉప రాష్ట్రపతిగా ఆయన ప్రస్థానం భావితరాలకు ఆదర్శమని సతీష్ తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు జనసేన ఆర్థిక సహాయం



నక్కపల్లి, ప్రభాత వార్త: రాజయ్యపేట గ్రామంలో శనివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన ఆ బాధిత కుటుంబానికి జనసేన అండగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు స్పందించి పార్టీ నాయకులకు తక్షణమే ఆదుకోమని ఆదేశాలు జారీ చేశారు. బాధితురాలు పీక్కి పపాయమ్మ కుటుంబాన్ని పరామర్శించిన రాజయ్యపేట జనసేన పార్టీ అధ్యక్షులు పీక్కి స్వామి నాయకత్వంలో నిత్యవసర సరుకులు ఆర్థికసాయం రూ.5000 వేలు అందజేశారు. జనసేన పార్టీ సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, బత్తిన గోవింద, బంగారి రాజు, కోళ్లు గోవింద్, పీక్కి తాతాజీ, పొన్నాడ భూలోక, బొంది తాతారావు, ఏరిపల్లి మహేష్ ,వంశీ, దైలపల్లి కాశీ ,రాజయ్యపేట జనసైనికుల చేతుల మీదుగా అందజేశారు. స్పందించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుంచి రాబోయేవి వచ్చేటట్టు చేస్తామని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

## ఏకలవ్య విద్యా సంస్థల్లో స్థానికులను అధ్యాపకులుగా నియమించాలి



పాడేరు,జూలై13,ప్రభాతవార్త: ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ విద్యా సంస్థల్లో (ఇ .ఎం.అర్. ఐ)స్థానికులకే ఉపాధ్యాయులుగా నియమిం చాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. ధర్మన్న పడాల్ పి. బాలదేవ్ విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు.వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకలవ్య విద్యాసంస్థలు 28 ఉన్నాయని, ఎక్కువ భాగం ఏజెన్సీ ప్రాంత షెడ్యూల్డు ఏరియాలో ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో సుమారు 15 వేల మంది ఆదివాసీ విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు. ఇ.ఎం అర్. ఐ ఏర్పాటు చేసినప్పటి నుంచి స్థానిక ఉపాధ్యాయులు బోధన సిబ్బందిగా వుండేవారని కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వ నియమించిన టీచర్స్, లెక్చర్స్ రాష్ట్రంలోని విధులు నిర్వహి స్తున్నారన్నారు. బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యానా రాజస్థాన్ ఢిల్లీ హర్యానా రాష్ట్రాల నుంచి వచ్చినవారు ఉండటంతో హిందీ భాషలోనే అన్ని పాఠాలు బోధన జరుగుతుం డతంతో గిరిజన విద్యార్థులకు ఏమి అర్థం కాక తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికే ఏలూరు, పాడేరు నెల్లూరు, గుమ్మలక్షిపురంలో ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులు పాఠాలు అర్థం కాక పాఠశాల విడిచి వెళ్లిపోతమని ఆందోళన చెందుతున్నారని ఇదే పద్ధతి కొనసాగితే డ్రాప్‌ఔట్స్ పెరిగుతాయని వారు ఆందోళన వ్యక్తం చేసారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. ధర్మన్న పడాల్ పి.బాలదేవ్ హెచ్చరించారు.

## డిఎస్‌సి శిక్షణ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం




అరకులోయ, జూలై 13, ప్రభాత వార్త : అరకులోయలో ప్రారంభమైన డి ఎస్ సి శిక్షణ కేంద్రం సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. శనివారం స్థానిక గిరిజన భవనం వద్ద శ్రీ సరస్వతి డి ఎస్ సి శిక్షణా కేంద్రం ప్రారంభం అయ్యింది. ఈ శిక్షణ కేంద్రంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖపట్నం, విజయనగరం, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ తీసుకొనే బదులు, అరకు లో ఏర్పాటుచేసిన కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందుతే బాగుంటుందని అన్నారు. కోచింగ్ సెంటర్లో మంచి ప్రతిభ కలిగిన శిక్షకులు ఉన్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కొత్తభల్లుగుడ ఎంపీటీసీ స్వాభి రాంమూర్తి, లైగండ గ్రామ పంచాయితి సర్పంచ్ తాంగుల త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ




ఆనందపురం, జూలై 13, ప్రభాతవార్త : పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి చెప్పారు. మండలం లోని కుసులవాడ పంచాయితీ ఇచ్చాపురం గ్రామం లో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యం లో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం కాలం లో ఎక్కువగా వచ్చే మలేరియా వ్యాధి రాకుండా వుండాలంటే దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. ఇంటి లోని నీటి నిల్వలు ఎక్కువ రోజులు వుంటే వాటిలో దోమలు గుడ్లు పెట్టి తద్వారా దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. లార్వా దశ లోనే దోమల వ్యాప్తి నీ అరికట్టాలని, దాని కోసం నీటినిల్వలు వుండే పాత్రలు ఇతర సామాగ్రి లో వారానికి ఒకసారి పూర్తిగా నీటి నిల్వలు తీసివేసి కొత్త నీటిని నింపాలని కోరారు. అలాగే తాగి పడవేసిన కొబ్బరి బొండాలు, టీ కప్పులు లలో వర్షం నీరు చేరి దోమల వ్యాప్తి జరుగుతుందని, దీనినీ కూడా అరికట్టాలని చెప్పారు. వైద్య శిబిరం 30 మందికి చికిత్స చేసి అనుమానం వున్న రోగులకు మలేరియా రక్త పరీక్షలు చేశారు. విరోచనాలు, టైఫాయిడ్ లాంటి వ్యాధులు రాకుండా పరిశుభ్రమైన ఆహారం, నీరు తీసుకోవాలని తెలిపారు. గ్రామం లోని అగన్వాడి కేంద్రం సందర్శించి ఆరోగ్య సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో అరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్,పార్వతమ్మ, ఆరోగ్య సేవకులు తారకేశ్, ఎం ఎల్ హెచ్ పీ స్వర్ణలత, ఏ ఎన్ ఎం మెట్ట దేవి, ఆశ కార్యకర్త దేముడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేటలో అగ్ని ప్రమాదం



నక్కపల్లి, జూలై 13: మండలం రాజయ్యపేట మత్యకార గ్రామంలో శనివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో ఒక పూరిల్లు దగ్ధమైంది. పిక్కి పాపయమ్మ ఇంట్లో వంట చేస్తుండగా, ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించడంతో ఇల్లు కాలిపోయిం ది... సమయంలో గ్యాస్ సిలిండర్ లీక్ అవ్వడంతో మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. ఈ అగ్నిప్ర మాదంలో రెండు తులాల బంగారం, రూ10వేలు నగదు, ఇంట్లో ఉన్న ఇతర సామాన్లు ఖాళీ బాధితులు వాపోయారు. నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. వీఆర్వో తాసిల్దార్ శ్రీకాంత్‌కి సమాచారం అందజేయడంతో విచారణ చేపట్టి జిల్లా కలెక్టర్ నివేదిక పంపిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అగ్ని ప్రమాదంపై మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. కుటుంబాన్ని ఆదుకోమని చెబుతూ తక్షణమే ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



నర్సీపట్నం, జూలై 13, ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నర్సీపట్నంలోని ఎలైట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. క్లబ్ నూతన అధ్యక్షుడిగా జి.శ్రీనివాసరావు, సెక్రటరీగా ఎస్. చైతన్య, ట్రెజరర్‌గా పి. వినోద్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాధిమా, సెకండ్ వైస్ ప్రెసిడెంట్గా నాగజ్యోతి, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ గా నరేష్, జాయింట్ సెక్రెటరీగా ఎన్. సుధీర్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. లయన్స్ డాక్టర్ రాఘవేంద్రరావు గోపాల్‌రావు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణం చేయిం చారు. గత సంవత్సరం పివిస్టీలుగా పని చేసిన వారిని నూతన కార్యవర్గం సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో లయన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, లయన్ డాక్టర్ రామకృష్ణ, లయన్స్ క్లబ్, నవ్యమెంబర్స్ పాల్గన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఇన్సలేషన్ ఫంక్షన్ సందర్భంగా పట్టణంలోని పేద వృద్ధురాలికి వీల్ చైరు బహుకరించారు.

## వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

### – జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



పాడేరు,జూలై13,ప్రభాతవార్త: జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ప్రతి మండ లంలో కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటుచేయాలని, ఎప్పటికప్పు డు ప్రజలను అప్రమత్తం చేస్తూ తన సూచనలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనుకోని సంఘటనలు సంభవిస్తే కలెక్టర్ కార్యాలయమునకు తెలియజేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు.

## జి.ఓ. నెంబర్ 54 గెజిట్ నోటిఫికేషన్ దహనం




పాడేరు,జూలై13, ప్రభాతవార్త: ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయానికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.నెంబర్ : 54ని గెజిట్ నోటిఫికేషన్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా-పాడేరులో ఐటిడిఏ గేటు ముందు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జిఓ కాపీను దగ్ధం చేస్తు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శివి. మహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలను ఈ ప్రభుత్వం కొనసాగించడం కొత్త సీసాలో పాత సారా చందంగా తయారైంది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగించే గ్యారంటీ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్)ను అమలు చేయడాన్ని యుటిఎఫ్ వ్యతిరేకిస్తు శనివారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు , పి.దేముడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కన్నయ్య మండల నాయకులు తుచ్చ మేఘనాథ్ , తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభానికి ఇత్తడి సేకరణ



మాడుగుల, జూలై 13 : మాడుగుల గల పురాతన శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో గల ధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగు ఏర్పాటు చేసేందుకు శనివారం మాడుగులలో ఉత్సవ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇంటింటికి ఇత్తడి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు రెండు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహిస్తారు. ఇప్పటికే ఈ ఆలయ అభివృద్ధికి పలువురు కృషి చేశారు అలాగే సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పెరుమాళ్ళ వెంకటరావు ఆలయ కమిటీ చైర్మన్ ఉన్నప్పుడు ధ్వజస్తంభం కూడా ఈ ఏర్పాటు చేశారు. అయితే అప్పట్లో ఇత్తడి తొడుగు లేకపోవడంతో అధి కాస్త ఎండకి వర్షానికి పాడైపోయే అవకాశం ఉన్నందున గ్రామంలో పలువురు భక్తులు ముందుకు వచ్చి ప్రజల నుంచి నేరుగా పాత ఇత్తడి సేకరించి ధ్వజస్తంభం తొడుగు ఏర్పాటు చేయాలని భావించారు దీంతో గ్రామస్తులు వెంటనే స్పందించి తమ ఇళ్లల్లో గల వివిధ రకాల పాత ఇత్తడి సామాగ్రిని ధ్వజ స్తంభం తొడుగులో తమ సహకారాన్ని కూడా అందిస్తున్నారు. ఇందుకు నిర్వాహకులను అభినందిస్తున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, సమరసిత సేవ ఫౌండేషన్ జిల్లా ప్రచార కార్యదర్శి సన్యాసి శెట్టి పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ



పాడేరు,జూలై13,ప్రభాతవార్త: వాతావరణం మార్పులు, వర్షాకాలంలో సీజనల్ జ్వరాలపై ఆశ్రమ పాఠశాలల్లో విద్యనభ్యసించిన గిరిజన విద్యార్థుల పట్ల వార్డెన్లు,ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్టు పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు ఆదేశించినట్టు పేర్కొన్నారు.మన్యంలో గత వారం రోజులుగా జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని శుక్రవారం రాత్రి డిడి కొండలరావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఆస్పత్రిలో జ్వరాలతో ఆరుగురు విద్యార్దులు వైద్య చికిత్స లు నిమిత్తం జాయిన్ అయిన సమాచారాన్ని తెలుసుకొని విద్యార్థులకు అందుతున్న వైద్యం పై అరా తీసేందుకు వెళ్లారు.దీంతో వైద్యం పొందుతున్న విద్యార్థుల వార్డుల్లోకి డీ డీ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు.అలాగే విద్యార్థులకు వైద్య సిబ్బంది అందిస్తున్న చికిత్స లపై అరా తీశారు.అత్యవసర వైద్యం కోసం ఇక్కడ నుంచి విద్యార్దులు వచ్చినా వారిపట్ల వైద్యులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వారికి నయం అయ్యేవరకు జాగ్రత్తలు తీసుకోవాలని డీ డీ వైద్యులను,సిబ్బందిని కోరారు.పాడేరు ఆస్పత్రిలో ఆరుగురు విద్యార్దులు జ్వరం తో బాధపడుతూ వైద్యం కోసం ఆస్పత్రిలో చేరగా వైద్య పరీక్షలు అనంతరం ముగ్గురు విద్యార్థులకు మలేరియా ముగ్గురు విద్యార్దులకు వైరల్ ఫీవర్ ఉన్నట్టు నిర్ధారణ కావడం తో వారికి ఆయా వైద్య చికిత్స లు నిర్వహిస్తున్నట్టు డిడి కొండలరావు తెలిపారు.సీజనల్ జ్వరాలు రాకుండా ఆశ్రమ పాఠశాలల వార్డెన్లు,ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ విద్యార్దులు జ్వరాలతో బాధపడితే తక్షణమే స్పందించి వారికి ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని ఎవరైనా విద్యార్దులు ఆరోగ్యం పట్ల ఎవరైనా నిర్లక్షం గా వ్యవహరించినా అనారోగ్యం తో ఎవరైనా ఆశ్రమాల్లో మృత్యువాత పడినా ఆయా ఆశ్రమాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిడి కొండలరావు హెచ్చరించారు.

## ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుగా నారాయణ్



విశాఖపట్నం, జూలై 13: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా పోతుమహంతి నారాయణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రైల్వే న్యూ కాలనీలోని సింకా గ్రాండ్లో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖ పట్నం జిల్లా సర్వసభ్య సమావేశంలో జరిగిన ఎన్నికల్లో నారాయణ్‌ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకులుగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, కొండబాబు హాజరయ్యారు.1990లో జర్నలిస్ట్‌గా ఉద్యోగంలో చేరిన నారాయణ్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యదర్శి గాను ఏపీయూడబ్ల్యూజే విశాఖపట్నం నగర అధ్యక్షులుగాను పనిచేశారు. ప్రస్తుతం ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, బీమా, వారి సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులపై దాడులు నియంత్రణకు అన్నీ చర్యలు చేపడతామన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... పి ఓ కావూరి చైతన్య



ఎటపాక, జూలై 13, ప్రభాత వార్త: వరద ప్రవాహ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య పేర్కొన్నారు. శనివారం సాయంకాలం కన్నాయి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ఎటపాక మండలంలోని వరదలు ప్రవహించే ప్రాంతాలను ప్రాజెక్ట్ అధికారి ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలతో వరదలపై అవగాహన కల్పించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా చింతూరు ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య మాట్లాడుతూ వరద ముంపునకు గురయ్యే బాధితుల కోసం ఎక్కడికక్కడ సహాయక చర్యలు చేపట్టే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద ముంపు బాధితుల కోసం సహాయక చర్యల్లో భాగంగా లాంచీలు, కంట్రీ బోట్లు, బియ్యం ఎక్కడికి అక్కడ సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నది ప్రవాహ ప్రాంతంలో ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా సమస్యలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. వరద ప్రవాహ ప్రాంతంలోని వృద్ధులకు, గర్భిణీ స్త్రీలను గుర్తించి ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేయుచున్నావని ఆయన తెలిపారు. వరదలు ఎక్కువ వచ్చిన యెడల వరద బాధితుల కోసం పునరావాస కేంద్రాలు కూడా సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి వెంట తాసిల్దార్ శేఖర్, ఎంపీడీవో మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ అధికారుల బదిలీ

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త ):

రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ జీఓఆర్టీ నంబర్ 1252 జారీ చేశారు. అదే విధంగా పలువురు అధికారులకు డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు.. విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 1గా అజిత వేజెండ్లను నియమించారు . విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 2 గా తుహిన్ సిన్హా ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. అజిత వేజెండ్ల విశాఖలో స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో ఆడిషన్ కమిషనర్ గా పనిచేసారు .. గంజాయి రవాణా ,సాగు,అక్రమ మద్యం రవాణా నియంత్రణకు కృషి చేసారు .. తుహిన్ సిన్హా ఏ.ఎస్.ఆర్ జిల్లా ఎస్పీగా పనిచేసారు. అలాగే శ్రీకాకుళం ఎస్పీగా కేవీ మహేశ్వర్‌రెడ్డి,విజయనగరం ఎస్పీగా వకుల్ జిందాల్, అనకాపల్లి జిల్లా ఎస్పీగా ఎం.దీపిక,సత్యసాయి జిల్లా ఎస్పీగా వి.రత్న, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డి, కాకినాడ జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్, గుంటూరు జిల్లా ఎస్పీగా ఎస్.సతీశ్‌కుమార్, అల్లూరి జిల్లా ఎస్పీగా అమిత్ బర్దార్, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా అద్నాన్ నయీమ్ ఆస్మీ,తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా డి.నరసింహ కిషోర్, అన్నమయ్య జిల్లా ఎస్పీగా వి.విద్యాసాగర్ నాయుడు, కోనసీమ జిల్లా ఎస్పీగా బి.కృష్ణారావు, కృష్ణజిల్లా ఎస్పీగా ఆర్.గంగాధర్‌రావు, ఏలూరు జిల్లా ఎస్పీగా కె.ప్రతాప్ శివకిషోర్, పల్నాడు జిల్లా ఎస్పీగా కె.శ్రీనివాసరావు, ఏపీఎస్పీ విజయనగరం బెటాలియన్ కమాండెంట్‌గా మల్లికాగార్గ్, ప్రకాశం జిల్లా ఎస్పీగా ఏ.ఆర్.దామోదర్ ,కర్నూలు జిల్లా ఎస్పీగా జి.బిందు మాధవ,నెల్లూరు జిల్లా ఎస్పీగా జి.కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీగా అధిరాజ్ సింగ్ రానా, కడప జిల్లా ఎస్పీగా వి.హర్షవర్ధన్ రాజు, అనంతపురం జిల్లా ఎస్పీగా కేవీ మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్.సుబ్బారాయుడు,ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగానూ సుబ్బారాయుడుకు అదనపు బాధ్యతలు, ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్‌గా(శాంతిభద్రతలు) గౌతమీ శాలి ,ఇంటెలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా వి.గీతాదేవి, అలాగే రఘువీరారెడ్డి, సిద్ధార్థ్, సుమిత్ సునీల్, పి.జగదీశ్, ఎస్.శ్రీధర్, సత్తిబాబు, రాధిక, మేరీ ప్రశాంతి, ఆరిఫ్ హాఫీజ్‌కు లకు డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించారు .

# ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక భావం ఉండాలి

గాజువాక,జులై 13,ప్రభాతవార్త :

మానవ జీవితంలో ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక భావం ఉండాలని మాజీ భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అన్నారు. వెంకయ్యనాయుడు 75వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం షీలానగర్లో ఎస్ టి బిఎల్ లో ఉన్న శ్రీ తిరుమల బాలాజీ దివ్య క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. ఆలయ సభ్యులు ఆయనకి ఘనస్వాగతం పలికారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ శ్రీనివాసుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. భక్తి భావంతో ప్రజలంతా ఉండాలని, అప్పుడే దేశం సుఖంగా ఉంటుదని, రోజూ దేవాలయాన్ని సందర్శించడం వల్ల మనశాంతి లభిస్తుందన్నారు. మన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొనే ఉంటామని, ఆలయాల్లో భజనలు, పూజలు చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. భారతదేశం వసుదైనా కుటుంబం అని,అంతా మన కుటుంబమే అనుకోవాలని అన్నారు. ఆనందంగా ఉంటే అన్నీ బాగుంటాయని, షేర్ అండ్ కేర్ అవసరమని, అందర్నీ కలుసుకో ఇతరులతో పంచుకో అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీతో పాటు ఎస్ టీబీఎల్ ఎండీ కృష్ణ, మహేష్, 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్, గాజువాక నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికే మొదటి ప్రాధాన్యం

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త ):** కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తునందుకే పోలీసులకు మంచి పేరు వస్తుందని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చి అన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ లో మొట్టమొదటి సారిగా సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ ఆయన కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.. నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన పదోన్నతి పొందిన 19 మంది సిబ్బందిని శనివారం నగర పోలీసు సమావేశమందిరం (టెంపుల్ ఆఫ్ లెర్నింగ్) లో సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేసారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది విధి నిర్వహణలో ఎండనకా,వాననకా కృషి చేస్తున్నారన్నారు. పోలీసు శాఖలో సిబ్బందికి తమ సర్వీస్ లో ఒకటి, లేదా రెండు పదోన్నతలు వస్తాయని కొందరికి అవి కూడా రావని అందుకే ప్రభుత్వం ఇన్క్రిమెంట్ల రూపంలో మరో వెసులుబాటు కల్పించిందన్నారు, కాబట్టి సిబ్బందికి వచ్చే ఈ పదోన్నతిని సిబ్బంది సర్వీస్ అంతటా గుర్తుంచుకొనేలా చేయాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమం చేపట్టడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమాన్ని సిబ్బంది స్ఫూర్తి గా తీసుకొని విధులు నిర్వహించాలని అన్నారు.. నగరంలో గంజాయి, ఇతర డ్రగ్స్ ప్రధాన సమస్యగా ఉందనీ వాటిపై ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టడం జరిగినదని అన్నారు. డైనమిక్ చెక్ పోస్టులు, డికోయ్ పార్టీస్ , మెన్ పవర్ , సీసీటీవీ కెమెరాలు , వంటి చర్యలు చేపడుతున్నామన్నారు . కావున సిబ్బంది చేయి చేయి కలిపి నగరంలో గంజాయి ఇతర డ్రగ్స్ ను నిర్వీర్యం చేయుటకు మరింత దృఢముగా పనిచేయాలని తెలిపారు.అనంతరం పదోన్నతి పొందిన సిబ్బందికి నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను స్వయముగా అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కే.ఫక్కిరప్ప, డీసీపీ-2 సత్తిబాబు , డీసీపీ(క్రైమ్స్) వెంకటరత్నం , నగర పోలీసు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిప్రదక్షిణకు ముందే బిఆర్టిఎస్ పనులు పూర్తి కావాలి

విశాఖపట్నం, జూలై 13 :

ఈ నెల 20న జరగనున్న గిరి ప్రదక్షిణకు ముందే బి.ఆర్.టి.ఎస్ పనులు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జీవీఎంసి అధికారులను ఆదేశించారు. గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా అడవివరం జంక్షన్ నుంచి పాత గోశాల వరకు జిల్లా కలెక్టర్ శనివారం పర్యటించి, బి.ఆర్. టి.ఎస్ రహదారి పనులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20న జరగనున్న గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. కావున ఆ సమయానికి ముందుగానే మిగిలిన బి.ఆర్.టి.ఎస్ రహదారి పనులు పూర్తి కావాలన్నారు. రహదారి పనులతో పాటు అవసరమైన విద్యుత్ దీపాలను సిద్ధం చేయాలన్నారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు రహదారిలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. రథం ఏర్పాట్లను గురించి ఈఓను అడిగి తెలుసుకున్న కలెక్టర్ తొలిపావంచ వద్ద భక్తులు కొబ్బరికాయలు కొట్టి గిరిప్రదక్షిణలో భక్తులు పాల్గొననున్నందున, అక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా గట్టి పోలీస్ బందోబస్తు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సింహాచలం దేవస్థానం ఆలయ ఈ.ఓ ఎస్.శ్రీనివాసమూర్తిని ఆదేశించారు. గిరిప్రదక్షిణపై మరలా సమావేశం ఏర్పాటుచేస్తామని, ఈలోగా పెండింగ్ పనులన్నీ పూర్తి కావాలన్నారు. సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, ఎస్.ఈ వినయ్ కుమార్, సింహాచలం దేవస్థానం ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చాపరాయికి పర్యాటకుల సందడి

**దుంబ్రిగుడ రూరల్, జులై 13 ప్రభాతవార్త:** ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద శనివారం మైదాన ప్రాంతం నుంచి తిలకించేందుకు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. దీంతో చాపరాయిలో చిన్నారులతో ఆటపాటలతో సందడి చేశారు. జలపాతం వద్ద స్నానాలు చేస్తూ కాసేపు ఉల్లాసంగా గడుపుతూ ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. ఇక్కడ దొరికే బ్యాంబు చికెన్, కవ పుల్లలు తింటూ వారి ఆనందాన్ని ఒకరికొకరు కుటుంబ సమేతంగా పంచుకున్నారు.

# మన్యంలో భారీ వర్షం

**దుంబ్రిగుడ రూరల్ జులై 13 ప్రభత వార్త :** మన్యంలో శనివారం తెల్లవారుజాము నుంచి ఏడ తెలుపు లేకుండా భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో గిరిజన రైతులు వివిధ వ్యవసాయ పనుల్లో వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెట్ట భూములకు వర్షం అనుకూలంగా ఉంటుందని రైతులు అంటున్నారు. ఈ వర్షంతో చాపరాయి గెడ్డ, సంపంగి గెడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో గెడ్డలను దాటేందుకు ఆ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# గంటా శారదమ్మకు ధన్యవాదాలు



**భీమునిపట్నం ,జూలై 13 ,ప్రభాత వార్త:** ఒడిస్సా మల్కన్ గిరి జిల్లా పొడియా మట్టేరు విలేజ్ లో నివసిస్తున్న 100 మంది గిరిజన విద్యార్థులకు శానిటరి నేప్కిన్ పేడ్స్ అవసరమని అదస్సా నాగుల వెంపాడ శ్రీనివాసరెడ్డిని కలిసి అడగడం జరిగింది అడిగిన వెంటనే ఆయన స్పందించి గంటా శారద హెల్ఫింగ్ హేండ్స్ అధ్యక్షులు శ్రీమతి గంటా శారదకు తెలియ జేశారు. వెంటనే ఆమె నేనున్నానంటూ గిరిజన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారు. చేసినందుకు గాను గిరిజన విద్యార్థులు ఆనందంతో గంటా శారదమ్మకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కలిసి పని చేద్దాం... ప్రజలకు మెరుగైన సేవలందిద్దాం

**విశాఖపట్నం, జూలై 13 :** అందరం కలిసి సమష్టిగా పని చేద్దామని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిద్దామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం కేజీహెచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సి.టి., ఎం.ఆర్.ఐ. స్కానింగ్ సెంటర్లను పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. పర్యటనలో భాగంగా సూపరింటెండెంట్ కార్యాలయ పరిధిలోని సమావేశ మందిరంలో కేజీహెచ్ లోని వివిధ విభాగాల అధిపతులతో సమావేశమయ్యారు. అక్కడున్న పరిస్థితులను తెలుసుకున్నారు. కేజీహెచ్ లోని వార్డులు, ఇన్ పేషంట్స్, ఔట్ పేషెంట్స్, మందుల వినియోగం, ఉద్యోగుల సంఖ్య తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో భాగస్వామ్యమైన కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఏఎంసి ప్రిన్సిపాల్ జి. బుచ్చిరాజు అక్కడి పరిస్థితుల గురించి వివరించారు. కేజీహెచ్ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలలోని ప్రజలకు అందుతున్న సేవలపై కూలంకషంగా చెప్పారు. ఈ సందర్భంగా వైద్యాధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. అందరూ సమయపాలన పాటించాలని, ప్రజలు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. బాధ్యతగా పని చేయాలని, అందరూ సమన్వయంతో వ్యవహరించాలని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని వాటి పరిష్కారానికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతానని అన్నారు. కేజీహెచ్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, వైద్యులకు అన్ని విధాలుగా సహకరిస్తానని పేర్కొన్నారు. సమావేశంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఏఎంసి ప్రిన్సిపాల్ జి. బుచ్చిరాజు, వివిధ విభాగాల హెచ్.ఓ.డి.లు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# డ్యాన్స్ చేస్తూ కోడి తల కొరికేసిన డ్యాన్సర్..

**అనకాపల్లి, ప్రభాత వార్త, జూలై 13 :** జీవహింస మహా పాపం అని మన చట్టాలు చెబుతున్నాయి. కొందరు భక్తులు అమ్మవారికి కోళ్ళు, మేకలు బలి ఇస్తుంటారు. అదీ రహస్యంగా చేస్తుంటారు. ఎందుకంటే ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు అవుతుందనే భయంతో ఈ రకమైన మొక్కులు బాహాటంగా చేయరు. కానీ ఒక డాన్సర్ బహిరంగంగా ఒక స్టేజ్ పై అంతా చూస్తుండగా ఒక కోడి మెడ కొరికి రక్తం ముఖానికి పూసుకున్న భయానక ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది జనవరి నెలలో అనకాపల్లి లో జరిగిన గౌరీ పరమేశ్వరుల ఉత్సవంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఓ డ్యాన్సర్ నృత్య ప్రదర్శన చేస్తూ కోడిపెట్ట తలను కొరికివేయడం, ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారడంతో పెటా (పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్) ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. నృత్య ప్రదర్శనలో జనసందోహం ముందు ఒక వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కోడి తలను తన పళ్లతో కొరికి చంపాడని, ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ పోలీసు అధికారులను పెటా ఇండియా సంప్రదించింది. ప్రేక్షకుల్లో పిల్లలు కూడా ఉన్నారని, వినోదం పేరిట ఈ వీడియోను సోషల్ మీడియాలో కూడా షేర్ చేశారని పేర్కొంది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ, జంతువుల పట్ల క్రూరత్వం నిరోధక చట్టం-1960లోని సంబంధిత సెక్షన్ కింద డ్యాన్సర్‌తో పాటు నిర్వాహకులపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా ఈ డాన్స్ షో జరిగి సుమారు ఆరు నెలలు జరిగింది. ఈ వీడియో ఇప్పుడెందుకు వైరల్ అవుతుంది. పెటా సంస్థ ఇప్పుడెందుకు ఫిర్యాదు చేసింది. తెర వెనుక ఏం జరిగిందో తెలియాల్సి ఉంది.

# ఇళ్ల చోరీల నేరస్తులు అరెస్ట్

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):** విశాఖ నగరంలోని పెందుర్తి ,ఆరిలోవ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఇళ్ల చోరీలకు పాల్పడిన నేరస్తులను పోలీసులు అరెస్ట్ చేసారు. శనివారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డీసీపీ వెంకటరత్నం వివరాలు తెలియయజేసారు. శివానంద నగర్, భరత్ నగర్, ప్రహ్లాదపురంకు చెందిన శివ ప్రసాద్ కుటుంబం ఈ ఏడాది మే 23న తీర్థ యాత్రలకు వెళ్లారు. ఆ సమయంలో వారి ఇంట్లో దొంగలు పడి 403 గ్రాముల బంగారం,2620 గ్రాముల వెండి చోరీచేసారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.. ఇదే విధంగా ఆరిలోవ ,పెందుర్తి పోలీస్ స్టేషన్లలో పలు ఇళ్ల చోరీలు జరగడంతో దొంగల వేటకై ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి .. ఈ మేరకు ఇళ్ల చోరీల్లో ప్రధాన నిందితుడు హౌసింగ్ బోర్డు కాలనీ, భువనగిరి, యదాద్రి జిల్లాకు చెందిన గెద్దెల శ్రీనివాస రెడ్డి (53)గా గుర్తించారు. నేరస్తుడు సొంత వూరు గుంటూరు గా గుర్తించారు. అలాగే విశాలాక్షి నగర్ సహా కొన్ని ప్రాంతాల్లో ఏడు నేరాలు చేసినట్టు గుర్తించారు. నేరస్తుడు 2022 లో ఒక బైకు దొంగతనంతో ప్రారంభించి కొన్ని కేసుల్లో 13 నెలలు జైలు శిక్ష అనుభవించినట్టు విచారణలో తేలింది నేరస్తుడు గతంలోగాజువాక దరి మిందిలో నివాసం వుండేటపుడు నాలుగు కేసుల్లో శిక్ష పడింది. తర్వాత 2023 లో జైలు నుంచి విడుదల అయినట్టు డీసీపీ తెలిపారు. జైలులో నాగ మల్లేష్ పరిచయం అయ్యాడు. అతని ద్వారా తను బయటికి వచ్చిన తర్వాత సాయికిరణ్ పరిచయం అయ్యాడు.. తర్వాత రాజారావు అనే మరో నేరస్తుడితో పరిచయం ఏర్పరుచుకొని అందరూ కలిసి నేరాలకు పాల్పడినట్టు పోలీసుల విచారణలో తేలింది.. ఈ మేరకు పోలీసులు ప్రధాన నిందితుడితో పాటుగా మిగిలిన ముగ్గురిని అరెస్ట్ చేసారు. వీరి నుండి 235 గ్రాముల బంగారం, 1935 గ్రాముల వెండి ,బైకు స్వాధీనం చేసుకొన్నారు. మీడియా సమావేశంలో వెస్ట్ ఎసిపి (క్రైమ్ )సీ హెచ్. శ్యామల రావు, వెస్ట్ క్రైమ్ సీ ఐ ఎన్ శ్రీనివాస రావు, పెందుర్తి క్రైమ్ ఎస్ ఐ రుక్మాంధ రావు,హెచ్ సి నాగ రాజు, పీసీ జీ. శివ కృష్ణ, పీ సి పైడి రాజు పాల్గొన్నారు.

# ముడసర్లోవ పార్కు వద్ద పర్యావరణానికి హాని కలిగించే చర్యలు వద్దు

**విశాఖపట్నం:** ముడసర్లోవ పార్క్ పరిసరాల్లో పర్యావరణానికి హాని కలిగించే ఎలాంటి చర్యలూ చేపట్టవద్దని పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ జీవీఎంసీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. పార్కులో జీవీఎంసీ కట్టడాలు చేపడితే పర్యావరణ విధ్వంసానికి దారి తీస్తుందని, ఈ విషయాన్ని విశ్రాంత ఐఏఎస్ అధికారి, పర్యావరణవేత్త ఈ.ఎ.ఎస్. శర్మ రాసిన లేఖపై పవన్ కళ్యాణ్ స్పందించారు. నిత్యం వందలాది మంది ప్రజల సందర్శించే ముడసర్లోవ పార్కు 105 రకాల పక్షులకు ఆవాస ప్రాంతమని, జీవీఎంసీ ఆ పార్కులో భవనాల నిర్మాణానికి సిద్ధం అవుతోందని వచ్చిన వార్తలను ఉటంకిస్తూ.. ముడసర్లోవ పార్కును పరిరక్షించాలని కోరారు. ఈ విషయమై తక్షణం స్పందించిన ప్రవన్ కళ్యాణ్ జీవీఎంసీ అధికారుల వివరణ కోరారు. జీవీఎంసీ అధికారులు అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేదని తెలియచేశారు.

# 20న గురుపౌర్ణమి వేడుకలు

- షిర్డీ సాయి సంఘం అధ్యక్షుడు లక్ష్మీసత్యనారాయణ ప్రసాద్



**విశాఖ పట్నం:** నగరంలోని అక్కయ్యపాలెం పిరిడిసాయి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీసత్యనారాయణ ప్రసాద్, ప్రధాన అర్చకులు హరిగోపాల శర్మ తెలిపారు. అక్కయ్య పాలెం వద్ద గల ఆలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పౌర్ణమి వేడుకల్లో భాగంగా ఈనెల 20వ తేదిన స్వామి పల్లకి ఊరేగింపు సేవా కార్యక్రమంతో ఉత్సవాలు జరుగుతాయి అన్నారు. అలాగే, 21వ తేది ఉదయం నుంచి స్వామివారికి జలాభిషేకం, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక సుదర్శన హెరీమం సాయి బాబాకి అన్నాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏటా ఈ ఉత్సవాలు జరుగుతాయని గుర్తు చేశారు. చుట్టూ పక్కల ఉన్న కాలనీల భక్తులంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో ఆలయ కమిటీ సెక్రటరీ రేవతిరావు, ట్రేజరర్ పరమేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

# పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సిపీ శంఖబ్రత బాగ్చి

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):** విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దూకుడు పెంచారు .. ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఆయన అధికారులకు ,సిబ్బందికి తనదైన శైలిలో హెచ్చరికలు తెలియజేసారు .. విధుల్లో ప్రతీ ఒక్కరు క్రమశిక్షణ ,నిబద్ధత ,నిజాయితీలతో పనిచేయంటూ చెప్పకనే చెప్పారు .. అలాగే నగరంలోని వాస్తవిక పరిస్థితులను తెలుసుకోవడానికి స్వయంగా ఆయనే రంగంలోకి దిగారు .. శనివారం రాత్రి సీపీ శంఖబ్రత బాగ్చి అకస్మాత్తుగా నగరంలోని పిఎంపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా ఫిర్యాదు దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.. సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. స్టేషన్ జనరల్ డైరీ లో తన విజిటింగ్ హవర్స్ ను నోట్ చేసారు. సిపి మాట్లాడుతూ విశాఖ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రజలందరూ 7995095799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఎటువంటి సమాచారం తెలిసినా తెలియజేయమని చెప్పారు. ఎవరైనా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా సమాచారం ఇవ్వమని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలని , సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఇదిలా ఉండగా నగర పోలీస్ కమిషనేర్ దూకుడు పెంచడంతో అడపా దడపా నేరాలు చేసేవారితోపాటు, ప్రొఫెషనల్ క్రిమినల్స్, భూ కబ్జాదారులు గజగజ వణికిపోతున్నారు.మరో వైపు అవినీతి పోలీస్ సిబ్బంది వెన్నెల్లో కూడా వణుకు మొదలైంది ..

# సంఘ సేవకులకు డొక్కా సీతమ్మ ఆదర్శం కావాలి



**ఆనందపురం, జూలై 13, ప్రభాతవార్త :** సమాజంలో సేవ చేసేవారికి డొక్కా సీతమ్మ ఆదర్శం కావాలని జనసేన భీమిలి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ పంచకర్ల సందీప్ చెప్పారు. మండలంలోని వెల్లంకిలో శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో స్థానిక నాయకుడు గొలగాని గోవింద్ (బాలు) ఆధ్వర్యంలో 3 వేల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ సమాజం కోసం పాటుపడిన ఆదర్శ మూర్తులను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలన్నారు. అన్నార్తుల ఆకలి తీర్చే అన్నపూర్ణగా పేరు పొందిన డొక్కా సీతమ్మ పేరున అన్నదాన కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. జన సైనికులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చెపట్టాలని కోరారు. బిజెపి భీమిలి ఇన్ ఛార్జ్ కంటుబోతు రామానాయుడు, జనసేన మండల అధ్యక్షుడు తమ్మిన అప్పలరాజు, వెల్లంకి ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, ప్రసాదరావు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అమనం నుంచి ఐఐఐటీకి అర్హత సాధించిన ఇరువురి విద్యార్థినులు





**భీముని పట్నం, జూలై 13,ప్రభాత వార్త:** స్థానిక భీమిలి మండల పరిధి అమనాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి (2023-24)చదివిన ఇరువురు విద్యార్థినిలు ఐఐఐటీ లకు అర్హత సాధించారని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కుమారి శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు.ఈ మధ్య విడుదల చేసిన మొదటి విడత అర్హుల జాబితాలో ఇరువురు అమనాం కు చెందిన వేమల జ్ఞాన లక్ష్మి, వేమల గౌరి శంకర్ రెడ్డి,కొయ్య జాహ్నవి కొయ్య రాము,లు ఘనత సాధించారు.వీరిరువురు 2023-24)10వ తరగతిలో, వేమల జ్ఞాన లక్ష్మికి 569మార్క్స్, జాహ్నవి కి 568మార్కులు సాధించారు. అమనాం లో చదివిన వీరిరువురు ఐఐఐటి లోసీట్లు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులు తోటి సిబ్బంది గ్రామ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుర్తుతెలియని మృతుడి వివరాలు లభ్యం

**ఆనందపురం జూలై 13, ప్రభాతవార్త :** మండలంలోని శొంఠ్యాం శివారు ఆబోతువాని పాలెంలోని నీలగిరి తోటలో బయట పడిన గుర్తు తెలియని మృతుడు వివరాలు లభ్యమైనట్టు సిఐ తిరుపతిరావు తెలిపారు. నగరంలోని వేంకటేశ్వర మెట్ట ప్రాంతానికి చెందిన సారవకోట వెంకట రమణగా గుర్తించామన్నారు. మతి స్థిమితం సరిగాలేని వెంకట రమణ వారం రోజుల కిందట గోపాలపట్నంలో ఉంటున్న కుమారుడు ఇంటికి నడుసుకుంటూ చేరు కున్నాడు. అక్కడ నుంచి నడుసుకుంటూ ఆబోతువాని పాలెం ప్రాంతానికి చేరుకున్నాడు. అక్కడ ఆహారం అందక మరణించి ఉంటాడని భావిస్తున్నారు. కుమారుడు రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ బాధ్యత ఉపాధ్యాయులదే

చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.ఎన్ రాజు



**చోడవరం ప్రభాతవార్త జూలై 13:** విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కు మార్గదర్శకుడు, దశదిశ నిర్దేశికుడు, పిల్లల జ్ఞానోదయానికి మూల స్తంభం ఉపాధ్యాయుడనీ చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్. ఎన్.ఎస్.ఎన్ రాజు కొనియాడారు.శనివారం చోడవరం లక్ష్మమ్మ గుడి దగ్గర గల సీతారామ కల్యాణ మండపంలో నిర్వహించిన గరిమెళ్ళ వీర రాఘవులు మాస్టర్ సంస్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టి.వి. రమణ మాస్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వేణు మాస్టర్, ఆయన దగ్గర చదువుకున్న విద్యార్థులు గత స్మృతులు స్మరించుకుంటు ఆయనకు నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాటి రోజుల్లో చదువుతో పాటు క్రమశిక్షణ నేర్పేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసే వారిని , అయితే ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. తల్లిదండ్రులు పిల్లలు చదువుల పట్ల ఉపాధ్యాయులకే బాధ్యత అప్పగించే వారన్నారు. పిల్లలకి దండించే చదువులు ఆ రోజుల్లో ఉండేవనీ, దానికి తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులు లకు సహకరం అందేంచే వారన్నారు. రాఘవులు మాస్టారు విగ్రహం కొత్త ఊరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేయాలని వాటికి సంబంధించిన అనుమతులను ప్రభుత్వం నుంచి తీసుకువస్తానని ఈ సందర్భంగా తెలిపారు. తోటి ఉపాధ్యాయులు కిల్లి సత్యం మాస్టర్‌తో పాటు రాఘవులు మాస్టర్ పూర్వపు విద్యార్థులు అయిన జర్నలిస్ట్ రచయిత చింతకింజ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల అందరిని ఓకేలా చూసేవరన్నారు. వజ్జుల మూర్తి హారిక రామకృష్ణ, న్యాయవాది డేవిడ్, వాణి మూర్తి, ఈర్లె కృష్ణ, ఓరుగంటి రాంబాబు, పసుమర్తి సాంబ, వర్రి నాగేశ్వరరావు., రాధా కృష్ణ, శాంతి స్వరూప్, మహిళ విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంకయ్య నాయుడు బీజేపీ నేత దేనంకొండ కృష్ణంరాజు ఘన సత్కారం



గాజువాక,జులై 13, ప్రభాతవార్త :

మాజీ భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడును విశాఖ పార్లమెంట్ బీజేపీ ఉపాధ్యక్షులు దేనంకొండ కృష్ణంరాజు,పావని దంపతులు ఘనంగా సత్కరించారు. 75వసంతాలు పూర్తి చేసుకున్న భారత ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు శనివారం షీలానగర్ ఎస్ టి బి ఎల్ వద్ద నున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంను దర్శించు కోవడానికి విచ్చేసారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయడుని దేనంకొండ కృష్ణంరాజు,పావని దంపతులు శాలువ కప్పి, పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ వెంకయ్య ఒకే పార్టీలో బీజేపీ నేతగా ఉంటూ అంచెలంచెలుగా ఎదిగి ఎంతోమందికి స్ఫూర్తి దాయకులగా నిలిచారని అన్నారు. విద్యార్థి నాయకుడు నుంచి ఉపరాష్ట్రపతిగా ఎదిగిన తీరు ప్రశంసనీయమని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మహిళలు దుర్మరణం

గాజువాక, జులై 13, ప్రభాతవార్త:

రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు మహిళలు మృత్యవాత పడ్డారు. ఒకటి దువ్వాడ పోలిస్టేషన్ పరిధిలో కాగా మరొకటి గాజువాక పోలిస్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకున్నాయి. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాలు.....దువ్వాడ పోలిస్టేషన్ పరిధి అగనంపూడి ఏరియా ఆసుపత్రి ఎదుట అనకాపల్లి-గాజువాక రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గోవాడ ప్రాంతానికి చెందిన శరగాన రేవతి (26) భర్తతో కలిసి మిందిగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుంది. మార్గ మధ్యలో అగనంపూడి ఏరియా ఆసుపత్రి వద్ద వెనుకనుంచి లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు పాలైన ఆమె భర్త కళ్లెదుటే అక్కడికక్కడే మృతిచెందింది. హృదయవిధారకమైన ఈ సంఘటన స్థానికులను కంట తడి పెట్టింది. సమాచారం అందుకున్న దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి,పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అగనంపూడి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని దువ్వాడ ట్రాఫిక్ ఎస్ ఐ లక్ష్మి తెలిపారు. కాగా గాజువాక పోలిస్టేషన్ పరిధి పంతులుగారి మేడ వద్ద సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త భార్య కూతురు మనవడు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై ప్రమాద స్థలంలోనే తల్లి జాజుల పార్వతి (50)కూతురు బొంతపల్లి సత్యవతి (26) మృతి చెందగా పార్వతి భర్త జాజుల సూరిబాబు (59) బొంతపల్లి సత్యవతి కొడుకు పార్థు లు గాయలు పాలయ్యారు. బి హెచ్ పి వి నుంచి అగనంపూడి కి వెళు తుండగా మార్గ మధ్యలో పంతులుగారి మేడవద్ద ట్యాంకర్ లారీ వెనుకనుంచి ఢీ కొట్టడం తో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతులను కె జి హెచ్ కు తరలించారు. గాజువాక సి ఐ కోటేశ్వరరావు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని గాజువాక పోలీసులు తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఎస్పీ రాధిక బదిలీ...కొత్త ఎస్పీగా మహేశ్వర రెడ్డి...!.

శ్రీకాకుళం, జులై 13 ప్రభాతవార్త ప్రతినిధి




జిల్లా ఎస్పీ రాధికకు బదిలీ అయింది. ఆమె స్థానంలో కొత్త ఎస్పీగా కేవీ మహేశ్వర రెడ్డి రానున్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. 2019 బ్యాచ్‌కు చెందిన మహేశ్వర రెడ్డి ప్రస్తుతం రంపచోడవరం ఓఎస్డీగా (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా పని చేస్తున్నారు. ఇక్కడి నుంచి బదిలీ అయిన రాధికకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఆమెను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చెయ్యాలని ప్రభుత్వం ఆదేశించింది.

## ఎస్పీ దీపిక బదిలీ...కొత్త ఎస్పీగా వకుల్ జిందాల్...!.




విజయనగరం, జులై 13 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ దీపికా పాటిల్‌కు బదిలీ అయింది. ఆమె స్థానంలో కొత్త ఎస్పీగా వకుల్ జిందాల్ రానున్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త ఎస్పీగా రానున్న వకుల్ జిందాల్ ప్రస్తుతం బాపట్ల ఎస్పీగా పని చేస్తున్నారు. ప్రస్తుత ఎస్పీ దీపికా పాటిల్‌ను అనకాపల్లి ఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎస్పీ విక్రాంత్ పాటిల్ బదిలీ...కొత్త ఎస్పీగా మాధవ రెడ్డి...!.

విజయనగరం, జులై 13 ప్రభాతవార్త ప్రతినిధి





పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు బదిలీ అయింది. ఆయన స్థానంలో కొత్త ఎస్పీగా ఎస్వీ మాధవ రెడ్డి రానున్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు కాకినాడ ఎస్పీగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## అడిషనల్ అడ్వకేట్ జనరల్‌కు శుభాకాంక్షలు తెలిపిన వబ్బిన



శృంగవరపుకోట, జూలై 13 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు అడ్వకేట్ జనరల్‌గా నియమితులైన ఇవన సాంబశివప్రతాప్‌కు ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం సాంబశివ ప్రతాప్ హైకోర్టులో పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన చాంబర్‌లో అతనిని కలసిన వబ్బిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వబ్బిన మాట్లాడుతూ సాంబశివ ప్రతాత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా ప్రభుత్వ న్యాయవాది (జెపి)గా పని చేశ్శారని న్యాయవాదిగా దాదాపు 40 సంవత్సరాల అనుభవం ఉందని తెలిపారు. అలాగే ఆయన జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి న్యాయపరమైన సేవలు అందించారని 2019 ఎన్నికల తరువాత పార్టీ లీగల్ సెల్ చైర్మన్‌గా ఉన్నారని తెలిపారు. అందువలన జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సాంబశివప్రతాప్‌కు హైకోర్టు అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా నియమించి సముచిత స్థానాన్ని కల్పించారని వబ్బిన తెలిపారు.

## త్వరితగతిన పెద్దగెడ్డ పనులు

రామభద్రపురం, జూలై 13 ప్రభాతవార్త :




మండల పరిధిలో జన్నివలస గ్రామంలోని పొలాలకు సాగునీరు అందించాలన్న ఉద్దేశ్యంతో పెద్దగెడ్డ కాలువ నిర్మాణం చేపట్టారు. గత అయిదేళ్ళుగా ఎటువంటి పూడికలు తీయకపోవడంతో పిచ్చిమొక్కలతో నిండిపోయి సాగునీరు రాని పరిస్థితి నెలకొంది. ఇటీవల ఎమ్మెల్యే బేబినాయనకు రైతులు సమస్యలు వివరించడంతో తన సొంత నిధులతో ఇరిగేషన్ డీఈఈ కనకరావు ఆధ్వర్యంలో పూడికతీత పనులు చేపట్టారు.

## సాగునీరుని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే తోయక


గరుగుబిల్లి, జూలై 13 ప్రభాతవార్త :



మండలంలో ఉల్లిభద్ర వద్దగల తోటపల్లి జలాశయం నుంచి పాత ఎడమ, కుడి కాలువ నీరు శనవారం స్థానిక ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూన్ ఈ మూడు వారాల్లో నీటిని విడుదల చేయగా ఈ ఏడాది వారం రోజులు ముందుగానే నీరుని విడుదల చేయడం రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కాలువ దాఁఅ ముప్పై తొమ్మిది వేల ఎకరాలకు సాగునీరందుతుందని తెలిపారు. గత ఏడాది మొదరైనేషన్డెలో భాగంగా నూట యాభై మూడు కోట్ల రూపాయలతో పనులు చప్పటగా ఇప్పటికే 22 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని డిఈఈ రవికుమార్ తెలిపారు. వాస్తవానికి ముప్పై మంది లస్కర్లు పని చేయాలిసన ఉండగా ప్రస్తుతం ఆరుగు మాత్రమే పని చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కాలువ గుండా గరుగుబిల్లి, జియ్యమ్మ వలస, వీరఘట్టం పాలకొండ, బలిజిపేట, వంగర మండలాలకు నీరు అందుతుందన్నారు. వివిధ మండలాలకు చెందినటువంటి రైతులు గత ఐదేళ్ళలో ఎన్నడూ కూడా సకాంలో సాగునీరం దించినటువంటి దాఖలాలు లేవని గడచిన ఐదేళ్ళలో ఎప్పుడూ కూడా రెండు పంటలకు నీరు అందించినటువంటి సంఘటనలు ఎక్కడా లేవని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అక్కెన మధుసూధన్, మ్రపు పురుషోత్తమనాయుడు, అబంటి రాంబాబు, డిఈఈ డి.రమేష్‌కుమార్ ఏఈఈలు కె.రాజేష్‌కుమార్, బి.శంకరరావు, వర్కఇన్‌స్పెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ముఖిని పరామర్శించిన మంత్రి

పాచిపెంట, జూలై 13 ప్రభాతవార్త :



రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ముఖి సూర్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది తన స్వగ్రామమైన పాచిపెంట మండలం మతుమూరు గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయనను శనివారం సాయంత్రం శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంద్యారాణి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. సూర్యనారాయణ కుటుంబానికి ధైర్యం చెప్పి ఆధైర్యపడొద్దని ఆమె అన్నారు. గత 20 రోజుల క్రితం ఆకస్మికంగా సూర్యనారాయణకి కడుపులో నొప్పి, మంట రావడంతో విశాఖ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. శుక్రవారం డిశ్చార్జ్ అయి ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చారు. వచ్చిన విషయం తెలుసుకున్న గిరిజన సంక్షేమం, శిశు సంక్షేమశాఖ మాత్యులు మాతుమూరు గ్రామాన్ని సందర్శించారు. ఆమె వెంట మండల టీడీపీ అద్యక్షుడు పిన్నింటి ప్రసాద్‌బాబు, పాచిపెంట ఎంపిటిసి సభ్యుడు డి.ఉమామహేశ్వరరావు, మండల టీడీపీ నాయకులు కె.సురేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

చీపురుపల్లి, జూలై 13 ప్రభాతవార్త :



పట్టణంలోని విజయనగరం వెళుతున్న మార్గంలో బజాజ్ షోరూం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంఒల బండ రాకేష్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. చీపురుపల్లి ఎస్.ఐ కె.కిరణ్‌కుమార్ నాయుడు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం ఉదయం తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా బజాజ్ షోరూం ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు బండ రాకేష్ తన వాహనంపై వెళుతుండగా బజాజ్ షోరూం వద్ద కుక్క అడ్డు రావడం వల్ల తనకు తానుగా పడిపోయినట్లు ఎస్.ఐ వివరించారు. ఈ ప్రమాదంలో గాయాలైన రాకేష్‌ను చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్.ఐ కిరణ్‌కమార్‌నాయుడు తెలిపారు.

## విద్యార్థులు టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి : ఎంఎల్‌ఏ లోకం నాగమాధవి




నెల్లిమర్ల,జూలై 13 ప్రభాతవార్త :

విద్యార్ధులు అధునాతన టెక్నాలజీనీ సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఏ లోకం నాగమాధవి అన్నారు. స్థానిక జ్యోతిబా పూలే ఎపి బిసి బాలికల గురుకుల కళాశాల, పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజుతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే సైన్స్ ఎగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారంభోత్సవం చేసి విద్యార్ధుల ప్రోజెక్టులను తిలకించి వారిని అభినందించారు. అలాగే విద్యార్థినులు ప్రదర్శించిన పలు పిరమిడ్ ఆకృతులను కూడా వీక్షించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రమామోహిని అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. విద్యారంగంలో గురుకుల పాఠశాలల వ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. మంచి వాతావరణంలో ఈ పాఠశాలలను ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించడంద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని అన్నారు. పాఠశాలలో మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు అన్ని రకాలుగా చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నెల్లిమర్ల క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీదర్ (బుజ్జి), అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, తాడ్డి సత్యనారాయణ, జనసేన నాయకులు బంగారు సరోజిని, రవ్వా నాని, ఎం.ఎం.నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్, తుమ్ము వెంకటరమణ, అంబళ్ల అప్పలనాయుడు, ఎడ్ల గోవిందరావు ,ప్రిన్సిపాల్ సిహెచ్. రమామోహిని తదితరులు పాల్గొన్నారు.

## బొప్పడాం విద్యార్థులకు ట్రిపుల్ ఐటి సీట్లు






నెల్లిమర్ల, జూలై 13 ప్రభాతవార్త :

మండలంలోని బొప్పడాం ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన నలుగురు విద్యార్డులకు ట్రిపుల్ ఐటి సీట్లు లభించాయని పాఠశాల హెచ్‌ఎం ఎ.నగేష్‌కుమార్ చెప్పారు. సిహెచ్. దుర్గా దిషిత, ఎం.చంద్రకేశ్వరిలకు నూజివీడు, సిహెచ్.అభిమన్యుకు శ్రీకాకుళం, జె.యోగేశ్వరరావుకు ఒంగోలు ట్రిపుల్ ఐటిలోనూ సీట్లు లభించాయని ఆయన తెలిపారు. పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆ నలుగురు విద్యార్డులను హెచ్‌ఎం నగేష్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు

## బల్లబంద ఎక్కడ.. అనధికార లేఅవుట్లపై చర్యలేవి

పార్వతీపురం, జూలై 13 ప్రభాతవార్త :

పట్టణంలో మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఎస్.ఎస్.ఎం. నగర్లో వెలసిన అనధికార లేవుట్‌ను సిపిఎం నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఈ లేవుట్‌ను మున్సిపల్ అధికారులు పరిశీలించి అనధికార లేఅవుట్‌ని నిర్ణయించి అక్కడ మార్కింగ్‌గా పాతిన రాళ్ళను తీసివేయగా లేఅవుట్ వేసిన వాళ్ళు మళ్ళీ రాళ్ళు పాతడం జరిగిందన్నారు. ఇక్కడ పరిశీలన చేసిన లేఅవుట్ మున్సిపాలిటీ వారే అనుమతులు లేవని, బిళ్ళ బందను కప్పేసి లే అవుట్ వేశారని, ఈ లేవుట్‌పై ఆరోపణలలో నిజ నిజాలు తెలియాల్సి ఉందన్నారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు లక్షలాది రూపాయలు అందాయని అందుకే మున్సిపాలిటీ, రెవెన్యూ ఇరిగేషన్ శాఖలు చర్యలు చేప్టడం లేదని ప్రజల్లో చర్చ జరుగుతుందని ఇందులో భాగంగా పరిశీలన చేశామన్నారు. బిల్లబంద సర్వే నెంబర 119/12లో 38 సెంట్లు 120/2లో 50 సెంట్లు వెరసి 88 సెంట్లు, గోపసాగరం చెరువు నుంచి బిల్లబంద గోర్జ సర్వే నెంబర్ 123లో 32 సెంట్లు 124లో 54 సెంట్లు బిల్లబంద, గోర్జ కలిపి 1.74 సెంట్లు ప్రభుత్వ నిధి చూపించాలి ్సన బాధ్యత అధికారులదేనన్నారు. త్వరలో దీనిపై కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం కార్యదర్శి గొర్లె వెంకటరమణ, కమిటీ సభ్యుడు పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు, నందాన ఉమా పరిశీలన చేశారు. సిపిఎం అభిమాని చొక్కాపు వెంకటరమణ పాల్గొన్నారు.

## సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ అధికారులు ఎమ్మెల్యేకు వినతి

చీపురుపల్లి, జూలై 13 ప్రభాతవార్త :



తమకు పదోన్నతి కల్పిస్తూ చానల్ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని చీపురుపల్లి నియోజకవర్గంలో పని చేస్తున్న గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ అధికారులు ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు వద్ద తమ గోడు విన్నవించుకున్నారు. శనివారం చీపురుపల్లి నియోజకవర్గలో గల గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ అధికారులు కలిసి వినతి పత్రం అందజేశారు. కిమిడి కళావెంకట్రావు నివాస కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని ఇటీవల చీపురుపల్లి శాసనసభ్యునిగా ఎన్నికైన శుభసందర్భంగా గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ అధికారులు కిమిడికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 2019 అక్టోబర్ 2న ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన గ్రామ సచివాలయ వ్యవస్థలో పని చేస్తున్న 11 డిపార్ట్‌మెంట్లు కార్యదర్శులు అందరికీ పదోన్నతి చానల్ సర్వీసు రూల్స్ పొందుపరిచారన్నారు. కానీ తమకు సంక్షేమ, విద్య సహయకులకు మాత్రమే ఇప్పటివరకు ఎటువంటి ప్రమోషన్ చానల్ ఏర్పాటు చేయలేదని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కళావెంకటరావు సానుకూలంగా స్పందించి సమస్యల పరష్కారానికి కృషి చేస్తామని సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ అధికారులకు హామీ ఇచ్చారు.

## గొర్రెల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలి

సాలూరు, జూలై 13 ప్రభాతవార్త :




పట్టణ ఎన్జీవో హోం ఆవరణలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు బోను సింహచలం, బొట్ట రామకృష్ణ ఎర్ర రమణ మూర్తి, బొబ్బిలి మురళి శంకర రావు, కొయ్యాల గోవందతో కలిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రండి అచ్యుతరావు విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు సదస్సు ఎన్జీవో హోం ఆవరణలో జరుపుతున్నామని దీనికి అద్యక్షులు విశాఖ జిల్లా సహకార సంఘాల చైర్మన్ గంగా శ్రీరామ్ హాజరవుతున్నారన్నారు. అలాగే ఈ సదస్సులో చర్చించి భవష్యత్ రూపొందించుకోవడం జరుగుతుందని పెంపకం దారులంతా సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రిని కలిసిన కళింగ వైశ్య శిష్టకరణం సంఘాలు

మక్కువ, జూలై 13 ప్రభాతవార్త :



మండలం నుంచి గ్రామీణ ప్రాం తాల శిష్టకరణం, కళింగ వైశ్య సంఘాల అభ్యర్థులు శనివారం గిరిజన శాఖ మంత్రి, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ సభ్యులు మంత్రికి తన సమస్యలను విన్నవించుకున్నారు. కళింగవైశ్య, శిష్టకరణం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. సంఘ సభ్యులు మంత్రి సంద్యారాణికి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ సభ్యుడు మావుడి ప్రసాద్‌రావు నాయుడకు శాలువతో సత్కరించి మంత్రికి వినతి బహూకరించారు. కళింగవైశ్య సంఘ సభ్యుడు పిళ్ళా వెంకటరమణ, డాక్టర్ మల్లేశ్వరరావు, బొంగువాసుదేవరావు, వెంపడాపు స్వామినాయుడు, సంఘ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

పాచిపెంట, జూలై 13 ప్రభాతవార్త :



మండలంలో కొటికిపెంట పంచాయతీలో గల కొత్తవలస గ్రామంలో శనివారం (ఎఫ్‌డిపి) ప్రోగ్రాంలో భాగంగా పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.రవిచంద్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి అనుహ్య స్పందన లభించింది. 78 మంది రోగులకు చికిత్సలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాన్నారు. వాతావరణంలో మార్పు రావడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.

## విరిగిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం



మక్కువ, జూలై 13 ప్రభాతవార్త :

మార్కొండపుట్టి పంచాయతీ పరిధిలోని బొడ్డు సామంతవలస గిరిజన గ్రామంలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా విరిగిపోవడానికి సిద్దంగా ఉంది. ఈదురు గాలులు వేసినప్పుడు వర్షకాలం విద్యుత్ స్తంభం నుంచి నిప్పులు పడుతున్నాయని గ్రామస్తులు తెలుపుతూ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందాల్సిన వస్తోందన్నారు. అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళినప్పటికీ ఫలితం లేదని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త విద్యుత్ స్తంభాన్ని పునరుద్దరించాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## వీర జవాన్ శంకరరావుకు సైనిక లాంఛనాలుతో వీడ్కోలు

బొబ్బిలి, జూలై 13 ప్రభాతవార్త



లడఖ్‌లో సైనికుడుగా పనిసేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన వీరజవాన్ గొట్టాపు శంకరరావు పార్థవదేహానికి సైనికలాంచనాలుతో అంత్యక్రియలు నిర్వహించారు. శనివారం తెర్లాం మండలం బొత్సవాని వలసలో సైనిక లాంచనాలుతో అంత్యక్రియలకు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు, సైనిక మాజీ సైనిక సంఘాలు నాయకులు, జిల్లాసైనిక సంక్షేమాదికారి కెప్టెన్ సత్యప్రసాదు, డిఎస్పీ శ్రీనివాసరావు, నేవి, ఆర్మీ అధికార్లు, రెవిన్యూ అధికార్లు పోలీస్ సిబ్బంది స్థానిక పెద్దలు బారీ జనాలమద్య సైనిక లాంచనాలతో వీడ్కోలు పలికారు.

## అమరావతి నిర్మాణానికి రూ.54 వేల విరాళం

### ప్రభుత్వ ఉద్యోగి శంకరరావు ఔదార్యం

గజపతినగరం, జూలై 13 ప్రభాతవార్త :



మండలంలోని కొత్త బగ్గాం గ్రామానికి చెందిన రెట్టంగి శంకరరావు తన ఔదార్యాన్ని మరో సారి చాటుకున్నారు. గతంలోఎన్నో సేవా కార్యక్రమలు చేస్తూ పలువురు అనాధలకు తన వంతు సహకారం అందజేసిన శంకరరావు శనివారం రాష్ట్ర ఎంఎస్ఎంఇ , సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ఆయన కార్యాలయంలో కలిసి అమరావతి రాజధాని నిర్మాణం కోసం విరాళంగా తన ఒక నెల జీతం 54 వేల రూపాయిలను అందజేశారు. ప్రస్తుతం శంకరరావు విజయనగరం పోలీస్ శిక్షణా కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. శంకరావు ఔదార్యాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అభినందించారు. శంకరరావు బాటలో నడిచి మరి కొందరు దాతలు అమరావతి నిర్మాణం కోసం విరాళాలు అందజేయాలని మంత్రి కొండపల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండపల్లికి వినతుల వెల్లువ



గజపతినగరం, జూలై 13 ప్రభాతవార్త :

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం సాయంత్రం స్తానిక పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస ్యలు,వినతులు వెల్లువెత్తాయి. ఈ సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీధర్,గంట్యాడ శ్రీదేవి, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్,జి.గోవింద, పెద్దింటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాసాపేట గ్రామంలో పశుగ్రాస వారోత్సవాలు

లక్కవరపుకోట, జూలై 13 ప్రభాతవార్త :



పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఖాసాపేట, పూడి గ్రామాల్లో పాడి రైతులకు పశుగ్రాస పెంపకం ప్రాముఖ్యత ఎల్.కోట పశు వైద్యురాలు కె.గాయత్రి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పశుగ్రాసాన్ని పాడి పశువులకు మేపడం ద్వారా కలిగే లాభాలు అలాగే చాప్‌కట్టర్‌ని ఉపయోగించి పశుగ్రాసాన్ని మొక్కలు చేసి పశువులకు మేపడం ద్వారా పశుగ్రాసం వ్యర్థం అవడానికి నివారించవచ్చునని వివరాలు కాయజాతి రకాలు అయినా అలసంద, లూసర్న్, జనుము, పిల్లిపెసర వంటి పశుగ్రాసాన్ని మేపడం ద్వారా పశువులకు ప్రోటీన్లను అందివచ్చని తద్వారా పాల దిగుబడిని పెంచవచ్చని కాయజాతి పశుగ్రాసాన్ని పెంచడం వల్ల భూమి సారవంతం అవుతుందని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ ద్వారా అందించే గడ్డి విత్తనాలు చాప్‌కట్టర్లని తీసుకుని రైతులు ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపాల్‌నాయుడు, పశు సంవర్ధకశాఖ సహయకులు పాల్గొన్నారు.

## క్రీయాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

విజయనగరం, జూలై 13 ప్రభాతవార్త ప్రతినిధి :



ఈ నెల 18 నుంచి 28 వరకు జనసేన పార్టీ చేపట్టబోయే నాల్గవ విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉద్యమంలా పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును చేపట్టాలన్నారు. కేవలం ఐదువందల రూపాయలు రుసుముతో క్రీయాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదంలో మరణిస్తే ఐదు లక్షలు రూపాయల ప్రమాద బీమా, ప్రమాదంలో గాయపడిన వారికి యాభై వేల రూపాయల మెడికల్ ఖర్చులు అందించే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని ఆయన తెలిపారు. ఈ సదుపాయం వల్ల ప్రతి జనసేన నాయకులు కార్యకర్త కుటుంబానికి భరోసాగా ఉంటుందని ఉద్దేశ్యంతో పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో సభ్యత్వం నమోదు చేసుకున్న వారు కూడా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

రణస్థలం, జూలై 13ప్రభాతవార్త

లావేరు మండలంలోని గురుగుబిల్లి గ్రామంలో మహా మాధురి చారిటబుల్ ట్రస్ట్ నూతన ప్రారంబోత్స వ సందర్భంగా ఆదివారం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ట్రస్ట్ ప్రతినిధులు జాన్ దండాసి, ఉపాద్యాయులు దువ్వాన అప్పలసూరి తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో యువత పాల్గొని రక్తదానం చేయాలని వారు కోరారు.

# గిరిజనుల ఆరోగ్యం పట్టదా...

## పనిచేయకుంటే తప్పుకోండి : ఎమ్మెల్యే జయక్రిష్ణ

సీతంపేట,జూలై 13 ప్రభాతవార్త



గిరిజనుల ఆరోగ ్యం అంటే అంతా చిన్నచూపుగా ఉందా అని వైద్యాధి కారులను ప్రశ్నించారు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ.శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేపట్టా రు. ఈ సందర్భంగా ప్రతీ వార్డులోనికి వెళ్లి గిరిజన రోగులకు అందుతున్న వైద్యసేవల పై రోగులనే నేరుగా అడిగి తెలుసు కున్నారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ ఏరియా ఆసుపత్రి సందర్శించిన సమయంలో ఆసు పత్రి సూపరెండెంట్ శ్రీనివాసరావు అందుబాటులో లేకపోవడం, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ విజయ పార్వతీ కూడ ఎమ్మెల్యే ఫోన్‌కాల్‌కు స్పందించకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ తీరుపై ఫోన్‌లో ఆయన మండిపడ్డారు. గిరిజనులకు మెరుగైన వైద్యసేవలందిస్తేనే ఇక్కడ పనిచేయండి లేకుంటే తప్పుకోండని అసహనం వ్యక్తంచేసారు.అనంతరం సీతంపేట మండలంలోని జ్వరాల తీవ్రతను మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్‌తో నేరుగా ఫోన్‌లో మాట్లాడి గిరిజన గ్రామాల్లో మెడికల్ కా ్యంప్‌లు నిర్వహించాలని,సీతంపేట ఏరియా ఆసుపత్రితో పాటు పిహెచ్‌సిల్లో వైద్యాధికారులు అందుబాటుల్లో ఉండేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.అలాగే గిరిజన గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు కూడ నిర్వహించాలన్నారు. మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో సీతంపేట మండలం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే జయక్రిష్ణ కలెక్టర్‌ను కోరారు.అక్కడి నుండి దోనుబాయి పిహెచ్‌సిని పరిశీలిం చారు. తెదేపా మండలపార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం,గంటా సంతోష్,వెన్నపు శ్రీనివాసరావు, ఐటిడిపి కో ఆర్డినేటర్ పవన్, చంద్రరావు,హెచ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ముగిసిన క్యాన్సర్ స్క్రీనింగ్‌పై శిక్షణ

శ్రీకాకుళం, జూలై 13 ప్రభాతవార్త



క్యాన్సర్ స్క్రీనింగ్‌పై నెల రోజుల నుంచి జరుగుతున్న శిక్షణ నేటితో ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో చేపట్టనున్న క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం కోసం సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇస్తున్న సంగతి విధితమే. అందులో భాగంగా హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ పర్యవేక్షణలో గత నెల 13వ తేదీ నుంచి శ్రీకాకుళంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు టెక్కలి జిల్లా ఆసుపత్రిలో ఈ క్యాన్సర్ ట్రైనింగ్‌పై శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఉన్న మెడికల్ కాలేజీ వైద్య నిపుణులు (సామాజిక వైద్య శాస్త్ర అధ్యాపకులు, గైనకాలజిస్ట్, డెంటల్ సర్జన్లు, రేడియాలజిస్ట్, సాధారణ సర్జన్లు, రేడియేషన్ అంకాలజిస్టులు, సర్జికల్ అంకాలజిస్టులు) శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఉన్న అని న సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో గల గైనకాలజిస్ట్, డెంటల్ సర్జన్లు, జిల్లా టీం వారు శిక్షణ తీసుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ముందుగానే క్యాన్సర్ లక్షణాలు గుర్తించి వారికి సరైన సమయంలో వైద్యం అందజేసి క్యాన్సర్‌ను ఆపేందుకు ఎలా గుర్తించాలి అన్నా దానిపై ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో ఉన్న 151 మంది వైద్యులకు 50మంది పిహెచ్‌సి హెడ్‌క్వార్టర్ ఎఎన్‌ఎంలు, 594 మంది సిహెచ్‌ఓ, 53 మంది అర్బన్ ఏఎన్ఎంలకు 3 బ్యాచ్‌ల వారీగా ఒక్కో బ్యాచ్‌కు రోజుకు 40 మంది చొప్పున శ్రీకాకుళంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మరియు టెక్కలి జిల్లా ఆసుపత్రిలో ప్రిన్సిపాల్ డాక్టర్ రవి వెంకటాచలం ఆధ్వర్యంలో జిల్లా ప్రివెంటివ్ అంకాలజి యూనిట్ నోడల్ అధికారి డాక్టర్ నాగేంద్ర, డిఎంహెచ్‌ఓ డాక్టర్ మీనాక్షి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజ్యలక్ష్మి, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సిపి శ్రీదేవి, ఎపిడోమోలజిస్ట్ డాక్టర్ సుజాత, జిల్లా ఎన్‌సిడి టీం సభ్యులు తదితరుల ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది.

# 24 మంది ఆదివాసీ రైతులకు కొండ చీపుల్ల చెక్కర్లు పంపిణీ

పాతపట్నం, జూలై 13 ప్రభాతవార్త



మండలంలో శోభ పంచాయతీ పరిధిలో గల కొమ్మలగూడ, బెన్నాడుగూడ, కరడాసింగిగూడ, బూర్జగూడ, లక్ష్మిగూడ, గ్రామాల్లో గోడియాపాడు గ్రామాల్లో 24 మంది ఆదివాసీ రైతులకు కొండ చీపుల్ల చెక్కర్లు (దుంపలు) కొత్తూరు వెలుగు అసోసియేషన్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. రైతు ఒక్కింటికి ఒక బస్తా చొప్పున ఇవ్వడమైంది. యూనిట్ విలువ 1800 రూపాయలు అయితే రైతు వాటా ధనం 450 రూపాయలు మరియు కొత్తూరు వెలుగు అసోసియేషన్ సహాయం 1350 రూపాయలు. గత 2022 జూలై నెలలో 43 మంది రైతులకు ఇదే కొండ చీపుళ్ల బుర్రలు వీయడం వల్ల ఒక్కో రైతు ఒక సంవత్సరంలో 500 నుంచి 12వేల రూపాయల వరకు అదనపు ఆదాయం పొందారు. వెలుగు అసోసియేషన్ ముఖ్య ఉద్దేశ్యం ఆదివాసీల జీవనోపాధి పెంపొందించాలని ఉద్దేశ్యంతో కొండపై నుంచి ఆదాయం వచ్చేటట్లు అంతర పంటలకు కూడా సహాయం చేస్తున్నారు. వెలుగు అసోసియేషన్ సీసీ జి.జగన్ మాట్లాడుతూ ఉన్న వనరులు సద్వినియోగం చేసుకుని ఖర్చులు తగ్గించి ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ రైతులు, సీసీ జగన్, మొనలైజర్ ఎస్.కామేష్ పాల్గొన్నారు.

# కోండ్రు మురళిని కలిసిన మండల తూర్పుకాపు నేతలు



సంతకవిటి, జూలై 13 ప్రభాతవార్త

శనివారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోండ్రు మురళిని సంతకవిటి మండలం తూర్పు కాపు సంఘం నేతలు కలిశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మురళిని అభి నందించారు. తూర్పు కాపు సంఘం నాయకులు ఆయనకి సన్మానం చేయడం జరిగింది. నియోజక వర్గంలోని తూర్పు కాపులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. కలిసిన వారిలో తూర్పు కాపు సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, దుర్గాప్రసాదరావు, అచ్యుతరావు, శ్రీనివాసరావు, మురళి బాలరాజు ఉన్నారు.

# కుక్కల దాడిలో 15 మేక పిల్లలు మృతి

రాజాం, జూలై 13 ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘ పరిధి మల్లయ్యపేటలో కుక్కలు దాడి చేయడంతో 15 మేకపిల్లలు మృత్యువాత పడ్డాయి. శనివారం తెల్లవారుజామున ఎవరూ లేని సమయంలో ఒక్కసారిగా మేక పిల్లలపై దాడి చేసి చంపినట్లు యజమాని కోడి బోయిన నాగేష్ తెలిపారు. తమకు జీవనాధారం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రస్తుతం ఆదుకోవాలని కోరారు. అధికారులు స్పందించి వీధి కుక్కలు కట్టడికి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 1998 ఎంటిఎస్ టీచర్స్ నూతన కార్యవర్గంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రముఖ న్యాయవాది, టీడీపీ నాయకుడు బి.కామేష్‌రెడ్డిని జనరల్ సెక్రటరీగా, రాష్ట్ర స్థాయి జాయింట్ సెక్రటరీగా మెట్ట రాంబాబును ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు శ్రీకాకుళం జిల్లా ఎంటిఎస్ టీచర్స్ అభినందనలు తెలిపారు.

ప్రభాతవార్త-జలుమూరు


# ఏసర్ బ్రాండ్ కింద ఇండికల్ టెక్నాలజీ స్మార్ట్ ఫోన్‌లు

అరసవిల్లి, జూలై 13 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ సాంకేతిక సంస్థ ఇండ్‌కల్ టెక్నాలజీస్, వినూత్న సాంకేతికత అసాధారణమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన గ్లోబల్ ఐసీటీ దిగ్గజం ఏసర్ ఇన్ కార్పోరేటెడ్‌తో ట్రేడ్ మార్క్ లైసెన్సింగ్ ఒప్పందం కింద స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ఎసర్ బ్రాండ్‌కింద స్మార్ట్ ఫోన్‌ల రూపకల్పన, తయారీ పంపిణీ చేస్తుంది. ఈ వ్యూహాత్మక ఒప్పందం భారతీయ మార్కెట్‌లోకి ఏసర్ బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్‌ల పరిచయాన్ని సూచిస్తుంది. ఇది ఆవిష్కరణ మరియు విస్తరణ యొక్క కొత్త శకానికి నాంది పలికింది. ఇండికల్ టెక్నాలజీస్ 2024 మధ్యలో ఏసర్ బ్రాండ్ కింద విస్తృతశ్రేణి స్మార్ట్‌ఫోన్ మోడళ్లను లాంచ్ చేస్తోంది. ఇది త్వరగా బలమైన ఊపందుకుంటుంది. గణనీయమైన మార్కెట్ వాటాను పొందుతుందని ఆశిస్తోంది. ఈ ప్రయత్నం ఏసర్ యొక్క బ్రాండ్ బలం మరియు భారతీయ వినియోగదారులకు ప్రీమియం నాణ్యత ఉత్పత్తులను అందించడంలో ఇండ్కాల్ యొక్క నిబద్ధతను హైలెట్ చేస్తోంది. ఇందులో బలమైన స్పెసిఫికేషన్‌లు, అత్యాధునిక హార్డ్‌వేర్ మరియు ఆధునాతన సాఫ్ట్‌వేర్ సాంకేతికతలు ఉన్నాయి.

# హెల్మెట్ ధారణతో ప్రాణ రక్షణ




పాతపట్నం, జూలై 13 ప్రభాతవార్త

వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, అది మన ప్రాణాలకు భద్రత కల్పిస్తుందని టెక్కలి మెజిస్ట్రేట్ తేజ చక్రవర్తి మల్ల అన్నారు. మండలంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, మహేంద్ర కళాశాలల్లో శుక్రవారం విద్యార్థులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిం చారు. విద్యార్థి దశ నుంచే న్యాయపరమైన చట ఆటలపై అవగాహన తెలుసుకోవాలని సూచించారు. యువత ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు వారి కుటుంబాలను దృష్టిలో ఉంచుకోవాలని, వారి ప్రాణాలు జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. స్థానిక ఎస్సై మహమ్మద్ యాసిన్ మాట్లాడుతూ హెల్మెట్ మన ప్రాణాలకు ఎంత అవసరమో విద్యార్థులకు వివరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే వారికి చట్టపరమైన కఠిన శిక్షలు, జరిమానాలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బిఈ సత్యనారాయణ, మోడల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చక్రధరరావు, మహేంద్ర, కాలేజ్ ప్రిన్సిపాల్ మధు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ డివిజనల్ లెవల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమం

టెక్కలి, జూలై 13 ప్రభాతవార్త




ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి శ్రీకాకుళం పోస్టల్ డివిజనల్ లెవల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ ఫంక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఎఫ్ఎస్ అండ్ బీడీ/పిఎల్ఐ) జి.శివనాగరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీకాకుళం డివిజన్‌లోని అన్ని కేటగిరీల ఉద్యోగులకు ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేసి ఈ ఏడాది కూడా అదే టీమ్ స్పిరిట్ కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వి.హరిబాబు పోస్టాఫీసు సూపరింటెండెంట్, కె.శ్యామ్‌సుందరరావు అసిస్టెంట్ సూపరింటెండెంట్, హెడ్‌క్వార్టర్స్ ఎ.శ్రీనివాసరావు, ఎఎస్‌పి జిఎం షరీఫ్, చీఫ్ మేనేజర్, ఐపిపిబి, సబ్ డివిజనల్ హెడ్స్, హెడ్ పోస్ట్‌మాస్టర్లు, సబ్‌పోస్ట్‌మాస్టర్లు, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు, పోస్ట్‌మెన్, శ్రీకాకుళం పోస్టల్ డివిజన్‌లోని ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ప్రత్యేక పారిశుధ్యం

సంతబొమ్మాళి, జూలై 13 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాపురంలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు గ్రామంలో మురికి కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ పారిశుధ్యం పనులను సర్పంచ్ ప్రతినిధి అప్పారావు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఝాన్సీ పరిశీలించారు.

# కలియుగ దైవం అవతారంలో జగన్నాధుడు

ఇచ్ఛాపురం, జూలై 13 ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం జగన్నాధ స్వామి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా గుడించా మందిరంలో కొలువు దీరిన జగన్నాధస్వామి వెంకటేశ్వరస్వామి అవతారంలో, బలభద్రుడు పాండురంగ స్వామి అవతారంలో చిన్న జగన్నాధస్వామి శ్రీకృష్ణుని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పెదిని దనవతి గాత్రం అలపించారు. పరపటి లింగమూర్తి కీబోర్డు, లోళ్ల రాంబాబు మృదంగంపై వాయిద్య సహకారం అందించారు.



# పిల్ల కాలువలు ఆక్రమణ

## -చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు

ఆముదాలవలస, జూలై 13 ప్రభాతవార్త

జిల్లాలో ఎక్కడ చూసినా ప్రభుత్వ స్థలానలు, పిల్ల కాలువలు కనిపిస్తే కబ్జా చేసే భూ బకాసురులు జిల్లాలో ఉన్నారు. ఆముదాలవలస నుంచి శ్రీకాకుళం రోడ్డుకు ఆనించి ఉన్న పిల్ల కాలువలను ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారు. ఈ రోడ్డుకు ఇరువైపులా భూములకు రేట్లు అధికంగా ఉండటం వలన ఈ అక్రమదారులు ప్రభుత్వ జాగా కనిపిస్తే పాగా వేస్తున్నారు. దీనికి ఉదాహరణగా రాగోలు సమీపంలో ఆర్టీసీ కాలనీ దగ్గరలో నారాయణపురం మైనర్ కాలువకు ఆనించి ఉన్న స్థలాన్ని ఒక ఉపాధ్యాయుడు కాలువలోకి పిల్లర్స్ వేసి ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. ఈ పిల్ల కాలువకు ఆనించి చాలా ఇళ్లు గతంలో నిర్మించినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఇంటి నిర్మాణాలు సాగాయి. గతంలో కొంత మంది అక్రమదారులు ఈ మైనర్ కాలువ గుండా నిర్మాణాలు చేపట్టి ఇంటి నుంచి వచ్చిన వ్యర్థాలను ఈ మైనర్ కాలువలోకి విడిచిపెట్టడం వల్ల చివరలో ఉన్న సాగుహక్కు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడేటప్పుడు ఆ కాలువ గుండా కలుషితమైన నీరు పొలాల్లోకి రావడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ సాగు మైనర్ కాలువ ఆక్రమణలు చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పరిసర ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై ఏఈ సిమ్మ శ్రీనివాసరావును వివరణ కోరగా ఫిర్యాదు అందిందని వెంటనే పనులు నిలుపుదల చేశామని అన్నారు. ఎవరైనా సాగునీరు కాలువను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కిడ్నీ మార్పిడి వ్యక్తికి ఆర్థికసహాయం

సంతబొమ్మాళి, జూలై 13 ప్రభాతవార్త




సంతబొమ్మాళి మండలం బడే కుప్పన్నపేట కేంద్రంగా పని చేస్తున్న కెపి స్పందన ఫౌండేషన్, పల్లెవలసకు చెందిన మనబడి హెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఆముదాల వలసకు చెందిన 22ఏళ్ల గయ సందీప్ గత కొంత కాలంగా కిడ్నీ పాడవడం వల్ల ఆసుపత్రి పాలై బాధ పడుతున్నాడు. ఈ నేపథ్యంలో తల్లి కిడ్నీ దానం చేయడం వల్ల మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స వైజాగ్-గాజువాకలో కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో జరిగింది. మందులు కొనుగోలు, పరీక్షలు మరియు నిర్వహణ ఖర్చులకు సేవా సంఘంని సంప్రదించగా స్పందన ఫౌండేషన్, మనబడి ప్రతినిధులు స్వయంగా హాస్పిటల్‌కి వెళ్లి 15వేలు, 10వేలు రూపాయలు అందించారు. ఈ మొత్తం 25వేలు వారి అక్క దీపకు అందజేశారు. ఐసియులో చికిత్స పొందుతున ్న సందీప్, కిడ్నీ దాత అయిన వారి అమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో షన్ముఖరావు, సూరిబాబు, శివారెడ్డి, అప్పన్నలు పాల్గొన్నారు.

# తోటాడ పంచాయతీలో పారిశుధ్యం పరమ అధ్వాన్నం

ఆముదాలవలస, జూలై 13 ప్రభాతవార్త

మండలంలోని తోటాడ పంచాయతీలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. రోడ్ల మీద ఎక్కడపడితే అక్కడ మురికి నీరు ప్రవహిస్తుందని దీని వల్ల వ్యాధులు బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు చెబుతున్న ప్పటికి క్షేత్రస్థాయిలో అది జరగడం లేదని గ్రామస్తులు అంటున్నారు. మురికినీరు రోడ్లమీద ప్రవహించడం వల్ల గడ్డి మొలిచి దోమలు, ఈగలు చేరి ప్రజలు జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని తోటాడ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎప్పటికైనా మండల అధికారులు చొరవ చూపి పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సమాచార హక్కు చట్టం రాజాం ఇన్‌చార్జ్‌గా ఎంపికైన అన్నారావు



రాజాం, జూలై 13 ప్రభాతవార్త

సమాచార హక్కుచట్టం రాజాం ఇన్‌చార్జ్‌గా కె.అన్నారావు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన వార్త రిపోర్టర్‌గా సేవలందిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఎటువంటి సమస్యలు ఎదురైనా తాను ముందుండి సమాచారం తెలుసుకునే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఇన్‌చార్జ్‌గా ఎంపికైనందుకు కుటుంబ సభ్యులు, మీడియా మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.


శ్రీకాకుళం వార్త




# కొబ్బరి మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కంచిలి, జూలై 13 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గం కంచిలి మండలంలోని పెద్దకొజ్జిరియా పంచాయతీలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌బాబు సమక్షంలో కొబ్బరి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓ మాధవిలత, ఏఓ లలిత, జనసేన నాయకుడు దాసరి రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా మహేశ్వర్‌రెడ్డి



శ్రీకాకుళం, జూలై 13 ప్రభాతవార్త

నూతన ఎస్పీగా కె.వి.మహేశ్వరరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన రంప చోడవరంలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ హోదాలో ప్రస్తుతం పని చేస్తున్నారు. రాష్ట్రంలో 37 మంది ఐపీఎస్‌లకు బదిలీలు కాగా అందులో శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న జిఆర్ రాధిక ఉన్నారు. బదిలీ అయిన రాధికకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

# రెల్లి కులస్తులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి

## -రెల్లి కుల రాష్ట్ర అధ్యక్షులు గండి విజయకుమార్



కోటబొమ్మాళి, జూలై 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో 26 లక్షల మంది రెల్లి, రెల్లి ఉపకులాలు ఉన్నప్పటికి రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధి రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి తమ కులాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని రాష్ట్ర రెల్లికుల అధ్యక్షులు గండి విజయ కుమార్ అన్నారు. ఆయన శనివారం కోటబొమ్మాళి రెల్లివీధి సుభాష్‌చంద్రబోస్ కళావేదికలో కోటబొమ్మాళి రెల్లి సంఘం అధ్యక్షులు కుప్పిలి మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రెల్లి మరియు రెల్లి ఉపకులం అభివృద్ధి జరగాలంటే కుల వర్గీకరణ విషయంలో 3 నుంచి 5శాతం రెల్లి, రెల్లి ఉపకులాలకు కేటాయించాల న్నారు. రాష్ట్రంలో 26లక్షల జనాభా ఈ కులం ఉన్నప్పటికి ప్రత్యేక రిజర్వేషన్ లేక ఆర్థిక, విద ్య, ఉపాధితో పాటు ముఖ్యంగా రాజకీయంలో ఎలాంటి గుర్తింపు లేదన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటిం చిన గజిటెడ్‌లో రెల్లికులం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. తమ కులాన్ని అన్ని రిజర్వేషన్లు గుర్తించే వరకు మేమంత న్యాయపోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెల్లి కుల జిల్లా నాయకులు గొల్లపల్లి మోహనరావు, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, మన్యం జిల్లాలకు చెందిన సంఘ నాయకులు వెలగాడ గురువులు, కాట సుదర్శన్, పేడాల కనకరాజు, బాత్స నాటరాజు, ఎస్. మురళి మోహన్, సురపల్లి మోహనరావు, ఎన్.విజయకుమార్, కోటబొమ్మాళి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ కొత్తూరు ప్రోజెక్ట్ పరిధిలో నూతన కమిటీ ఎన్నిక

కొత్తూరు, జూలై 13 ప్రభాతవార్త



అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కొత్తూరు ఐసిడిఎస్ ప్రోజెక్ట్‌లో శనివారం నూతన కమిటీ ఎన్నికైంది. ఈ ఎన్నికల్లో కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.అనురాధ, కె.వి.హేమలతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాట మరో 18 మంది ప్రోజెక్ట్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారంతా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని అలాగే సమ్మె కాలం ఒప్పందాలను జీఓలుగా వెంటనే ఇవ్వాలని కోరారు. వీటితో పాటు వేతనాలు పెంచాలని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హిరమండలం మండలం కోరాడ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ మరణించిన అంగన్వాడీ ఆయా అప్పలనర్సమ్మ కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలని వీరంతా ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కె.లక్ష్మీ, జలజాక్షి, ధనలక్ష్మి, రజని, బోడమ్మ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు అండగా కొత్తూరు వెలుగు అసోసియేషన్



మెళియాపుట్టి, జూలై 13 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర ్గంలోని కొత్తూరు వెలుగు అసోసియేషన్ మెళియాపుట్టి మండలంలో గల గిరిజన ప్రాంత రైతులకు అండగా ఉందని, అందులో భాగంగానే శనివారం మండలంలోని గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో గల నేల బొంతు, మూలనేలబొంతు, గొట్టిపల్లి గిరిజన గ్రామాలకు సంబంధించిన 17 మంది రైతులకు చీపురు పంట దుంపలను (విత్తనాలు) పంపిణీ చేసినట్లు అసోసియేషన్ సిసి జగన్ అన్నారు. 18వేల రూపాయలు విలువ చేసే విత్తనాలను రాయితీపై 450 రూపాయలకు ఇవ్వడం జరిగిందని రైతులందరూ సహజీవనం చేసుకుని చక్కటి లాభాలు ఆర్జించాలని ఆయన కోరారు. అంతేకాకుండా చిరుధాన్యాలు కొండ ప్రాంతంలో పండించే పంటలకు సంబంధించిన విత్తనాలు ఎప్పటికప్పుడు అందజేస్తూ ఉన్నామని ఆయన తెలిపారు. ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచే మార్గాల ద్వారా గిరిజన రైతులకు విత్తనాలు, ఎరువులు వంటివి అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దబంతు ఆదిలక్ష్మి, మొబలైజర్స్ కళ్యాణి హరిశ్చంద్రరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బూర్జ, జూలై 13 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ కొరికాన వెంకటశివసాయి సీతారామరాజు అన్నారు. శనివారం ఏపీపేట పంచాయతీ రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు ఖరీఫ్ సీజన్‌కి అవసరమైన ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అన్నం పెట్టే రైతన్నను మర్చిపోకూడదని, వారి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని రైతు బిడ్డ అయిన ఎమ్మెల్య కూన రవికుమార్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు హితబోధ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎల్.దేవిపేట సర్పంచ్ ద్రోణగిరి, వ్యవసాయశాఖ సిబ్బంది పోలరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు దేవాడ శ్రీనివాసరావు, ముంజు వాసుదేవరావు, భాస్కరరావు, రామ్మూర్తి, సుదర్శనరావు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నృత్య ప్రదర్శనలో ద్వితీయ స్థానం సాధించిన శివకేశవ నృత్య కళానికేతన్ బృందం

ఆముదాలవలస, జూలై 13 ప్రభాతవార్త



ఆముదాలవలస పట్టణానికి చెందిన శివ కేశవ నృత్య కళానికేతన్ బృందానికి విశాఖపట్నంలో జరిగిన నృత్య పోటీల్లో ద్వితీయ స్థానం లభించింది. విశాఖపట్నంకు చెందిన నాట్య రవళి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు యు.మహేష్ ఆధ్వర్యంలో కళాభారతి కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 11 నుంచి మూడు రోజులు పాటు 35వ అఖిల భారత నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వందకు పైగా నృత్య బృందాలు పాల్గొన్నాయి. శుక్రవారం 40 బృందాలు పోటీలో పాల్గొనగా ఆముదాలవలస పట్టణానికి చెందిన శివ కేశవ నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో ఆముదాలవలస, హిరమండలం నృత్య బృందం ఈపోటీలో పాల్గొనగా తమ్మన రామ దేవస్సీ, స్తోత్రతో పాటు పది మంది నృత్య ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం జరిగిన పోటీల్లో వీరికి ద్వితీయ స్థానం లభించినట్లు శివ కేశవ నృత్య కళానికేతన్ నిర్వాహకులు భార్గవి, కృష్ణ తెలిపారు. ఈపోటీల్లో భరతనాట్యంతో పాటు ఇతర శాస్త్రీయ నృత్యాలను ఈ బృందం ప్రదర్శించింది. పట్టణానికి చెందిన శివకేశవ నృత్య కళానికేతన్ బృందానికి ద్వితీయ స్థానం రావడం పట్ల పట్టణ ప్రజలు, పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టి20 ట్రోఫీ భారత్ కైవసం

## 3-1తో దక్కించుకున్న సిరీస్

## చితక్కొట్టిన యశస్వీ, గిల్



**న్యూ ఢిల్లీ:** ప్రపంచకప్ విజేత టీమిండియా రెండు వారాల వ్యవధిలోనే మరో సిరీస్‌ను పట్టేసింది. సీనియర్ ప్లేయర్లు లేకుండానే జింబాబ్వే టూర్‌కు వెళ్లిన యంగ్ ఇండియా అదరగొట్టింది. జింబాబ్వేతో ఐదు టీ 20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండానే 3-1 తేడాతో టీ 20 ట్రోఫీని భారత్ సొంతం చేసుకుంది. శనివారం జరిగిన నాలుగో టీ 20లో టీమిండియా 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. జింబాబ్వే నిర్ధేశించిన 153 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన టీమిండియా కుర్రాళ్ల ఈ మ్యాచ్‌లో తమ ప్రతాపం చూపించారు. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ 93 పరుగులతోనూ, శుభ్‌మన్ గిల్ 58 పరుగులతో నాటౌట్‌గా ఆతిధ్య జట్టు బౌలర్లకు చుక్కలు చూపించారు.

తొలి ఓవర్ నుంచే ఔండరీలతో విరుచుకుపడ్డారు. బౌలర్ మారినా బంతి వెళ్లాల్సిందే బౌండరీయే అన్నట్లు చితకొట్టారు. దీంతో ఈ జంట రికార్డు భాగస్వామ్యంతో టీమిండియాను గెలుపు బాట పట్టించింది. తొలి ఓవర్‌లోనే యశస్వీ 15 పరుగులు పిండుకుని తన ఉద్దేశం చాటగా, గిల్ సైతం దూకుడుగా ఆడాడు. దాంతో స్కోర్ బోర్డు పరుగులు పెట్టగా, జింబాబ్వే ఫీల్డర్లు బౌండరీ లైన్‌కు పరుగులు పెట్టారు. 29 బంతుల్లోనే యశస్వీ అర్థ సెంచరీ సాధించాడు. కెప్టెన్ గిల్ కూడా మెరుపు ఫిఫ్టీతో జింబాబ్వే ఆటగాళ్లను అసహనానికి గురి చేశాడు. ముజరబనీ వేసిన 16వ ఓవర్ రెండో బంతికి యశస్వీ బౌండరీ కొట్టడంతో 10 వికెట్లతో గెలిచిన శుభ్‌మన్ సేన 3-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. సొంతగడ్డపై టీ 20 సిరీస్‌లో వెనుకబడిన జింబాబ్వే నాలుగో మ్యాచ్‌లో పోరాడగలిగే స్కోర్ చేసింది. గత రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ బౌలర్ల ధాటికి చేతులెత్తేసిన బ్యాటర్లు పట్టుదలగా ఆడారు. ఓపెనర్లు తడివనషె మరుమని 32 పరుగులు, వెస్లీ మధెవెరె 25 పరుగులతో శుభారంభం ఇవ్వగా, సికిందర్ రజా 0 కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి స్కోర్ బోర్డును నడిపించాడు. అయితే భారత్ బౌలర్లు వరస విరామాల్లో వికెట్లు తీస్తూ జింబాబ్వే జట్టును కట్టడిచేశారు. చివర్లో డియాన్ యోర్స్ 13 పరు గులు, కల్‌ఐవ్ మడండే 7 పరుగులతో పోరాడ డంతో జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 152 పరుగలకు పరిమితమైంది. భారత్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టాడు.



# నేడు వింబుల్డన్ ఫైనల్

## టాప్ సీడ్‌లు అల్కారజ్‌తో జోకోవిచ్ ఢీ

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ టైటిల్ పోరులో టాప్ సీడ్‌లో తలపడనున్నాయి. ఈ టెన్నిస్ టోర్నీ టైటిల్ పోరు ఆదివారం లండన్‌లో జరిగే ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్, స్పెయిన్‌కు చెందిన మూడో సీడ్ కార్లోస్ అల్కారజ్‌తో సెర్బియా దిగ్గజం రెండో సీడ్ జోకోవిచ్ అమీతుమీ తేచ్చుకోనున్నాడు. గత ఏడాది కూడా వీరిద్దరి మధ్యే ఫైనల్ జరగ్గా అల్కారజ్ ఛాంపియన్‌గా నిలిచాడు. కాగా రికార్డు స్థాయిలో 25వ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ కోసం వీరిద్దరి మధ్య టైటిల్ పోరు ఆసక్తికరంగా మారింది. ఇక స్పెయిన్ నయా సంచలనం అల్కారజ్ వరుస విజయాల ప్రస్థానం దిగ్విజయంగా కొనసాగు తోంది. ఇటీవలె ఫ్రెంచ్ ఓపెన్‌లో టైటిల్‌తో మెరి సిన అల్కారజ్ తాజాగా లండన్ వేదికగా జరుగు తున్న సెమీస్‌లో వింబుల్డన్ ఫైనల్ పోరుకు దూసు కెళ్లాడు. డిపెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఈ 21 ఏండ్ల స్పెయిన్ నయాబుల్ తనకు తిరుగు లేదని ఘనంగా చాటిచెప్పాడు. పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్లో మూడో సీడ్ అల్కారజ్ 6-7 (1-7), 6-3, 6-4, 6-4తో మెద్వడెవ్‌పై అద్భుత విజయంసాధించాడు. మూడు గంటల పాటు హోరా హోరీగా సాగిన పోరులో అల్కారజ్ మెద్వడెవ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. మెద్వడెవ్‌కు తొలి సెట్ చేజార్చుకున్న అల్కారజ్ మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. కోర్టులో చిరుతను తలపిస్తూ వరుసగా మూడు సెట్లలో మ్యాచ్‌ను తన సొంతం చేసుకున్నాడు. మరో సెమీస్‌లో రెండో సీడ్ జోకోవిచ్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లాడు. సెమీఫైనల్స్‌లో జోకోవిచ్ 2 గంటల 4 నిముషాల్లో 53, 7-6 (7/2), 6-4తో ఇటలీకి చెందిన 25వ సీడ్ లొరెంజో ముసెట్టిపై గెలుపొందాడు. ఈ మ్యాచ్‌లో జోకోవిచ్ 6ఏస్‌లు సంధించడంతో పాటు, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశాడు. ఇందులో ముసెట్టీపై లవోక విజయం సాధించి ఫైనల్లోకి ప్రవేశించాడు.

# పారిస్ ఒలింపిక్స్ గ్రూపులు ఖరారు



**న్యూ ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ డ్రాలు ఖరారయ్యాయి. డబుల్ ఒలింపిక్ ఛాంపియన్ పీవీ సింధుతో పాటు, హెచ్‌ఎస్ ప్రణయ్‌కు సులవైన డ్రా ఎదురు కాగా, లక్ష్యసేన్, తనీషా క్యాస్ట్రో, అశ్విని పొనప్ప జోడీకి మాత్రం కఠిన ప్రత్యర్థులతో తలపడనున్నారు. మహిళల సింగిల్స్ ప్రపంచ ర్యాకింగ్స్‌లో ప్రస్తుతం 13వ ర్యాంక్‌లో కొనసాగుతున్న సింధు గ్రూప్ ఎమ్‌లో ఈస్ట్రోనియకు చెందిన క్రిస్టిన్ కుబా, మాల్దీవులుకు చెందిన ఫతిమత్ నబాతోకలిసి బరిలోకి దిగనుంది. మూడో ఒలింపిక్స్ పతకంకోసం పట్టుదలగా ఉన్న సింధుకు ప్రిక్వార్టర్స్‌లో చైనాకు చెందిన హీ బింగ్ జియావో, క్వార్టర్స్‌లో చెన్‌యుఫీ ఎదురుకానున్నారు.

# వరల్డ్ ఛాంపియన్స్‌ఆఫ్ లెజెండ్స్ ఫైనల్స్‌కు భారత్

## ఆస్ట్రేలియాపై ఘన విజయం



**న్యూ ఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్-2024 టోర్నీలో ఫైనల్స్‌కు టీమిండియా ఛాంపియన్స్ దూసుకుపోయింది. ఆస్ట్రేలియా ఛాంపియన్స్‌ను ఓడించి టీమిండియా ఛాంపియన్స్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఇంగ్లండ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ క్రికెట్ స్టేడియంలో ఆస్ట్రేలియా ఛాంపియన్స్‌తో జరిగిన సెమీ ఫైనల్లో 86 పరుగుల తేడాతో టిమిండియా ఛాంపియన్స్ ఘన విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. అంబటి రాయుడు 11 బంతుల్లో 14 పరుగులు, 3 ఫోర్లు, సురేశ్ రైనా 11 బంతుల్లో 14 పరుగులు, 3 ఫోర్లు చేసి తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన యువరాజ్‌తో కలిసి ఉతప్ప ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఊతప్పదూకుడుగా ఆడటం, యువరాజ్ అతనికి సహకరించడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. నాకౌట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో మ్యాచ్ అంటే చెలరేగిపోయే యువరాజ్ 28 బంతుల్లో 59 పరుగులు, 4 ఫోర్లు, 5 సిక్సర్లతో ఈ సారి కూడా విజృంభించాడు. దీంతో 10 ఓవర్లకు జుట్టు స్కోరు 101/2కు చేరింది. ఆ తర్వాత ఉతప్ప ఔటైన అనంతరం యువరాజ్ టాప్ గేర్‌లోకి వెళ్లాడు. బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు.

దీనికి తోడు మరోపక్క భారత్ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ విధ్వంసం సృష్టించి, ఆస్ట్రేలియా బౌలర్లను ఊచకోత కోశాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పఠాన్ బౌండరీల వర్షం కురిపించాడు కేవలం 19 బంతుల్లోనే పఠాన్ తన హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. 19 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 50 పరుగులు చేసి పఠాన్ ఔటయ్యాడు. ఇర్ఫాన్ పఠాన్‌తో పాటు, రాబిన్ ఉతప్ప 65 పరుగులు, యూసఫ్ పఠాన్ 51 పరుగులు, యువరాజ్ 59 పరుగులతో హాఫ్ సెంచరీలతో చెలరేగిపోయారు. వీరి నలుగురి విధ్వంసకర ఇన్నింగ్స్ ఫలితంగా టీమిండియా ఛాంపియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 254 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం 255 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 168 పరుగులకే పరిమితమైంది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో టిమ్ పైన్ 32 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ధావల్ కులకర్ణి, పవన్ నేగి తలో రెండు వికెట్లు తీశారు.

# బిగ్ బాష్ షెడ్యూల్ ఫైనల్

## డిసెంబరు 15 నుండి జనవరి 27 వరకూ టోర్నీ

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) తర్వాత అతి పెద్ద లీగ్ అయిన బిగ్ బాష్-2024-25 త్వరలో ప్రారంభం కానుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ తర్వాత క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువగా ఈ లీగ్ చూడడానికే అసక్తి చూపిస్తారు. ఇప్పటి వరకూ 13 సీజన్‌లు పూర్తి చేసుకున్న బిగ్ బాష్ లీగ్, తాజాగా 14వ సీజన్‌కు సిద్ధమైంది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను తాజాగా విడుదలచేశారు. ఈ టోర్నీ డిసెంబరు 15వ తేదీ నుండి ప్రారంభమై 2025 జనవరి 27వ తేదీతో ముగియనుంది. ఇక 21న క్వాలిఫైయర్, 22న నాకౌట్, 24న ది ఛాలెంజర్, 27వ తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ అప్టస్ స్టేడియం, మనుకా ఓవల్, ఎంసిజి, జిఎంహెచ్‌బిఎ, అడిలైట్ ఓవల్, బ్లాండ్‌స్టోన్ అరేనా, ఇఎన్‌జిఐఇ, గబ్బా, మార్వెల్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్‌తో మెల్‌బోర్న్ స్టార్స్ తలపడుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బ్రిస్బేన్ హీట్ బరిలోకి దిగుతుంది. పెర్త్ స్కార్చర్స్, మెల్బోర్న్ స్టార్స్, సిడ్నీ సిక్సర్స్, మెల్బోర్న్ రెనెగేడ్స్, సిడ్నీ థండర్, అడిలైడ్ స్ట్రైకర్స్, బ్రిస్బేన్ హీట్, హోబర్ట్ హరికేన్స్ టైటిల్ కోసంతలపడతాయి. ఇదేసమయంలోఆస్ట్రేలియా స్టార్‌ఆటగాళ్లు భారత్‌తోబోర్డర్‌గవాస్కర్ సిరీస్ అడనున్నారు.

# ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.5.74 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జులై 13:** దేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు భారీగా పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జులై 11 వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లు 19.54శాతం వృద్ధి చెంది రూ.5.74 లక్షల కోట్లకు చేరాయని ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. 2024 ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో ఈ పన్ను వసూళ్లు రూ.4.80 లక్షల కోట్లుగా ఉన్నాయని పేర్కొంది. నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.5.74 లక్షల కోట్లలో కార్పొరేషన్ పన్ను రూ.2.1 లక్షల కోట్లు, వ్యక్తిగత ఆదాయపు పన్ను రూ.3.46 లక్షల కోట్లు, సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ రూ.16,634 కోట్లు ఉన్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) వివరించింది. కాగా ప్రభుత్వం 2024-25లో జులై 11 వరకు రూ.70,902 కోట్ల ప్రత్యక్ష పన్ను రీఫండ్‌లను జారీ చేసింది. 2023-24లో జారీ చేసిన రూ.43,105 కోట్లతో పోలిస్తే ఇది 64.49 శాతం పెరిగింది. ప్రత్యక్ష పన్ను వసూళ్లకు సంబంధించి ప్రభుత్వం సవరించిన అంచనాల్లో పూర్తి ఆర్థిక సంవత్సరానికి రూ.21.99 లక్షలకోట్ల వసూళ్లను అంచనా వేసింది. ఒక నిర్థిష్ట సంవత్సరానికి ప్రభుత్వం తన ఆర్థిక లోటు లక్ష్యాన్ని చేరుకోవడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన పన్ను వసూళ్లు ముఖ్యమైనవి. కేంద్రం మధ్యంతర బడ్జెట్‌లో ఆర్థిక లోటు 5.2 శాతం లక్ష్యంగా పెట్టుకుంది. స్థూల ప్రాతిపదికన, రీఫండ్‌లను సర్దుబాటు చేయడానికి ముందు, ప్రత్యక్ష పన్ను వసూళ్లు జులై 11 నాటికి రూ.6.45 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 23.24 శాతం వృద్ధి.




# వాణిజ్యం


# ఆహార సేవల రంగం వృద్ధి రూ.7.76 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జులై 13:** భారతదేశంలో ఆహార సేవల పరిశ్రమ విలువ రూ.5.69 లక్షల కోట్ల నుంచి 2028 నాటికి రూ.7.76 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఇండియా ఫుడ్ సర్వీసెస్ రిపోర్ట్ వెల్లడించింది. వేగంగా విస్తరిస్తున్న మార్కెట్ అవకాశాలు, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఈ పరిశ్రమ దాదాపు యేడాది ప్రాతిపదికన 8.1 శాతం వృద్ధి చెందుతుందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా పెరుగుతున్న ఆదాయ స్థాయిలు వినియోగదారుల ప్రవర్తనలో మార్పుకు దారితీశాయి. కరోనా కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఆహార సేవల పరిశ్రమ క్రమంగా ఇప్పుడు కోలుకుంటుంది. 2024లో రిటైల్, ఇన్సూరెన్స్ తర్వాత రూ.5.7లక్షల కోట్లతో ఈ రంగం భారతదేశంలో మూడవ అతిపెద్ద పరిశ్రమగా అవతరించింది. దేశంలో ఉపాధిపరంగా ఇది రెండవ అతిపెద్దదని, వివిధ పాత్రలు, నైపుణ్య స్థాయిలలో ఉపాధి అవకాశాలను అందించడంలో ఇది ప్రముఖంగా ఉందని నివేదిక తెలిపింది. 2024లో పరిశ్రమ 85.5 లక్షల మంది వ్యక్తులకు ఉపాధి కల్పించగా, 2028 నాటికి ఈ సంఖ్య ఒక కోటికి పైగా పెరుగుతుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఆహార సేవల పరిశ్రమవృద్ధి 8శాతంగా ఉంటుందని ఇండియా ఫుడ్ సర్వీసెస్ పేర్కొంది. ఇదే సమయంలో డెలివరీ మార్కెట్ కూడా దాదాపు 22 శాతం వద్ద బలంగా పెరుగుతోందని నివేదిక అంచనా వేసింది.




# బ్యాంకుల్లో ఆరు రెట్లు పెరిగిన మోసాలు

**ముంబై, జులై 13:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 2024 ఆర్థిక సంవత్సరంలో మోసాలు గత యేడాది కంటే దాదాపు ఆరు రెట్లు పెరిగినట్లు ఎనిమిది పిఎస్‌బిల వార్షిక నివేదికలో వెల్లడైంది. 2023 ఆర్థిక సంవత్సరంలో 4,787 మోసాలు జరగ్గా, ఇప్పుడు ఆ సంఖ్య దాదాపు 28వేలకు చేరుకున్నట్లు నివేదిక పేర్కొంది. వీటిలో రుణ పోర్ట్‌ఫోలియో, నెట్‌బ్యాంకింగ్, కార్డులు, డిజిటల్ చెల్లింపులు, ఇతర సైబర్ మోసాలు ఉన్నాయి. బ్యాంకు ఆఫ్ బరోడాకు సంబంధించి ఎఫ్‌వై24లో అత్యధికంగా 12,061 మోసాలు జరగ్గా, గత యేడాది ఎఫ్‌వై23లో 784 కేసులు మాత్రమే నమోదయ్యాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఎఫ్‌వై23లో 289 మోసాలు జరగ్గా ఎఫ్‌వై24లో ఇది 7,112కు పెరిగినట్లు డేటా పేర్కొంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా ఎఫ్‌వై24 వార్షిక నివేదికలో గత రెండేళ్లుగా ఆన్‌లైన్ మోసాలు సంఖ్య క్రమంగా పెరుగుతుందని పేర్కొంది. నివేదిక ప్రకారం, గత రెండేళ్లలో ఆన్‌లైన్ మోసాల కేసులు 708 శాతం పెరిగి 29,082కి చేరుకున్నాయి. మరోవైపు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పెద్దదైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మోసాల సంఖ్య తగ్గిందని నివేదించింది. ఎఫ్‌వై23లో 2,755 కేసులు నమోదు కాగా, ఎఫ్‌వై24కి అది 1,586గా ఉంది. ఇది యేడాది ప్రాతిపదికన 42శాతం తగ్గింది. గత మూడు సంవత్సరాలలో, సైబర్ ప్రమాదాలను ఎదుర్కోవడానికి కొత్త సాంకేతికతకు సంబంధించిన బలాన్ని పెంచుకోవడానికి, ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ సమాచార సాంకేతిక ఫ్రేమ్ వర్క్‌పై వ్యయాన్ని పెంచడం ప్రారంభించాయి. వీటితో పాటు ప్రైవేట్ బ్యాంకులు హెచ్‌డిఎఫ్‌సి వంటివి కూడా తమ వ్యయంలో ఎక్కువ భాగం సైబర్ ప్రమాదాలను ఎదుర్కోవడానికి కొత్త టెక్నాలజీపై పెడుతున్నాయి.





# ఆన్‌లైన్ గేమింగ్‌లో పెరుగుతున్న ఉద్యోగులు

**న్యూఢిల్లీ, జులై 13:** భారతదేశ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్ (ఎవిజిసి) పరిశ్రమ 2026 నాటికి 68శాతం వృద్ధిని సాధిస్తుందని ఓ అధ్యయనం అంచనా వేసింది. 'ఇండియాస్ బూమింగ్ ఆన్‌లైన్ గేమింగ్ ఇండస్ట్రీ: ఎ పొటెన్షియల్ పవర్‌హౌస్' పేరుతో ది ఫౌండేషన్ ఫర్ ఎకనామిక్ గ్రోత్ అండ్ వెల్ఫేర్, ప్రైమస్ పార్ట్‌నర్స్ సహకారంతో రూపొందించిన నివేదిక ప్రకారం, ఆన్‌లైన్ గేమింగ్ రంగం దేశంలోఇన ఉపాధి కల్పనకు ప్రధాన సహకారం అందించనుంది. ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమలో ఉద్యోగుల సంఖ్య 2018-2023 మధ్య యేటా 97.5 శాతం పెరగడమే ఇందుకు నిదర్శనం. నివేదికలోని ప్రధాన అంశాల్లో మీడియా, వినోద పరిశ్రమకు ఆన్‌లైన్ గేమింగ్ రంగ సహకారం 2019లో 3.4 శాతం నుంచి 2024లో 10.5 శాతానికి, 2026 నాటికి 12.6 శాతానికి చేరనుంది. మొత్తం ఎవిజిసి పరిశ్రమకు ఆన్‌లైన్ గేమింగ్ రంగ సహకారం 2019లో 41శాతం నుంచి 2026 నాటికి 68శాతానికి పెరగనుంది. పరిశ్రమలో శ్రామిక శక్తి పెరుగుదల 2018-2023 మధ్య 20 రెట్లు పెరిగింది. దేశంలో ఎవిజిసి పరిశ్రమ వేగవంతమైన వృద్ధిపై స్పందించిన ఇజిఆర్ఒడబ్ల్యూ ఫౌండేషన్ సిఇఒ చరణ్ సింగ్, ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ ఆర్థికవ్యవస్థకు అధిక సహకారం అందిస్తుంది. తద్వారా ఉపాధి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడం, ఇతర రంగాల్లోనూ ఉద్యోగావకాశాలు పెంచడం వంటి సానుకూలతలు ఉన్నాయని పేర్కొన్నారు.



# ఖతార్‌లోనూ యుపిఐ సేవలు!

**ముంబై, జులై 13:** దేశంలో డిజిటల్ చెల్లింపులకు కీలకంగా ఉన్న యుపిఐ ఖతార్‌కు విస్తరిస్తున్నట్లు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్‌ఐపిఎల్) తెలిపింది. ఈ మేరకు ఖతార్ నేషనల్ బ్యాంకు (క్యూఎన్‌బి)తో ఒప్పందం జరిగినట్లు పేర్కొంది. ఆ దేశంలో నివసిస్తున్న భారతీయులు, ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడుతాయని ఎన్‌ఐపిఎల్ చెప్పింది. ఈ సందర్భంగా ఎన్‌పిసిఐ పార్ట్‌నర్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ డిప్యూటీ చీఫ్ అనుభవ్ శర్మ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఖతార్‌లోని భారత వినియోగదారులకు మరిన్ని సేవలందించేందుకు ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ ఖతార్ నేషనల్ బ్యాంకు (క్యూఎన్‌బి) తో ఒప్పందం కుదుర్చుకుంది. ఖతార్‌లోని భారతీయులు, ప్రయాణికులు, టూరిస్టులు క్యూఆర్‌కోడ్ స్కాన్‌చేసి యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు' అని తెలిపారు. 2024లో గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య 98 లక్షలుగా ఉంటుందని అంచనా. అందులో యుఎఇ ద్వారానే 52.9 లక్షల మంది రాకపోకలు జరిపే అవకాశంఉంది. ఇటీవల యుఎఇలో యుపిఐసేవలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.




# బడ్జెట్‌పైనే ఇన్వెస్టర్ల ఫోకస్

**ముంబై, జులై 13:** త్వరలోనే బడ్జెట్ సమావేశాలు జరగబోతున్నాయి. ఏడాది ఫిబ్రవరిలో కేంద్రం ఎన్నికల దృష్ట్యా మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కొత్తగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం సన్నాహాలుచేస్తోంది. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లలోని ఇన్వెస్టర్లలో కోలాహలం కొనసాగుతోంది. ఈ క్రమంలో కేంద్ర ఆర్థికమంత్రి బాధ్యతలు చేపట్టిన నిర్మలాసీతారామన్ జులై 23న కొత్తగా మోడీ నేతృత్వంలో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి తరపున బడ్జెట్‌ను సమర్పించనున్నారు. మోడీ 3.0కి ఇదే తొలి పూర్తి బడ్జెట్ కావడంతో వ్యాపార వర్గాల నుంచి సామాన్య ప్రజల వరకు తమకు ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయనే ఆశతో ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు దేశీయ స్టాక్ మార్కెట్లలో అందరి దృష్టి కేంద్ర బడ్జెట్ నిర్ణయాల వల్ల ఏరంగాలకు చెందిన కంపెనీలు లాభపడతాయనే అంశంపై ఇన్వెస్టర్లుఆసక్తిగా పరిశీలిస్తున్నారు. కొన్ని నివేదికల ప్రకారం, బడ్జెట్‌లో ప్రభుత్వ దృష్టి విద్యుత్, పునరుత్పాదక ఇంధనంపై ఉండవచ్చని యాక్సిస్ సెక్యూరిటీస్ అభిప్రాయపడింది. ఈ రెండు రంగాలకు సంబంధించి కొత్త పథకాలతో పాటు మరిన్ని బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించవచ్చని అంచనా వేస్తోంది. గత రెండు దఫాలుగా మోడీ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో దేశంలో నిరుపేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరుచేసింది. ఈసారి బడ్జెట్లో కూడా దీనికి నిధులు అధికంగా కేటాయించవచ్చని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వం కొత్త గృహ నిర్మాణ పథకాన్ని కూడా ప్రకటించవచ్చు. ఇదే జరిగితే ఎస్‌బిఐ, బిఒబి, కెనరాబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకులు భారీ లాభాలను ఆర్జించవచ్చు. వీటికి తోడు ఇన్వెస్టర్లు పిఎఫ్‌సి, ఆర్ఇసి, ఐఆర్ఇడిఎ షేర్లపై కూడా ఒక కన్నేసి ఉంచాల్సి ఉంది. మోడీ ప్రభుత్వంలో తన తొలి బడ్జెట్లో ప్రస్తుత ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగానికి మరింత బడ్జెట్‌ను ప్రకటించవచ్చని తెలుస్తోంది. దీని ద్వారా కెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్, పిఎన్‌సి ఇన్‌ఫ్రాటెక్, ఆర్ఐటిఇఎస్, కెఇసి ఇంటర్నేషనల్, జె కుమార్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ షేర్లలో కదలిక కనిపించవచ్చని తెలుస్తోంది. అలాగే సిమెంట్ తయారీ కంపెనీలపై నిఘాఉంచాల్సిన అవసరముంది. ఎందుకంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఎక్కువనిధులను ప్రకటించడం అంటే సిమెంట్‌కు డిమాండ్ పెరుగుతుందని తద్వారా సిమెంట్ స్టాక్స్ లాభపడే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే రైల్వే రంగానికి చెందిన రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్), ఐఆర్ఎఫ్‌సి, ఒరియంటల్ రైల్ స్టాక్స్ కూడా బడ్జెట్ ప్రకటనలతో లాభపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.